www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 45 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి భాద్రపద శుద్ధ త్రయోదశి
16-22 సెప్టెంబర్ 2024
వెల : ₹20/-



## కశ్మీర్‌కు హిందూ సీఎం రావాలి!



## మణిపూర్: నిన్న డ్రోన్ బాంబులు.. నేడు రాకెట్లు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.


76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# జై బోలో గణేశ్

గణపతి ఉత్సవాలకు మహారాష్ట్ర పెట్టింది పేరు. **1890** దశకంలో లోకమాన్య బాలగంగాధర తిలక్ ఆరంభించిన సామూహిక గణేశ పూజలు, ఊరేగింపు హిందూ సమాజానికి ఎనలేని సేవ చేశాయి. అదే స్ఫూర్తి నేటికీ కొనసాగుతున్నది. అందుకు సెప్టెంబర్ **8**వ తేదీన పుణే నగరంలో **35,000** మంది మహిళలు సామూహికంగా గణేశుని స్తుతించే అథర్వశీర్ష పారాయణం చేశారు. పుణేలోనే ఎంతో ప్రసిద్ధి ఉన్న శ్రీమంత్ దాగ్దుసేత్ గణపతి శిబిరం దగ్గర ఈ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. సంప్రదాయక దుస్తులతో ఆభరణాలతో వచ్చిన మహిళలంతా భక్తి శ్రద్ధలతో పారాయణం చేశారని నిర్వాహకులు చెప్పారు. ఏటా చవితి మరునాడు ఈ పారాయణ కార్యక్రమం ఇక్కడ నిర్వహిస్తారు.






హిందూ బంధువులకు
భగవాన్ విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు.
రజాకార్ల అకృత్యాలకు గోరి కట్టి..
నిరంకుశ నిజాం పరిపాలనకు చరమగీతం పాడిన రోజు..
సెప్టెంబర్ 17..తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా
రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు.
మరియు నవ భారతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న
మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అర్వింద్ ధర్మపురి
పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**భా**రతభూమి చరిత్ర విలక్షణమైనది. ఇక్కడ మెజారిటీ ప్రజలు హిందువులు. ఇప్పటికీ హిందువులే. కానీ దాదాపు ఎనిమిది శతాబ్దాలు ఈ దేశాన్ని పాలించిన వాళ్లు అత్యధిక సంఖ్యాకులైన హిందువులకు ప్రతినిధులు కారు. హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులను చేసినవాళ్లు. అసలు భారతీయులు కూడా కాదు. బయటి నుంచి వచ్చిన ముస్లింలు, ఆంగ్లేయులు, ఇంకొందరు పాశ్చాత్యులు. పాలకులు ఎవరైనా పాలితులకు పట్టని చైతన్య రహిత సామాజిక వాతావరణం చరిత్రను చిరకాలం శాసించింది. ఇతర మతాల వాళ్లయిన ఆ గుప్పెడు మంది పాలకులు తెచ్చిన శాసనాలనూ, వాటిలో ఉన్న పరాయి విశ్వాసాలనూ దేశ ప్రజలు మౌనంగా భరించారు. తమదైన అస్తిత్వం ఆవిరైపోతున్నా, తమదైన ధర్మం, జీవనం, విజ్ఞానం కోల్పోతున్నా భారతజాతి మొద్దు నిద్ర వీడని చీకటియుగమది.

విదేశీ పాలకులు, దురాక్రమణదారులు, వలసదారుల ప్రభుత్వాలను కూల్చే చైతన్యం మన దేశంలో సరైన సమయంలోనే వచ్చింది. మెజారిటీ ప్రజలను మైనారిటీ వర్గాలు పాలించలేవన్న భావన విశ్వవ్యాప్తంగా వెల్లువెత్తింది. ఫలితంగా ప్రపంచంలోని ఒక్కొక్క దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ ప్రజాస్వామ్యం పేరుతో భారత్ వంటి దేశంలో, కొన్ని పాశ్చాత్య దేశాలలో మైనారిటీలు, విదేశాల నుంచి ముష్టి కోసం వచ్చినవాళ్లు పాలకులు కావడానికి దశాబ్దాలుగా కుట్రలు సాగుతున్నాయి. ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్, డెన్మార్క్ వంటి దేశాలలో ముస్లింలకు వ్యతిరేకంగా నిరసనలు ఈ కుట్రలకు ప్రతిఘటనే. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత హిందువులు తమదైన అస్తిత్వాన్ని ఆకాంక్షించారు. తమ ప్రార్ధనా స్థలాలకూ గౌరవం ఉండాలనీ, తమ మనోభావాలకూ మన్నన మర్యాద ఉండాలనీ, హిందువులకూ హక్కులు ఉండాలనీ వారు నినదించక తప్పలేదు. ఈ నేపథ్యాన్ని రుజువు చేసే వేలాది సాక్ష్యాలు ఉన్నాయి. దేశంలో పరిస్థితిని బట్టి, కొన్ని పార్టీలు, వాటి నాయకులను బట్టి ఈ ధర్మాగ్రహం అనివార్యమైంది. ఇలాంటి పునరుజ్జీవన దృష్టిని కలిగించి, మార్పు తెచ్చిన కొన్ని సంస్థలను కాలమే ప్రసాదించింది. ఆర్య సమాజ్, ఆర్ఎస్ఎస్, జనసంఘ్, హిందూ మహాసభ వంటి సంస్థలు అందుకు ఉదాహరణలు. ఆత్మ గౌరవం అవసరం

**శాలివాహన 1946 శ్రీ క్రోధి భాద్రపద శుద్ధ త్రయోదశి**

## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**కశ్మీర్‌కు హిందూ సీఎం రావాలి!** 6లో

కథ
**‘నేటి నిజం’**
– అద్దేపల్లి జ్యోతి 20లో



ప్రత్యేక వ్యాసం
**విశ్వశ్రేయోభిలాషి ‘విశ్వకర్మ’** 11లో



# జాగృతి

## సంపాదకీయం

# జాతీయనేత

ఏమిటో చెప్పాయి ఆ సంస్థలు. ఇలాంటి చారిత్రక అవసరాన్ని వందేళ్ల క్రితమే గుర్తించిన ఈ సంస్థల దూరదృష్టిని, స్థాపకుల విజ్ఞతని అభినందించాలి. ప్రస్తుతం పాశ్చాత్య దేశాలలో వస్తున్న జాతీయ భావవీచిక ఇలాంటిదే.

ఈ నేపథ్యాన్ని గమనిస్తే అర్థమయ్యేది, అర్థం చేసుకోవలసింది– జాతీయ భావాలు, మాతృభూమి ఎడల మతాతీతమైన ప్రేమ ఇవాళ్టి ధోరణి. నేటి సత్యం. ఈ వాతావరణంలో జాతీయ నాయకులు ఎలా ఉండాలి? వాళ్లకి ఎలాంటి లక్షణాలు ఉండాలి? జాతీయ నాయకుల అవసరం ఏమిటి? ఇవి పౌరులు తప్పక వేసుకోవలసిన ప్రశ్నలు. ఇలాంటి కీలకమైన ప్రశ్నలకు సమాధానం ఏమై ఉంటుందో అన్వేషిస్తూ ప్యూ రిసెర్చ్ సెంటర్ (వాషింగ్టన్ డీసీ) 35 దేశాలలో సర్వే నిర్వహించింది. టెలిఫోన్ ద్వారా 53,000 మందిని సంప్రతించి సేకరించిన ఫలితాలు ఇవి. అందులో భారతీయుల స్పందన స్వాగతించదగినదిగా ఉంది. ఒక గొప్ప పునరుజ్జీవనోద్యమ ఫలితం ఇందులో ప్రతిబింబించింది. జీవనంలో 'స్వ' ప్రాధాన్యం గమనించిన సమాజ చైతన్యం ఉంది.

తమ మత విశ్వాసాలకు బాసటగా నిలిచే వ్యక్తి జాతీయ నాయకునిగా ఉండడం చాలా అవసరం అని కొందరు, కొంతవరకు అలాంటి వ్యక్తి జాతీయ నాయకునిగా ఉండాలని ఇంకొందరు ప్యూ రిసెర్చ్ సెంటర్ ప్రశ్నకు సమాధానం చెప్పడం విశేషం. ఏమైనా తమ మత విశ్వాసాలతో తాదాత్మ్యం కలిగిన నేత అవసరమని అంగీకరించిన వారు 81 శాతమని ప్యూ రిసెర్చ్ సెంటర్ తేల్చింది. ఇలాంటి భావన భారతీయులది మాత్రమే కాదు. ఇండోనేషియా (90శాతం), బాంగ్లాదేశ్ (89 శాతం), ఫిలిప్పీన్స్ (88 శాతం), మలేసియా (82 శాతం) కూడా ఉన్నాయి. ప్రజల మత భావనలను గౌరవించే నాయకుడే జాతీయ నాయకుడిగా ఉండాలని కోరుకున్న దేశాలలో భారత్ ఐదో స్థానంలో ఉంది. భారతదేశంలో 80 శాతం హిందువులు కాబట్టి హిందూధర్మం పరిధి నుంచే జాతీయ నాయకుడిని చూడడం సహజం. అదే వాస్తవిక దృష్టి. మరొక అంశం కూడా ఉంది. దేశ ప్రధాని బలమైన మత విశ్వాసాలు కలిగి ఉండాలని, వాటితో తాము (అంటే ప్రజలు, బహుశా కొందరు ప్రజలు) ఏకీభవించుకున్నా ప్రధాని అలాంటి విశ్వాసాలు మాత్రం కలిగి ఉండడం చాలా లేదా కొంతవరకు అవసరమేనని 79 శాతం నమ్మడం మరొక అంశం. కమ్యూనిస్టు నేతలు, కమ్యూనిస్టు రాజ్యాల ప్రస్థానం, ప్రజల స్థితిగతులు, వాటి చరమాంకం, ఆ అనుభవాలు దృష్టిలో ఉన్నవారు ఇలాంటి అభిప్రాయానికి రావడం అసహజం కాదు. తమ జీవితాలలో మత విశ్వాసాలు చాలా కీలకమని, కాబట్టి తమ విశ్వాసాలతో మమేకం కాగలిన వ్యక్తినే జాతీయ నాయకునిగా భావించగలమని 84 శాతం భారతీయులు చెప్పారు. భారత జనాభాలో హిందువులు, ముస్లింలు కలసి 90 శాతం ఉన్నారు. మొత్తంగా 82 శాతం హిందువులు తమ మత విశ్వాసాలతో ఏకీభవించే జాతీయ నాయకుడే కావాలని కోరుకున్నారని లెక్క కట్టింది ప్యూ. ముస్లింలలో ఈ శాతం 78. జాతీయ నేత తమ మత విశ్వాసాలకు దగ్గరగా ఉండాలని వీరు కోరుకుంటున్నారు. ఇలాంటి అభిప్రాయం ఉండడం హేతుబద్ధమేనా? దేశంలో వేరే మతం వారు మెజారిటీగా ఉన్నప్పటికీ మైనారిటీల విశ్వాసాలతో ఉన్న వ్యక్తి జాతీయ నాయకునిగా ఉండాలని కోరుకోవడంలోని ఆధిపత్య ధోరణిని శంకించక తప్పదు.

విద్రోహ బుద్ధి మెండుగా ఉన్నవాళ్లు, విదేశాలకు వెళ్లి జన్మభూమిని స్వేచ్ఛగా దూషించే వాళ్లు ఈ దేశానికి ప్రధాని కావాలని కలలు కంటున్న తరుణంలో భారతీయులు ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం హర్షణీయం. ★






40లో

కథ

**ధర్మం శరణం గచ్ఛామి**

– మంగు కృష్ణకుమారి





| | | |
|---|---|---|
| నిన్న డ్రోన్ బాంబులు.. నేడు రాకెట్లు (జాతీయం) | – | 12 |
| అటు కృష్ణ.. ఇటు బుడమేరు–బెజవాడ గడగడ (ఆంధ్రప్రదేశ్) | – | 14 |
| వికసిత్ భారత్ కృషీవలుడు (ప్రత్యేక వ్యాసం) | – | 17 |
| భారత్ మెడలో మణిహారం! (బీమా) | – | 22 |
| హైడ్రా దారి తప్పుతోందా? (తెలంగాణ) | – | 24 |
| సంజౌలి సమరం (జాతీయం–1) | – | 28 |
| పాక్, బాంగ్లా మధ్య సయోధ్య? (అంతర్జాతీయం) | – | 30 |
| నెట్‌ఫ్లిక్స్‌కు ఐఎస్ఐ అంటే ఎందుకు ప్రేమ? (ద్వేషం) | – | 34 |
| పారా ఒలింపిక్స్‌లో భారత్ భళా! (క్రీడ) | – | 43 |
| గిరిజన మహిళపై జిహాదీల దాడి.. (ఉన్మాదం) | – | 44 |



**భారతదేశానికి సిగ వంటి జమ్ముకశ్మీర్ ఒక శతాబ్దం నుంచి అశాంతితోనే మనుగడ సాగిస్తున్నది. ప్రస్తుతం ప్రపంచ ముస్లిం రాజ్యాల పాలన, సరళిని కశ్మీర్ చరిత్ర గుర్తు చేస్తుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత అక్కడ కొత్త సూర్యోదయం అయింది. పరిస్థితులు మారాయి. ఈ వాతావరణంలో మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. 370 రద్దు తరువాత ముస్లిం నాయకులు, ఆ పార్టీలు ఎన్ని ప్రగల్భాలు పలికినా, వేర్పాటువాదం ఇంకా పెరిగిపోతుందని బెదిరించినా అక్కడ జనం రెచ్చిపోలేదు. ఎన్నికలలో స్వేచ్ఛగా పాల్గొన్నారు. 370ని కేంద్రం పునరుద్ధరించాలని, అప్పుడే ఎన్నికలలో పాల్గొంటామని చెప్పినా, ప్రాంతీయ పార్టీలు మొదట బెదిరించినా ఇప్పుడు ఎన్నికల బరిలో దిగాయి. పాక్ ప్రేరిత ఉగ్రవాదుల భయాల మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల ద్వారా హిందూ ముఖ్యమంత్రిని ప్రతిష్ఠించాలని కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ప్రకటించడం సంచలనంగా మారింది. కశ్మీర్ ఎప్పటికీ భారత్ అంతర్భాగమని మనసావాచా నమ్మి ఉద్యమాలు చేసిన పార్టీలు జనసంఘ్, బీజేపీ. జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ కశ్మీర్ భద్రత కోసం ప్రాణాలు అర్పించారు. వారి వారసునిగా అమిత్ షా అలాంటి ఆకాంక్షను వెలిబుచ్చడం స్వాగతించదగినది.**

# కశ్మీర్‌కు హిందు

'జమ్ము-కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు, మిగిలిన కొన్ని రాష్ట్రాలకు కూడా జరుగుతున్నాయి. వాటి గురించి నాకు పట్టింపు లేదు. అక్కడ మన పార్టీయే విజయం సాధిస్తుంది. మీరు మాత్రం జమ్ముకశ్మీర్ ఎన్నికల కోసం సర్వశక్తులు ఒడ్డాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యబద్ధంగా ఎంపికైన ఒక బీజేపీ నేతను జమ్ముకశ్మీర్ పీఠం మీద ప్రతిష్ఠిస్తే అది ప్రపంచానికి ఎలాంటి సందేశం ఇస్తుందో ఒక్కసారి ఊహించండి' అన్నారు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. అఖిల భారత కశ్మీరీ సమాజ్ అధ్యక్షురాలు మోతీకౌల్‌ను పార్టీలో చేర్చుకున్న సమయంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. వీటినే అనుకో కుండా ఒక మీడియా, జమ్ము-కశ్మీర్‌కు తొలి హిందూ ముఖ్యమంత్రి కావాలని అమిత్ షా కోరుతున్నారని భాష్యం చెప్పింది.

బీజేపీ అంటే మండిపడుతున్న ఉద్ధవ్‌థాక్రే శివసేన వర్గం పత్రిక 'సామ్నా' అమిత్ షా ప్రకటనను స్వాగతించింది. ఇక్కడ 68.35 శాతం ముస్లింలు. 28.45 శాతం హిందువులు. ఇంకా సిక్కులు, ఇతర మైనారిటీలు కూడా ఉన్నారు. అలా అని జమ్ము కశ్మీర్ శాశ్వతంగా ముస్లిం ముఖ్యమంత్రి పాలనలోనే ఉండాలని అర్థం కాదని సామ్నా వ్యాఖ్యానించింది. ఈ క్రమంలోనే సామ్నా ఒక మంచి పని కూడా చేసింది. కశ్మీర్ కంటే జమ్ము భౌగోళికంగా పెద్దది. కానీ అక్కడ నుంచి హిందువుకు ముఖ్యమంత్రి పదవి దక్కకుండా కుట్ర జరిగిందని ఆ పత్రిక ఆరోపించింది. లోయకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు, భౌగోళికంగా పెద్దదైనప్పటికీ జమ్ము ప్రాంతం నుంచి తక్కువ మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావడం విచిత్రమని కూడా సామ్నా వ్యాఖ్యానించింది. నిజానికి ఆ సరిహద్దు రాష్ట్రంలో ఎప్పుడూ లోయ నుంచి వచ్చిన వారే ముఖ్యమంత్రి కావడానికి ఇదే పెద్ద కారణం. అదే అనేక అనర్థాలకు దారి తీసింది. హిందువు ముఖ్యమంత్రి కాకుండా చేసి, ముస్లింలను సంతోషంగా ఉంచడం కూడా ఇందులో అంతర్భాగమని మరొక విషయం కూడా బయటపెట్టింది సామ్నా. 1948తో కశ్మీర్ సంస్థానాధీశుడు రాజా హరిసింగ్ యుగం ముగిసిపోయింది. ఆనాటి నుంచి ఒక్క హిందువు కూడా ఆ రాష్ట్ర పాలకుడు కాలేక పోయారు. ముస్లింలు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉండాలన్న ఆలోచనా విధానం ఇంక మారాలని సామ్నా కోరింది. జమ్ము-కశ్మీర్‌కు హిందువు ముఖ్యమంత్రి కావాలన్న తన కలను అమిత్ షా నిజం చేయగలిగితే అది ఆయన జాతికి చేసిన మహోన్నత సేవ అవుతుందని కూడా సామ్నా పేర్కొన్నది. ఏమైనా అమిత్ షా వెలిబుచ్చిన ఆకాంక్ష చర్చకు దారి తీసేదే.

370 అధికరణం తిరిగి తీసుకువస్తామని ప్రత్యక్షంగా, పరోక్షంగా సన్నాయి నొక్కులు నొక్కుతున్న నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్ డెమాక్రటిక్ పార్టీ (పీడీపీ) అసలు బాధ అదే. ముస్లిం ఆధిపత్యం జమ్ముకశ్మీర్ మీద తగ్గిపోతుందనే. 370 అధికరణం అమలులో ఉన్న సమయంలో జరిగినట్టు ఇప్పుడు జరగాలని లేదు. కాబట్టి హిందూ ముఖ్యమంత్రి రావాలని హిందూ సంఘాలు, కశ్మీర్ పండిత్‌లు, బీజేపీ వంటి సంస్థలు కోరుకోవడం తప్పు కాబోదు. ఇప్పుడు భారత రాజ్యాంగమే అక్కడ సర్వోన్నత శాసనం. దాని ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉంటాయి.

ఈ ఎన్నికలు నిశ్చయంగా మిగిలిన చోట్ల, ఇంతకు ముందు జరిగిన ఎన్నికల వంటివి కాదు. జమ్ము-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కట్టబెడుతున్న ఆర్టికల్ 370ని రద్దు చేయాలన్నదే 1950ల నుంచి భారతీయ జనసంఘ్, భారతీయ జనతా పార్టీల అభిమతం. అది రద్దయిన తరువాత, ఫలితంగా




# ా సీఎం రావాలి!

జరిగిన అంతర్జాతీయ చర్చ తరువాత తొలిసారి ఆ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయి. అందుకే ఇవి బీజేపీ చరిత్రలోనే అత్యంత సవాలు విసిరిన ఎన్నికలుగా మిగులుతాయి. ఇందుకు స్థానిక బీజేపీ శ్రేణులు కూడా మానసికంగా సిద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికలలో బీజేపీ చరిత్ర సృష్టించబోతున్నదని ప్రముఖ నాయకుడు డాక్టర్ నిర్మల్ సింగ్ మీడియాతో అన్నారు.

కశ్మీర్‌లో పరిస్థితులు చాలావరకు శాంతించినప్పటికీ ఇంకా నాలుగు లక్షల మంది కశ్మీరీ పండిట్‌లు దేశంలో చెల్లాచెదురుగానే ఉన్నారు. వారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని బీజేపీ పని చేస్తున్నది. ఇంతవరకు 1,26,000 వరకు నమోదు చేయించారు కూడా. అసెంబ్లీ ఎన్నికల నాటికి 30,000 కొత్త ఓటర్లను నమోదు చేయించగలమని మోతీకౌల్ చెప్పారు. హబ్బక్కాదాల్, గందేర్‌బాల్, కుల్గాం, అనంతనాగ్, త్రాల్ (ఇక్కడ సిక్కులు కూడా ఎక్కువే) అమీర్‌కాదాల్, సోపోర్, ఖాన్యార్ నియోజకవర్గాలలో కశ్మీరీ పండిత్‌ల ఓట్లు గణనీయంగా ఉన్నాయి.

జమ్ము-కశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో అంటే సెప్టెంబర్ 18న తొలిదశ, ఇదే నెల 25న రెండోదశ, అక్టోబర్ 1న మూడోదశ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆగస్టు 16వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. కశ్మీర్‌లో 47 సీట్లు, జమ్ములో 43 అసెంబ్లీ స్థానాలున్నాయి. అయితే జమ్ము-కశ్మీర్ చరిత్రలో మొట్టమొదటిసారి అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలవుతున్నాయి. మొత్తం 90 స్థానాల్లో 74 జనరల్ కేటగిరికి చెందగా ఏడు స్థానాలు ఎస్సీలకు, ఎనిమిది స్థానాలు ఎస్టీలకు రిజర్వ్ చేశారు. గడ్డా బ్రాహ్మణులు, కోలి పద్దారీ గిరిజనులు, పహాడీ జాతి వారిని ఎస్టీలుగా కేంద్రం వర్గీకరించింది. ఛామర్ లేదా రా మ్దాసియా, బాల్మీకి, ధ్యార్, మహాషా (దోమ్ లేదా మిరాసీ), గర్ది, జొలాహా, మేఘ్‌వాల్, రత్తల్, వతల్ వర్గాలను ఎస్సీలుగా వర్గీకరించారు. మొత్తం 87లక్షల 9వేల ఓటర్లలో 44 లక్షల 46 వేల మంది పురుషులు కాగా, 42లక్షల 62వేలు మహిళలు. గతంలో ఓటర్ల భాగస్వామ్యం జమ్ము-కశ్మీర్‌లో ఎప్పుడూ తక్కువే. ప్రధాన కారణం ఉగ్రవాదులనుంచి పొంచి ఉన్న భయం. అయితే 2024 ఎన్నికల్లో మొత్తంమీద 58% ఓటింగ్ జరగడం గత 35 సంవత్సరాల్లో ఇదే ప్రథమం. కశ్మీర్ లోయలోని మూడు లోక్‌సభ నియోజకవర్గాల్లో సగటున 51% ఓటింగ్ నమోదైంది. ఇది జమ్ము-కశ్మీర్ ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తోంది.

## ఆసక్తి పెంచుతున్న ఎన్నికలు

370, 35ఎ అధికరణాల రద్దు తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా వీటిపై ఆసక్తి నెలకొంది.




జమ్ము–కశ్మీర్‌లోని వివిధ ప్రాంతీయ పార్టీలు, 370 అధికరణం ఎత్తేసే వరకు ఎన్నికల్లో పోటీచేసే ప్రసక్తే లేదంటూ బీరాలు పలికినా తమ రాజకీయ భవిష్యత్తు అంధకారమయమవుతున్న సంగతి స్పష్టమైన నేపథ్యంలో కిక్కురు మనకుండా ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నాయి. ప్రధానంగా నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీచేస్తుండగా, భారతీయ జనతాపార్టీ, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ)లు విడివిడిగా ఎన్నికల బరిలో నిలిచాయి. విచిత్రమేమంటే జమ్ము–కశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించేవరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే ప్రసక్తే లేదని గతంలో ప్రకటించిన నేషనల్ కాన్ఫరెన్స్ వైస్–ప్రెసిడెంట్ ఒమర్ అబ్దుల్లా ఇప్పుడు బద్గామ్, గండేర్బాల్ స్థానాలనుంచి పోటీచేస్తున్నారు. గండేర్బాల్ స్థానం నుంచి మూడు తరాలుగా అబ్దుల్లా కుటుంబాలు గెలుస్తూ వస్తున్నాయి. ఈయన తండ్రి ఫరూక్ అబ్దుల్లా, తాత షేక్ అబ్దుల్లా ఈ స్థానం నుంచి గెలుపొందారు. 2002లో ఒమర్ అబ్దుల్లా ఈ స్థానం నుంచి ఓటమిపాలైనా తిరిగి 2008లో విజయం సాధించారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బద్గామ్‌కు సమీపంలోని బీర్వాహ్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గత ఆగస్ట్‌లో ఒక సందర్భంలో మాట్లాడుతూ "లెఫ్టినెంట్ గవర్నర్ గది ముందుకు కూర్చొని, నాకొక ప్యూన్‌ను నియమించమని విన్నవించుకునే స్థితికి దిగజారలేను. అంతేకాదు ఒక ముఖ్యమంత్రిగా ఫైళ్లపై సంతకాల కోసం కూడా ఎల్.జి. గది ముందు ఒక ముఖ్యమంత్రిగా వేచి ఉండటం నావల్ల కాదు. అందువల్లనే నేను ఈ ఎన్నికల్లో పోటీచేయబోవడం లేదు" స్పష్టంగా ప్రకటించిన ఆయన ప్రస్తుతం మనసు మార్చుకొని ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. అయితే రెండు స్థానాల్లో బరిలో నిలవడం తన గెలుపుపై విశ్వాసం లేదనేది స్పష్టం చేస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో బారాముల్లా స్థానం నుంచి పోటీ చేసిన ఒమర్‌కు ఓటమే ఎదురైంది. ప్రస్తుతం ఒమర్ అబ్దుల్లాకు పోటీగా పై రెండు స్థానాల్లో ప్రముఖ మతబోధకుడు సర్జన్ బర్కతీ (38) పోటీలో ఉన్నారు. 2016, జులై 8న బుర్హన్ వానీ ఎన్‌కౌంటర్ తర్వాత దక్షిణ కశ్మీర్‌లో పెద్దఎత్తున నిర్వహించిన నిరసన ప్రదర్శనలకు ఇతను నాయకత్వం వహించాడు. ఇంతకుముందు దక్షిణ కశ్మీర్‌లోని జైనా పోర అసెంబ్లీ స్థానానికి ఈయన వేసిన నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో ప్రస్తుతం బద్గామ్, గండేర్బాల్ స్థానాలనుంచి పోటీకి దిగాడు.

**బీజేపీకి పరీక్ష**

370 అధికరణం రద్దు తర్వాత జరుగుతున్న ఈ అసెంబ్లీ ఎన్నికలు భారతీయ జనతా పార్టీకి ఒక పరీక్ష వంటివనే చెప్పాలి. 2014 నాటి స్థాయి పనితీరును ప్రదర్శించాలని పార్టీ కృషి చేస్తోంది. అప్పట్లో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ)తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. అయితే 2018లో ముఫ్తీ మహమ్మద్ సయీద్ మరణం తర్వాత ఆయన కుమార్తె మెహబూబా ముఫ్తీ కూటమిని కొనసాగించడానికి ఇష్టపడకపోవడంతో ప్రభుత్వం కుప్పకూలిపోయింది. 2014లో జమ్ము ప్రాంతంలో అన్ని సీట్లు గెలుచుకున్న బీజేపీ, ముస్లిం మెజారిటీ కశ్మీర్ లోయలో ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. అయితే ఈసారి కశ్మీర్ లోయలో పహాడీలు, గుజ్జార్‌లు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఖాతా తెరవవచ్చునన్న ఆశాభావం ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జమ్ము–కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితుల రీత్యా ఆర్ఎస్ఎస్ నేత రామ్ మాధవ్‌ను బీజేపీ ఇన్‌చార్జ్‌గా రంగంలోకి దించడం సమయోచిత నిర్ణయం. 2014లో బీజేపీ–పీడీపీ మధ్య కూటమి ఏర్పాటులో ఆయనది కీలకపాత్ర. అప్పట్లో ఆయన బీజేపీ జనరల్ సెక్రటరీగా వ్యవహరించారు. అయితే 2020లో ఆయన మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌లో బాధ్యతలు స్వీకరించారు. సంస్థలో ఆయన నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పనిచేస్తూ తిరిగి రంగ ప్రవేశం చేయడంతో ఆయన రాజకీయ చాణక్యం బీజేపీకి తప్పక ఉపయోగ పడుతుంది.

**అసంతృప్తులే ప్రధాన సమస్య**

ఇటీవలి పార్లమెంట్ ఎన్నికలకు దూరంగా ఉన్న బీజేపీ ఇప్పుడు జమ్ము ప్రాంతంపై ప్రధానంగా దృష్టి పెట్టింది. కశ్మీర్ లోయలో కనీసం పది సీట్లు సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళుతోంది. అయితే జమ్ము–కశ్మీర్ ఎన్నికల తేదీల ప్రకటన తర్వాత బీజేపీ పాతముఖాలను పక్కన పెట్టి, కొత్తవారిని రంగంలోకి



మహాజన్ | షేక్ అబ్దుల్లా | గులాం మహమ్మద్

## ముఖ్యమం

జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి పదవి, దాని పరిణామం అవలోకిస్తే కాస్త వింతగానే ఉంటుంది. ఆ రాష్ట్రం జాతీయ స్రవంతిలో లేనట్టే వ్యవహరించేది. దానికి కారణం రెండు రాజ్యాంగాలు, రెండు జాతీయ పతాకాలు. అలాగే ప్రధాని పేరుతో సాగుతున్న ముఖ్య పాలకుని హోదా. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజులలో ముఖ్యమంత్రి అని కాకుండా ప్రధాని అని పిలిచినా అనతి కాలంలోనే ప్రధాని స్థానంలో ముఖ్యమంత్రి వచ్చారు. కానీ జమ్ముకశ్మీర్‌లో ఆ రాష్ట్ర రాజ్యాంగానికి ఆరో సవరణ చేసిన తరువాత 1965లో తొలి ముఖ్యమంత్రి వచ్చారు. అప్పటికి ప్రధానమంత్రి పేరుతో సాగుతున్న ఆ పదవి ముఖ్యమంత్రిగా మారింది. అప్పటి ప్రధానమంత్రి గులాం మమహ్మద్ షాయే ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఈయన 1971వరకు ఆ పదవిలో ఉన్నారు. అయితే ఈ పదవి పరిణామం చాలా కీలకమైనది.

దేశ విభజన తరువాత అక్టోబర్ 15, 1947 నుంచి మార్చి 5,1948 వరకు మెహర్‌చంద్ మహాజన్ ప్రధానమంత్రిగా వ్యవహరించారు. అప్పుడు మహారాజా హరిసింగ్ సంస్థానాధీశుడు. కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయడంలో మహాజన్ కీలకపాత్ర పోషించారు. తరువాత ఈయన భారత సుప్రీంకోర్టు మూడో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. తరువాత షేక్ మహమ్మద్ అబ్దుల్లా ఎన్నికల ద్వారా ప్రధానిగా బాధ్యతలు చేపట్టాడు మార్చి 5,1948–అక్టోబర్ 31, 1951). నేషనల్ కాన్ఫరెన్స్ ఇతడు స్థాపించినదే. కశ్మీర్‌లో పరిస్థితి దిగజారి పోవడానికి కారణం ఇతడే. తరువాత బక్షి గులాం మహమ్మద్ (మార్చి 25,1957–ఫిబ్రవరి 18,1962) ప్రధాని అయ్యారు. ఈయన నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యుడే. తరువాత ఖ్వాజా షంషుద్దీన్ (అక్టోబర్ 12,1963–ఫిబ్రవరి 29,1964) ప్రధాని పదవి చేపట్టారు. ఆపై గులాం మహమ్మద్ సాదిక్ కాలంలోనే (ఫిబ్రవరి 29,1964–మార్చి 30,1965) పేరు మారింది. జేకే మొదటి ముఖ్యమంత్రి ఇతడే.

సయ్యద్ మీర్ ఖాసిం (డిసెంబర్ 12,

దించిన ఫలితంగా చెలరేగిన అసంతృప్తులను సంతృప్తిపరచడం ప్రస్తుతం పార్టీ నాయకత్వం ముందున్న ప్రధాన సమస్య. అయితే 2022లో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిన నేపథ్యంలో జమ్ము ప్రాంతంలో కొత్తగా ఏర్పాటైన ఆరు నియోజకవర్గాల్లో బీజేపీకి సానుకూలత ఉన్నదనేది సత్యం. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా అంతకుముందు 83 సీట్లున్న జమ్ము–కశ్మీర్‌లో ప్రస్తుతం స్థానాలు 90కి పెరిగాయి. కొత్తగా చేర్చినవాటిల్లో 6 జమ్ములో ఒకటి కశ్మీర్‌లోయలో ఉన్నాయి. ఈ పునర్వ్యవస్థీకరణ ద్వారా జమ్ము, కశ్మీర్ ప్రాంతాల మధ్య అధికార సమతుల్యత ఏర్పడింది. గతంలో కశ్మీర్‌లోయ ఆధిపత్యమే కొనసాగేది. అంతేకాకుండా అసెంబ్లీలో ఐదు స్థానాలకు అభ్యర్థులను నామినేట్ చేసే అధికారం జమ్ము–కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంది. ఇద్దరు కశ్మీరీ పండిట్లు, ఒక మహిళ, ఆక్రమిత కశ్మీర్ శరణార్థులనుంచి ఒకరు సహా ఐదుగురు ఈవిధంగా నామినేట్ అవుతారు. వీరికి ఓటింగ్ హక్కును కూడా కల్పించారు.

జమ్ము ప్రాంతంలో బీజేపీ 30–35 సీట్లు సాధించగలిగితే, కశ్మీర్ లోయనుంచి సాధించగలిగే సీట్ల ఆధారంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఒకవేళ 20కంటే తక్కువ సీట్లు వస్తే మాత్రం అధికారంలోకి రావడం కష్టం. ఇటీవల హోంమంత్రి అమిత్‌షా జమ్ములో పర్యటన సందర్భంగా ఈసారి జమ్ము–కశ్మీర్‌కు హిందూ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని ప్రస్తావించడం గమనార్హం. ప్రస్తుతం బీజేపీ జమ్ము–కశ్మీర్‌లోని చాలా ప్రాంతాల్లో తన బలాన్ని గణనీయంగా పెంచుకున్నప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా లేకపోలేదు. ప్రస్తుతానికి మాత్రం కశ్మీర్‌లోయలో పార్టీకి పునాది లేకపోవడం వల్ల ఎవరి సహకారం లేకుండా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేదు. ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రధానంగా పర్యాటక అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సామాజిక సంక్షేమం, మహిళలు రైతులకు ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వంటి వాగ్దానాలతో ముందుకెళుతోంది. రుషి కాశ్యప్ తీర్థ పునరుద్ధరణ్ పథకం కింద జమ్ముకశ్మీర్‌లో వంద హిందూ దేవాలయాలను పునరుద్ధరిస్తామని కూడా బీజేపీ హామీ ఇస్తోంది. ఇదే సమయంలో శంకరాచార్య, మార్తాండ సూర్య, రఘునాథ్ దేవాలయాలను పునరుద్ధరిస్తామని వాగ్దానం చేస్తోంది.

**సాధ్యంకాని హామీలు**

ఎన్నికల బరిలో నిలిచిన ప్రాంతీయ పార్టీలు 370 అధికరణాన్ని తిరిగి అమల్లోకి తీసుకువస్తామని వాగ్దానం చేస్తున్నా ఇది సాధ్యమయ్యేది కాదు. ఒకవేళ ఇవి అధికారంలోకి వచ్చినా, లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లోనే అధికారాలు కేంద్రీకృతమై ఉండటం వల్ల గతంలో మాదిరిగా వ్యవహరించడానికి ఎంతమాత్రం అవకాశం లేదు. దీంతోపాటు స్థానిక ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలన్న వ్యూహంతో ముందుకెళుతున్నా అంతగా ఫలించే పరిస్థితి కనిపించడంలేదు. గతంలో కరుడుగట్టిన వేర్పాటువాదులుగా పేరుపడ్డ వారి సంబంధీకులకు పీడీపీ, ఇంజినీర్ రషీద్ నేతృత్వంలోని అవామీ ఇత్తెహాద్ పార్టీలు ఏరికోరి పార్టీ టిక్కెట్లివ్వడం ప్రజల భావోద్వేగాలను సొమ్ము చేసుకునే ప్రక్రియలో భాగమే. అయితే ప్రస్తుతం పీడీపీ పరిస్థితి దారుణంగా ఉంది. ఇప్పటికే చాలా బలహీనపడిన పీడీపీ 370 అధికరణను పునరుద్ధరించడమన్న అంశం ప్రాతిపదికగా ఎనికల్లో పోటీపడుతోంది. ప్రస్తుతం ఈ పార్టీ ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ (ఐ.ఎన్.డి.ఐ.ఎ) కూటమిలో భాగస్వామి. అవామీ ఇత్తెహాద్ 8 లేదా 9 స్థానాలకు పోటీచేసినా వాటిని పూర్తిగా గెలుచుకునే అవకాశాలున్నాయని వస్తున్న వార్తలు నిజమైతే, కశ్మీర్ లోయలో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమికి ఆ మేర సీట్లు తగ్గడం ఖాయం. కొంతమంది బలమైన ఇండిపెండెంట్లు కూడా లోయలో రంగంలో ఉండటం వారికి బీజేపీ పరోక్ష మద్దతు కొనసాగించే



ఫరూక్ అబ్దుల్లా | ముఫ్తి మహమ్మద్ సయీద్ | గులాం నబీ | ఒమర్ అబ్దుల్లా | మెహబూబా ముఫ్తి

1971–జూన్ 17,1975) రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై మళ్లీ షేక్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు (ఫిబ్రవరి 25, 1975–మార్చి 26, 1977). 1977లోనే మార్చి నుంచి జూలై వరకు రాష్ట్రపతి పాలన విధించారు.

# త్రులు వీళ్లే!

తరువాత షేక్ అబ్దుల్లా మళ్లీ పదవి చేపట్టారు (జూలై 9,1977–సెప్టెంబర్ 8,1982). అబ్దుల్లా కుమారుడు ఫరూక్ అబ్దుల్లా సెప్టెంబర్ 8,1982–నవంబర్ 24,1983 వరకు ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించారు. మరొకసారి గులాం మమహ్మద్ షా ముఖ్యమంత్రి (జూలై 2,1984–మార్చి 6, 1986) బాధ్యతలు నిర్వహించారు. మళ్లీ గవర్నర్ పాలన విధించారు. ఆపై రాష్ట్రపతి పాలన విధించవలసి వచ్చింది. 1986 నుంచి 1990 వరకు మళ్లీ ఫరూక్ అబ్దుల్లా రాష్ట్రాన్ని పాలించారు. అప్పుడే పండిత్‌ల ఊచకోత జరిగింది. 1990 నుంచి 1996 వరకు గవర్నర్, కేంద్ర పాలనలో రాష్ట్రం ఉంది. 1996 నుంచి 2002 వరకు మళ్లీ ఫరూక్ అబ్దుల్లా రాష్ట్రాన్ని పాలించారు. మళ్లీ గవర్నర్ పాలన వచ్చింది. తరువాత 2002 నుంచి 2005 వరకు ముఫ్తి మమహ్మద్ సయీద్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆపై 2005 నుంచి 2008 వరకు గులాం నబీ ఆజాద్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2008 నుంచి ఒక ఏడాది మళ్లీ గవర్నర్ పాలన విధించారు. ఫరూక్ అబ్దుల్లా కొడుకు ఒమర్ అబ్దుల్లా 2009 నుంచి 2015 వరకు పదవిలో ఉన్నారు. మరొకసారి 2015లో ముఫ్తి ముఖ్యమంత్రి అయి 2016 వరకు పాలించారు. కొద్దికాలం గవర్నర్ పాలన సాగింది. ఆపై మెహబూబా ముఫ్తీ 2016 నుంచి 2018 వరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తరువాత రాష్ట్రపతి పాలన విధించారు. ★

అవకాశాలుండటం గమనార్హం.

నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌తో జతకట్టింది. ఈ కూటమి ఏర్పాటును ఆగస్ట్ 22న ప్రకటించాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా రెండు పార్టీలు కూటమిగా పోటీచేశాయి. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్.సి. 51 స్థానాల్లో, కాంగ్రెస్ 32 సీట్లకు పోటీచేస్తున్నాయి. ఐదు స్థానాల్లో ఈ రెండు పార్టీలు మైత్రీపూర్వక పోటీలో వుంటాయి. జమ్ము-కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని ప్రధానాంశంగా ఈ కూటమి ఎన్నికల్లో పోటీచేస్తోంది. 370 అధికరణం రద్దు తర్వాత ఎన్‌సీ, పీడీపీలు రాష్ట్రంలో తమ పట్టును నిలబెట్టుకోవడానికి తీవ్రంగా కృషిచేస్తున్నాయి. పీడీపీ దక్షిణ కశ్మీర్‌లో కొంతమేర ప్రభావం చూపే పరిస్థితి ఉంది. మొత్తంమీద చెప్పాలంటే ఎన్‌సీ బలీయంగా ఉన్నప్పటికీ, వివిధ పార్టీలకు చెందిన గులామ్ హస్సన్ మీర్, అబ్దుల్ గనీ వకీల్, అబ్దుల్ వాహిద్ పద్దార్ వంటి అభ్యర్థులతో పాటు ప్రముఖ నాయకులైన అన్సారీ, లోనేలు కుప్వారాలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చే స్థితిలో ఉన్నారు.

**బరిలో వేర్పాటువాద నాయకులు**

గతంలో వేర్పాటువాదంలో ఉన్న చాలామంది నాయకులు ప్రస్తుతం ప్రధాన స్రవంతిలో ఉన్న పార్టీల్లో చేరడమో లేక ఇండిపెండెంట్లుగా ఎన్నికల బరిలోకి దిగడమో జరుగుతోంది. మిర్వాజ్ ఉమర్ ఫరూక్ నేతృత్వంలోని ఆల్ పార్టీ హురియత్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఉన్న జమ్ము-కశ్మీర్ పీపుల్స్ పార్టీ నాయకుడు సయ్యద్ సలీమ్ జిలానీ, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ పార్టీలో చేరారు. ఈయన 2015లో హురియత్ కాన్ఫరెన్స్‌తో విభేదించి బయటకు వచ్చారు. మాజీ హురియత్ నాయకుడు గులామ్ మహమ్మద్ హుబ్బీ కుమారుడు అడ్వకేట్ జావెద్ హుబ్బీ ప్రస్తుతం షరార్ ఎ షరీఫ్ స్థానం నుంచి రంగంలో ఉన్నారు. ఈయన అవామీ ఇత్తెహాద్ పార్టీ తరపున పోటీచేస్తున్నారు. హురియత్ కార్యనిర్వాహక సభ్యుడిగా పనిచేసిన అగా సయ్యద్ హస్సన్ కుమారుడు అగా ముంతజీర్ మెహదీ (షియా మతబోధకుడు) ప్రస్తుతం పీడీపీ తరపున బద్గామ్ సీటునుంచి పోటీచేస్తున్నారు. పుల్వామా జిల్లాలో సామాజిక కార్యకర్తగా ఉన్న అల్తాఫ్ అహమ్మద్ భట్ రాజ్‌పొర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏఐపీ తరపున రంగంలో ఉన్నారు. ఇతను సయ్యద్ షా జిలానీకి అత్యంత సన్నిహితుడిగా పేరున్న బషీర్ అహ్మద్ భట్ (పీర్ సైఫుల్లాగా ప్రాచుర్యం పొందాడు) సోదరుడు. బషీర్ అహ్మద్ భట్ ప్రస్తుతం జైల్లో ఉన్నాడు. జామాతే ఇస్లామీ మద్దతుతో డా॥ కరీముల్లా లంగాతే నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్‌గా రంగంలో ఉన్నాడు. ఇదే సంస్థకు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన గులామ్ ఖాదిర్ లోనే కుమారుడు ఈయన. ప్రస్తుతం జైల్లో ఉన్న జమ్ము అండ్ కశ్మీర్ నేషనలిస్ట్ పీపుల్స్ ఫ్రంట్ నయీమ్ అహ్మద్‌ఖాన్ సోదరుడు మునీర్‌ఖాన్ ఈ ఎన్నికల్లో పోటీచేసే ఆలోచనతో ఉన్నాడు. ప్రస్తుత తిహార్ జైల్లో ఉన్న మత బోధకుడు సర్జన్ బర్కతీ, ఎన్‌సీ వైస్‌ప్రెసిడెంట్ ఒమర్ అబ్దుల్లాతో పోటీలో ఉన్నారు.



బీజేపీ ఇన్‌ఛార్జ్ రామ్‌మాధవ్



**పాకిస్తాన్ కుయుక్తులు**

కశ్మీర్‌లో అభివృద్ధి, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికల ప్రక్రియ ఎంతమాత్రం ఇష్టంకాని పాకిస్తాన్ ఇక్కడ అస్థిర పరిస్థితులు సృష్టించేందుకు, ఉగ్రవాదాన్ని ఎగదోయడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. ఇందులో భాగంగానే గతంలో కశ్మీర్‌లోయకు పరిమితమైన ఉగ్రవాద దాడులను ఇప్పుడు జమ్ములోని కథువా, ఉదంపూర్, దోడా ప్రాంతాలకు మార్చింది. ఇవి పఠాన్‌కోట్ నుంచి జమ్ము మీదుగా శ్రీనగర్‌కు వెళ్లే 44వ జాతీయ రహదారిపై ఉండటం గమనార్హం. 370వ అధికరణం రద్దు వల్ల ప్రధానంగా ఆనందించింది జమ్మువాసులు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ముఖ్యంగా కశ్మీరీల పెత్తనం నుంచి విముక్తి లభిస్తుందన్న వీరి ఆశలపై ఇటీవలికాలంలో పెరిగిన ఉగ్రదాడులు నీళ్లు చల్లుతున్నాయి.

ఇదిలావుండగా జమ్ము-కశ్మీర్ ఎన్నికల బరిలో నిలిచిన వివిధ పార్టీల నాయకుల అదృష్టం అక్టోబర్ 4న వెల్లడికానుంది. 2018, డిసెంబర్ 18న నాటి రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్ జమ్ముకశ్మీర్ అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత, 2019, ఆగస్ట్ 5న కేంద్రం రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370, 35ఎ అధికరణాలను రద్దుచేసింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నేపథ్యంలో పర్యాటకం అత్యంత వేగంగా పుంజుకుంది. జమ్ము-కశ్మీర్ ప్రజలు ప్రస్తుతం అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నారు. ప్రధానరంగమైన పర్యాటకం ఊపందుకోవడంతో, ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేర్పాటువాదుల కుహనా రాజకీయాలకు ప్రజలనుంచి ఎంతమేర మద్దతు లభిస్తుందనేది ఈ ఎన్నికల ఫలితాల్లోనే తేలుతుంది.

నిజానికి 75 ఏళ్లుగా అక్కడ ముస్లిం ముఖ్యమంత్రుల పరిపాలనే సాగింది. ఒకసారి హిందువుకు ఆ అవకాశం ఇవ్వడానికి ఆ సమాజమే ముందుకు రావాలి. దీనితో కొత్తశకం ఆరంభమవుతుంది.



జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్



స్వాయంభువ మన్వంతరంలో దేవశిల్పిగా సంభావించే విశ్వకర్మ తన హస్త నైపుణ్యం, బుద్ధి కుశలతతో వివిధ రకాల వస్తువులు తయారు చేసేవాడు. సమస్త కళలకు, వస్తువులకు మూల పురుషుడు. అరవై నాలుగు కళలలో ఒకటైన వాస్తు (నిర్మాణ)శాస్త్ర స్థాపకుడు (గాడ్ ఆఫ్ ఆర్కిటెక్), వాస్తు పురుషుడు. నేటి చేతివృత్తుల రంగానికి ఆదిపురుషుడు. అష్టావసువులలో ఒకరైన ప్రభావసు యోగసిద్ధి దంపతుల కుమారుడు.

# విశ్వశ్రేయోభిలాషి 'విశ్వకర్మ'

పురుషసూక్తంలో విరాట్ పురుషునిగా అభివర్ణితుడైన విశ్వకర్మ దేవశిల్పి. సద్యోజత, వామదేవ, అఘోర, తత్పురుష, ఈశానము అనే పంచముఖీంద్రుడైన విశ్వకర్మను చతుర్వేదాలు సృష్టి కర్తగా, ఆహార ప్రదాతగా, శ్రీమత్ మహాభారతం వేయికళల అధినేతగా పేర్కొన్నాయి. పురాణగాథల్లో అనేక చోట్ల విశ్వకర్మ విశిష్టత విదితమవుతుంది. సర్వదిక్కులను పరికించగల శక్తిమంతుడు కనుకనే రుగ్వేదం ఆయనను భగవంతునిగా పరిగణించిందని చెబుతారు. 'విశ్వకర్మా సహంస్రాంశౌ' అని ప్రమాణం. తొలినాళ్లలో విశ్వకర్మను 'ఆదిబ్రహ్మ' అనీ వ్యహరించేవారు.

'న భూమి న జలంచైవ/న తేజో నచవాయువ:/ నచబ్రహ్మా,నచ విష్ణు:/నచరుద్రశ్చ తారక:/సర్వశూన్య నిరాలంభో/స్వయం భూ విశ్వకర్మణ:' (భూమి, నీరు, అగ్ని, వాయువు, త్రిమూర్తులు,సూర్యచంద్ర నక్షత్రాలు లేకుండా సర్వ శూన్య సమయంలో విశ్వకర్మ తనను తాను సృష్టించుకున్నాడు)అని పరమేశ్వరుడి వాక్కు. 'సర్వదేవతలు, సర్వలోకాలు సర్వజ్ఞులైన త్రిమూర్తులను ఆరాధిస్తుండగా ఆ మూర్తిత్రయంలో ఒకరైన మీరు ఎవరి గురించి ధ్యానిస్తున్నారు?' అని ఏకాగ్రచిత్తుడైన పరమేశ్వరుడిని తనయుడు కుమారస్వామి ప్రశ్నించగా తండ్రి ఇచ్చిన వివరణ ఇది.


మానవ జన్మకు పూర్వం...కారణాంతరాలవల్ల అప్సరస ఘృతాచి, విశ్వకర్మ పరస్పరం శపించు కోవడంతో మరుజన్మలో ప్రయాగలో జన్మించారు. ఇద్దరూ ఒకసారి తటస్థ పడినప్పుడు పూర్వ జన్మవృత్తాంతం తెలుసుకొని ఒక్కటయ్యారు. అలా వారికి కలిగినవారే విశ్వబ్రాహ్మణులని ఐతిహ్యం.

దుష్టశిక్షణ కోసం దేవతలకు శక్తిమంతమైన ఆయుధాలతో పాటు, వారికీ, భూపాలురకు రాజప్రసాదాలు నిర్మించి ఇచ్చాడు. శివునికి త్రిశూలాన్నీ,ఆదిశక్తికి గండ్రగొడ్డలిని,త్రిపురాసుర సంహారంలో శివుడికి రథాన్ని తయారుచేశాడు. పుష్పక విమానాన్ని రూపొందించాడు. యమ వరుణులకు సభామందిరాలను, దేవతల కోసం స్వర్గం, త్రేతాయుగంలో స్వర్ణ లంకను, ద్వాపరంలో ద్వారక, హస్తినాపురం, ఇంద్రప్రస్థం తీర్చిదిద్దాడు. అసురులకు స్వర్ణ, రజత, కాంస్యాలతో మూడు నగరాలను (త్రిపురాలు) నిర్మించి ఇచ్చాడు .

'చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశ:' (మానవ గుణములు, వారు అవలంబించే వృత్తులను బట్టి బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులనే నాలుగు వర్ణాలుగా విభజించినట్లు) అని శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన తరహాలోనే విశ్వకర్మ సంతతి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞాది అనే పంచ గోత్రీకులుగా కమ్మరి, వడ్రంగి, కంచరి, స్థపతి, స్వర్ణశిల్పులుగా ఆవిర్భవించి సేవలు అందిస్తున్నారు. మానవ జీవన వికాసానికి విశ్వకర్మీయుల కులవృత్తులు ప్రధానంగా దోహదపడేవి, పడుతున్నాయి. వాస్తుశిల్పులు వంశపారంపర్యంగా కఠోరశిక్షణ, తపశ్శక్తితో సాంకేతిక పరిజ్ఞానం పొంది ఎన్నో ఆలయాలు, అద్భుత కట్టడాలను ఆవిష్కరించారు. నిర్మాణ రంగంలో భరతఖండాన్ని ప్రపంచ దేశాలలో సగర్వంగా నిలిపిన శాస్త్రజ్ఞులుగా మన్ననలు అందుకుంటున్నారు. త్రేతాయుగంలో సుగ్రీవుని కొలువులోని నలుడు ఈయన కుమారుడే. రామరావణ యుద్ధ సమయంలో ఆయన పర్యవేక్షణలోనే సేతువు నిర్మితమైందని రామాయణం చెబుతోంది. ఇతడు వాస్తుశిల్పే కాకవీరుడు కూడా. పూరీక్షేత్రంలోని జగన్నాథ, సుభద్ర, బలభద్ర విగ్రహాల సృష్టికర్త విశ్వకర్మ వారసులేనని చెబుతారు.

సర్వలోక పాలన కోసం విశ్వకర్మ తన అంశంతో పంచబ్రహ్మలు మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞాదిలను, వారి సతులుగా ఆది, పరా, ఇచ్ఛా, క్రియా, జ్ఞానశక్తులను సృష్టించారని ఐతిహ్యం.వారి అంశలుగా బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఇంద్ర, సూర్యులను, వారి సతులుగా వాణీ, లక్ష్మి, ఉమ, శచీ, సంజ్ఞా దేవతా మూర్తులను సృష్టించి లోకపాలన బాధ్యతలు అప్పగించారని కథనం. పంచబ్రహ్మల ద్వారానే శాస్త్రం, వృత్తులు నిర్దేశితమయ్యాయి. 'ప్రపంచ దేశాలలో భారత్‌ను మొదటి నాగరికత దేశంగా ఆనాడే పేర్కొన్నారంటే విశ్వకర్మీయ పరంపర ప్రసాదమేనని చెప్పక తప్పదు. నాటి సమాజంలో కులవృత్తులన్నీ సమానమేనని, హెచ్చుతగ్గులకు తావులేదని చాటిచెప్పారు. అందుకు ఓ గాథ ప్రచారంలో ఉంది. దివ్యాయుధాలు, భవ్య మందిరాలకు రూపకల్పన చేసిన విశ్వకర్మ ఒకసారి విధాతకు కేశఖండన విధి నిర్వర్తించాడు.

విశ్వకర్మ వంశీయులు వాస్తుశాస్త్ర ప్రవర్తకులు. మనిషికి ప్రధాన అవసరాలైన కూడు,గూడు, గుడ్డ సమకూరడంలో వీరి భూమిక కీలకమైనది. వ్యవసాయంలో ఆధునిక పరికరాలు రాకపూర్వం బండ్లు, నాగళ్లు, కొడవళ్లు లాంటి పనిముట్లు రూపొందించేవారు. అందులోనూ మన దేశం వ్యవసాయ ప్రధాన వృత్తి కావడంతో వారి అవసరం ఎంతో ఉండేది. ఏరువాక సమయంలో వారితోనే నాగళ్లకు పూజలు చేయించి సత్కరిస్తుండడాన్ని బట్టి వారికి గల గౌరవం తెలుస్తుంది. విశ్వకర్మ జయంతి ఏ ఒక్క సామాజిక వర్గానికో పరిమితమైన పండుగ కాదు.వృత్తిలో నైపుణ్యం కోరేవారంతా దీనిని జరుపుకుంటారు. తమతమ వృత్తులకు సంబంధించిన పరికరాలు సరిగా పనిచేయాలని కోరుకుంటూ వాటికి పూజాదికాలు నిర్వహిస్తారు. విజయదశమి సందర్భంగా నిర్వహించే ఆయుధ పూజకు, విశ్వకర్మ జయంతి పూజకు కొంత పోలిక కనిపిస్తుంది.



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

# నిన్న డ్రోన్ బాంబులు..

**నిన్నటి వరకూ అమ్మయ్య అంతా ప్రశాంతమే, సమస్య సద్దుమణిగింది, సమరసత సాధ్యమైంది అనుకున్న మణిపూర్ నేడు అశాంతితో అట్టుడికిపోతున్నది. వాస్తవానికి, ఈశాన్య భారతంలో ఈ సమస్య కొత్తదేం కాదు. అటు వేర్పాటువాదం, ఇటు నిరసనలు, రాస్తారోకోలు ఏవీ వారికి కొత్తకాదు. అయితే, గత రెండేళ్లలో అనూహ్యమైన రీతిలో ఆగి ఆగి హింస చెలరేగుతున్న తీరు యావత్ దేశాన్నీ కలవరంలో ముంచెత్తుతున్నది. ఒకప్పుడు స్థానిక జాతి సంఘర్షణగా చూపిన మెయితీ, కూకీల మధ్య సంఘర్షణలో వాస్తవాలు**

మళ్లీ మణిపూర్‌ను గుర్తు చేసుకోవడానికి కారణం, ఆ ఘర్షణ మరింత సంక్లిష్టమైన, ప్రమాదకరమైన పరిస్థితిని చేరుకోవడమే. ఇటీవలే పశ్చిమ ఇంఫాల్‌పై జరిగిన బాంబర్ డ్రోన్ల, రాకెట్ లాంచర్లతో దాడులు అటు సాధారణ పౌరులపైనే కాదు, భద్రతా దళాలపై కూడా దాడి చేశాయి. దీనితో ఈ ఘర్షణలో బహిర్గతశక్తులు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయా అనే అనుమానాలు చెలరేగుతున్నాయి. ఇంతటి అరాచకంలోకి ఎవరు, ఎందుకు రాష్ట్రాన్ని నెడుతున్నారు?

**ఉద్రిక్తతలను పెంచుతున్న డ్రోన్ బాంబులు**

మణిపూర్‌లో ప్రజలను భయభీతులను చేసే విధంగా జరుగుతున్న డ్రోన్ బాంబు దాడులు పెరిగిపోతున్నాయి. ఈ డ్రోన్ దాడుల వీడియోలను సామాజిక మాధ్యమాలలోనూ, టివిలలోనూ చూసిన యావత్ దేశం నిర్ఘాంతపోయింది. వరుసగా రెండు రోజుల పాటు, పశ్చిమ ఇంఫాల్‌లో మెయితీలు అధికంగా ఉండే ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా గ్రనేడ్లను విసిరి దాడి చేశారు. తొలుత కౌత్రుక్ గ్రామంలో జరిగిన దాడిలో ఒక మహిళ మరణించగా, 16మంది గాయపడ్డారు. తర్వాతి రోజు తీవ్రవాదులు తూర్పు ఇంఫాల్‌లోని ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ (ఐఆర్‌బి) బంకర్‌ను లక్ష్యంగా చేసుకొని, వారిపై డ్రోన్లను ఉపయోగించి బాంబులు విసిరారు. తమ జీవితాలను కాపాడుకునేందుకు జవాన్లు ఆ బంకర్‌ను ఖాళీ చేయవలసి వచ్చింది. తొలిసారి మణిపూర్‌లో డ్రోన్లను ఉపయోగించి బాంబులతో దాడి చేసిన సందర్భం ఇదే. తీవ్రవాదులు ఉపయోగించిన వ్యూహాలలో పెరిగిన సైనిక తరహా యుక్తులు పెరగడాన్ని ఈ దాడి ప్రతిఫలిస్తోంది.

బహిర్గత సాంకేతిక మద్దతును కలిగిన అత్యంత శిక్షణ పొందిన నిపుణులకే ఇటువంటి దాడులు చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని విశ్లేషకుల భావన. ఇలా తీవ్రవాదులు డ్రోన్లను ఉపయోగించడాన్ని ప్రస్తావిస్తూ, ఇది గణనీయమైన తీవ్ర ఘటనగా స్థానిక పోలీసులు అభివర్ణిస్తున్నారు. అంతేకాదు, వేర్పాటువాదులు, తీవ్రవాదుల చేతుల్లో అటువంటి అత్యాధునిక ఆయుధాలు ఎంతటి ముప్పును కలిగిస్తాయో వారు హెచ్చరిస్తున్నారు.

**ఘర్షణల వెనుక అదృశ్య హస్తం ఎవరిది?**

ఈ బాంబర్ డ్రోన్ పరిణామాలతో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు కూకీ తీవ్రవాదులకు అంతటి ఖరీదైన, అత్యాధునిక బాంబర్ డ్రోన్లు ఎక్కడ నుంచి, ఎలా వచ్చాయనేది అతి పెద్ద ప్రశ్నగా మారింది. సంప్రదాయంగా, కూకీ గ్రూపులు ప్రాథమిక యుద్ధ తంత్రాలను మాత్రమే ఉపయోగించే వారు. కానీ, గత రెండేళ్లల్లో కూకీ తీవ్రవాదులు అత్యాధునిక ఆయుధాలను, డబ్బును కూడా సేకరించడమే ఆందోళనలకు తావిస్తోంది. ఈ ప్రశ్నలకు జవాబులు అన్నవి అంతర్జాతీయ మాదకద్రవ్య అక్రమ రవాణాకు సంబంధించిన చీకటి ప్రపంచంలోనే ఉన్నాయనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆ ప్రాంతాన్ని అస్థిరం చేయడంలో విదేశీ శక్తుల జోక్యం ఉందేమోనన్న అనుమానాన్ని కొట్టిపారేయలేం.



**గోల్డెన్ ట్రయాంగిల్ అనే ఊబికి దగ్గరగా ఉండటమే శాపమా?**

ఎన్నో దశాబ్దాలుగా మాదకద్రవ్యాల రవాణాకు, సంబంధాలకు కీలకమైన గోల్డెన్ ట్రయాంగిల్‌కు వ్యూహాత్మకంగా సన్నిహితంగా ఉన్న ప్రదేశం మణిపూర్. గత కొద్ది సంవత్సరాలుగా, బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో గంజాయి సాగును నిర్మూలించే ప్రయత్నం చేస్తున్నది. దీనితో, ఈ ప్రాంతంలో పేరు మోసిన మాదక ద్రవ్యాల రవాణా ముఠాలు జాతీయవాద రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నాయి. అనేక సంవత్సరాలుగా, మాదక ద్రవ్యాల ఉత్పత్తి, రవాణా కేంద్రంగా మణిపూర్ వ్యవహరించింది.

పర్వత ప్రాంతాలపై నివసించే కీకీ-జో-చిన్ గ్రూపులు ఈ అక్రమ మాదక ద్రవ్య వ్యాపార నెట్‌వర్క్‌లో పీకల దాకా కూరుకుపోయి ఉన్నారు. అందుకే, ఆ ప్రాంతంపై తమ నియంత్రణను తిరిగి సాధించేందుకు, మణిపూర్ మంటల్లో ఆజ్యం పోసేందుకు మయన్మార్ ద్వారా ఈ మాదక ద్రవ్య ముఠా డబ్బు పంపుతోందని అనుమానిస్తున్నారు. మాదకద్రవ్యాల కారణంగా వచ్చిన డబ్బుతో కూకీ తీవ్రవాదులు ఈ అరాచకానికి ఆజ్యం పోసి కొనసాగించేందుకు బాంబర్ డ్రోన్ల నుంచి అత్యాధునిక ఆయుధాల వరకు కొనుగోలు, వాటిని ఉపయోగించేందుకు నైపుణ్యాలను పెంచుకునే శిక్షణ పొంది మరీ ఉపయోగించగలుగుతున్నారు. మాదక ద్రవ్యాల వ్యాపారం, తీవ్రవాదం అన్నవి రెండూ చేతిలో చేయి వేసి ప్రయాణించేవనే విషయం తెలిసిన విషయమే.

**సరైన సరిహద్దులేవీ?**

ఈశాన్య ప్రాంతంలో అటు బాంగ్లాదేశ్‌తో, ఇటు మయన్మార్‌తో కట్టుదిట్టమైన సరిహద్దులు లేకపోవడంతో చొరబాట్లు సహా పలు సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా16 కిమీలు స్వేచ్ఛగా తిరగవచ్చన్న బీజేపీ విధానం, ఈ కఠినమైన భూభాగం తేలికగా చేరుకునేలా చేస్తున్నది. కనుకనే, ఇది మాదక ద్రవ్యాల ఉత్పత్తి, అక్రమ రవాణాకు ఆదర్శవంతమైన ప్రదేశంగా మారింది. అయితే, తత్ఫలితంగా భారీ ఎత్తున ఎగిసిన తీవ్రవాదంతో గంజాయి ఉత్పత్తిని నాశనం చేయడమే పరిష్కారమని బీజేపీ నిర్ణయం తీసుకునేలా చేసింది. దీని తర్వాత జరిగిన దర్యాప్తులలో, కూకీ మిలిటెంట్లకు మాదక ద్రవ్యాల వ్యాపారంతో సంబంధాలున్నాయనే విషయం వెలుగులోకి వచ్చింది.

**గత ఏడాది అల్లర్లు ప్రస్తుత అరాచకానికి పూర్వరంగమా?**

మణిపూర్‌లో జరిగిన డ్రోన్ బాంబింగ్‌లు వేరు ఘటనగా చూడలేం. భారతదేశాన్ని, ప్రభుత్వాన్ని అస్థిరం చేసేందుకు దీర్ఘకాలికంగా సాగుతున్న ప్రచారంలో తాజా అధ్యాయంగానే వాటిని చూడాలి. గత ఏడాది మణిపూర్ వరుస అల్లర్లతో అట్టుడికిన సంగతి తెలిసిందే. వీటిని, మెయితీ, కూకీ సమాజాల మధ్య జాతి ఘర్షణలుగా అభివర్ణించి, ప్రచారం

# నేడు రాకెట్లు

**ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. డ్రోన్లు, రాకెట్ లాంచర్లతో తొలి ముఖ్యమంత్రి మొయిరెంబాం ఇంటిపై, మొయిరంగ్‌లో ఐఎన్ఎ వార్ మ్యూజియానికి సమీపంలోనూ, మెయితీల ప్రాంతాలపై జరుగుతున్న దాడుల్లో ఏడుగురు మరణించగా, అనేకమంది గాయపడ్డారు, వాహనాలు, ఆవాసాలు ధ్వంసమయ్యాయి. మణిపూర్ ఈ ఆయుధాల సరఫరా వెనుక ఉన్నది ఎవరనే విషయం ఇంకా స్పష్టం కానప్పటికీ, అటు చైనా, ఇటు అమెరికా రెండింటిపైనా అనుమానాలు చెలరేగుతున్నాయి.**



చేశారు. అయితే, ప్రస్తుత ఘటనలను సన్నిహితంగా పరిశీలిస్తే, ఆ అల్లర్లు బహిర్గత శక్తులు చేయించినవే అనే అనుమానాలు తలెత్తుతాయి. దీని ప్రధాన లక్ష్యం అరాచకాన్ని సృష్టించి, ప్రభుత్వాన్ని బలహీన పరచడమే. ఈ అల్లర్లు ఆధునికమైన యుక్తులను ఉపయోగించి, ఉన్నత స్థాయిలో సమన్వయ పరిచినవిలా అనిపిస్తాయి. ముఖ్యంగా, మయన్మార్ ఆయుధాలు, కరెన్సీని భద్రతా ఏజెన్సీలు అనేక దాడుల సందర్భంలో స్వాధీనం చేసుకున్నాయి. దీని కారణంగానే ఈ అరాచకంలో బయట వ్యక్తులు లోతుగా జోక్యం చేసుకుంటున్నారనే అనుమానాలు తలెత్తేలా చేస్తున్నాయి. చోటుచేసుకున్న హింస ఇంతకు ముందెన్నడూలేని స్థాయిలో, తీవ్రతతో జరిగింది. ఇది, సామాజిక ఐక్యత, వ్యక్తుల మధ్య సంబంధాల పరంగా రాష్ట్రానికి తీవ్ర గాయాన్ని చేసింది. తాజా ఈ డ్రోన్ బాంబింగులను కూడా వారి ప్రచారంలో భాగంగానే చూడవచ్చు. అవే బహిర్గత శక్తులు తమ అజెండాను అమలు చేసేందుకు కూకీ తీవ్రవాదులకు ఆయుధాలు, శిక్షణతో పాటుగా, మరింత ప్రమాదకరమైన పరికరాలను అందిస్తున్నాయి.

**ఆజ్యం పోస్తున్నది మాదకద్రవ్య ముఠాలేనా?**

మాదకద్రవ్య ముఠాలతో గాఢంగా అల్లుకున్న సంబంధాలే మణిపూర్ సమస్యలకు కేంద్రంగా ఉందనే పలువురు విశ్లేషకుల భావన. ఈ ప్రాంతంలో తీవ్రవాదానికి జవజీవాలను ఇచ్చేది ఈ మాదక ద్రవ్యాల నెట్‌వర్కే. గోల్డెన్ ట్రయాంగిల్‌కు సమీపంలో ఉండటంతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యాపారంలో ఇది ఒక కీలక కేంద్రంగా మారింది.

అందుకే మాదక ద్రవ్యాల సరఫరాను నియంత్రించే డీప్ స్టేట్‌కు మణిపూర్‌పై పూర్తి నియంత్రణ అత్యవసరం. ఇదే జరిగితే, దాని పరిణామాలు కేవలం మణిపూర్‌కే పరిమితం కావు, భారత్‌కు కూడా నష్టాన్ని కలిగిస్తాయి. మణిపూర్ ద్వారా మాదకద్రవ్యాల సరఫరా కేవలం తీవ్రవాదానికి ఆజ్యం పోయడమే కాక సంక్లిష్టమైన నేరపూరిత నెట్‌వర్క్‌లను సృష్టించింది.

రాష్ట్ర రాజకీయ, ఆర్థిక జీవనంలో ఈ నెట్‌వర్క్ చాలా లోతుగా పాతుకుపోయి ఉందని, విశ్లేషకులు అంటున్నారు. హింసను కొనసాగించడంలో ఈ నెట్‌వర్క్‌లే కీలకపాత్ర పోషిస్తాయి. భారతీయ ఏజెన్సీలతో పోరాడేందుకు అవసరమైన శిక్షణను, వనరులను తీవ్రవాదులకు వారే అందిస్తారు. తద్వారా మణిపూర్‌లో తీవ్రవాదమన్న ప్రచారాన్ని ప్రోత్సహిస్తారు. ఈ నేరపూరిత, అరాచక శక్తులు ఏ స్థాయిలో రాష్ట్రంలో చొరబడ్డాయో తాజా డ్రోన్ బాంబింగులు గుర్తు చేస్తాయి. తమ గుప్పిట్లో అధికారాన్ని ఉంచుకోవడంకోసం వారెంత దూరానికైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని ఇది పట్టి చూపుతుంది.

**మణిపూర్‌పై కథనాలను తలకిందులు చేయడం**

మణిపూర్‌లో ఘర్షణల చుట్టూ ఉన్న కథనాన్ని బహిర్గత శక్తులు తమ ప్రయోజనాల కోసం తలకిందులు చేశాయి. ఈ హింసను మెయితీ, కూకీ సమాజాల మధ్య జాతిపరమైన హింసగా చూపడమన్నది ఒక పల్చటి తెర. వాస్తవం శాలను దాచాలని ఈ శక్తులు భావిస్తున్నాయనే విషయం దీనితోనే అర్థమవుతుంది. మణిపూర్‌లో అశాంతి అనేది విదేశీ ప్రభావం, మాదకద్రవ్యాల అక్రమరవాణా, తీవ్రవాద తిరుగుబాటు కలగలిసిన ఒక సంక్లిష్టపరిస్థితి కారణంగా రగులుతున్నది.


అయితే విదేశీ శక్తుల అంతిమ లక్ష్యం మాత్రం ఈ ప్రాంతాన్ని అస్థిరం చేసి, భారతీయ సార్వభౌమత్వాన్ని తక్కువ చేయడమేనన్నది నిర్వివాదం. వాస్తవానికి, ఈ విదేశీ శక్తుల జోక్యం కొత్తగా వచ్చిందే కాదు. కొన్ని దశాబ్దాలుగా ఈ రాష్ట్రం వివిధ భౌగోళ రాజకీయ ప్రయోజనాల కారణంగా యుద్ధక్షేత్రంగానే కొనసాగింది. కొన్నిసార్లు చైనీయులు, మరికొన్నిసార్లు యుఎస్‌కు చెందినవారు ఈ తిరుగుబాట్లను, తీవ్రవాదాన్ని తమ అజెండాలు, ప్రయోజనాల కోసం పరోక్షంగా ప్రోత్సహిస్తూ వచ్చాయి. తాజా డ్రోన్ బాంబింగ్‌లు భారత ప్రయోజ నాలకు విఘాతం కలిగించేవి. కనుకనే, ఆ ప్రాంతాన్ని సంక్షోభంలో ఉంచడం ద్వారా ప్రయోజనాలు పొందాలనుకునే బహిర్గత శక్తులే కూకీ మిలిటెంట్లను ప్రోత్సహిస్తున్నాయన్నది కాదనలేని వాస్తవం.

**అప్రమత్తత, చర్యల అవసరం**

ప్రస్తుతం మణిపూర్‌లో పరిస్థితి పేలబోయే బాంబులా ఉంది. కనుక దీనిపై అత్యవసరంగా దృష్టి పెట్టాలి. కూకీ తీవ్రవాదులు బాంబర్ డ్రోన్లను ఉపయోగిం చడమన్నది సంఘర్షణ కొత్త మార్గంలో, మరింత ప్రమాదకరమైన దశలోకి ప్రవేశిస్తోందన డానికి స్పష్టమైన సంకేతం. ఈసారి, ఈ ఘటనలు ఈ ప్రాంతం మొత్తంపై దీర్ఘకాలిక పరిణామాలను చూపవచ్చు. ఈ అశాంతికి మూలకారణాలను గుర్తించి, పరిష్కరించేందుకు కేంద్రం నిర్ణయాత్మక చర్య తీసుకోవడం అత్యంత అవసరం. మరింత ఆలశ్యం అయ్యే లోపలే మాదకద్రవ్యాల వ్యాపారాన్ని, విదేశీ జోక్యాన్ని ఈ ప్రాంతం వదిలించుకోవాలి. ముఖ్యంగా, మణిపూర్‌కు అత్యంత సమీపంలో ఉండే మయన్మార్‌లోనూ, మరోవైపు బాంగ్లాదేశ్‌లోనూ అంతర్యుద్ధంలాటి పరిస్థితులే నెలకొని ఉన్నాయి. ఈ క్రమంలో డీప్‌స్టేట్ ఈ మూడు ప్రాంతాలనుంచి ప్రదేశాలను వేరుచేసి, ఒక క్రైస్తవ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలనుకుంటోందనే వదంతులు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మణిపూర్‌లో పరిస్థితిని చక్క బెట్టేందుకు అక్కడి ప్రజలతో చర్చలు నిర్వహించడమే ఉత్తమం.

మణిపూర్ ప్రజలు శాంతి, సుస్థిరతలను కోరుకుంటున్నారు. కానీ, ఘర్షణ అసలు స్వభావాన్ని గుర్తించి, పరిష్కరించినప్పుడు మాత్రమే వాటిని సాధించగలరు. దీనిని జాతిపరమైన ఘర్షణగా ముద్ర వేయడాన్ని మాని, క్షేత్రస్థాయిలో ప్రభావం చూపుతున్న శక్తుల క్రియాకలాపాలను సూక్ష్మంగా అర్థం చేసుకోవాలి. మణిపూర్ గాయాలు మానాలంటే, భారత భూమిలో విదేశీ శక్తుల అసలు స్వరూపాన్ని కేంద్ర ప్రభుత్వం, ప్రజలు కూడా గుర్తించి, వారిని నియంత్రించే చర్యలు తీసుకోవాలి.

**– డి. అరుణ**



# అటు కృష్ణ.. ఇటు బుడ

**కృష్ణానది, బుడమేరులకు వచ్చిన వరదలు విజయవాడతో పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలను ముంచేసింది. ముఖ్యంగా బుడమేరు భారీ వరద వల్ల విజయవాడ, దాని పరీవాహ ప్రాంతాల్లోని గ్రామాలు నీటమునిగాయి. బుడమేరుకు పడిన భారీ గండ్లతో వరద నీరు విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలోని 10 డివిజన్లు, కృష్ణానది వరదలవల్ల భవానీపురం, విద్యాధరపురం, కబేళా, చిట్టినగర్‌లలోని పలు డివిజన్లపై ప్రభావం చూపింది. ఈ ప్రాంతంలోని ఇళ్లన్నీ కనీసం 5 అడుగుల మేర, లోతట్టు ప్రాంతాలైతే 8 అడుగుల మేర మునిగిపోయాయి. ఈ పది డివిజన్లలోని 3 లక్షల మంది ప్రజలు ఇబ్బందిపడ్డారు.**

కింద గదులు మునిగిపోగా పై అంతస్తులకు వెళ్లి అక్కడ బాధితులు ఆశ్రయం పొందారు. పడవలు లేక మొదటి రెండు రోజులు సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. ఆహారం, నీరు లేక అలమటించిపోయారు. కరెంటు లేక చీకట్లో బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఛార్జింగ్, టవర్లు పనిచేయక బయట ప్రపంచంతో సంబంధాలు లేకుండా పోయాయి. పడవల రాకతో మూడో రోజు నుంచి సహాయక చర్యలు వేగం పుంజుకున్నాయి. కూటమి ప్రభుత్వం వేగంగా స్పందించి బాధితులకు సహాయక చర్యలు వేగవంతం చేసింది. బాధితులకు ఆహారం, నీరు, పాలు, పండ్లు, ఫలహారాలు మూడుపూటలా అందిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు కూడా ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్నాయి. మంత్రి నిమ్మల రామానాయుడు స్వీయ పర్యవేక్షణలో బుడమేరుకు పడిన గండ్లను పూడ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముంపు ప్రాంతాల్లో రోజూ పర్యటిస్తూనే ఉన్నారు. వరద నీటిలో నడుస్తూనే బాధితుల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వరద బాధితులకు 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు నూనె, కిలో పంచదార, రెండు కిలోల ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ఉచితంగా పంపిణీ చేశారు. వరద ముంపు ప్రాంతాల్లో కిలో పది రూపాయాలకే కూరగాయలు పంపిణీ చేశారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయాన్ని క్యాంప్ కార్యాలయంగా చేసుకుని పనిచేశారు. అన్ని జిల్లాల నుంచి అగ్నిమాపక యంత్రాలను తెప్పించి, వరద నీరు తగ్గిన ఇళ్లలో పేరుకున్న బురదను తొలగించే పనులు ప్రారంభించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల నుంచి కార్మికులను రప్పించి పారిశుధ్యపనులు చేయిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ముంపు ప్రాంతాల్లో బాధితులకు వైద్య సహాయం అందిస్తున్నారు. మొబైల్ వాహనాలను అందుబాటులో ఉంచి వైద్యపరీక్షలు చేయించి, మందులు ఉచితంగా అందిస్తున్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్, బీజేపీ ఎంపీ, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే వైఎస్ చౌదరి తదితరులు కృష్ణానది, బుడమేరు ముంపు ప్రాంతాలను సందర్శించి బాధితులను, రైతులను పరామర్శించారు. కేంద్రప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని వారికి ధైర్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన రూ.3,400 కోట్ల డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ నిధులతో అన్నదాతలను ఆదుకుంటామని చెప్పారు.

**బుడమేరు ప్రస్థానం**

ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం జమ్మలవాయికొండ బుడమేరు జన్మస్థానం. సరిహద్దులో ఉన్న ఖమ్మం జిల్లాను తాకుతూ తిరిగి ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. సుమారు వంద కిలోమీటర్లు ప్రవహించి... ఏలూరు జిల్లాలోని కలపర్రు వద్ద కొల్లేరు సరస్సులో కలుస్తుంది. ఈ క్రమంలో పలు చిన్న, పెద్దా ఏర్లను కలుపుకొంటూ వెళుతుంది. బుడమేరును అటూ ఇటూ ఆక్రమించడంతో బెజవాడలో ఏరు కాల్వగా మారిపోయింది. సాధారణంగా బుడమేరులో ఏటా గరిష్ఠంగా 10 వేల నుంచి 11 వేల క్యూసెక్కుల వరకు నీరు ప్రవహిస్తూ ఉంటుంది. 2005, 2009లో భారీ వర్షాలకు 75 వేల క్యూసెక్కుల వరద రావడంతో విజయవాడ చాలావరకు దెబ్బతింది. బుడమేరు తన ప్రయాణంలో చాలా మలుపులు, మెలికలు తిరుగుతూ ఉంటుంది. దానివల్ల ఎక్కువ ప్రవాహం వచ్చినపుడు అది గట్టు దాటి చుట్టూ ఉన్న ప్రాంతాల్లోకి వెళ్తుండేది. విజయవాడను బుడమేరు ముంపు నుంచి కాపాడేందుకు వెలగలేరు వద్ద హెడ్ రెగ్యులేటర్‌ను నిర్మించారు. దీనికి దిగువన ఇబ్రహీంపట్నం వద్ద బుడమేరు డైవర్షన్ చానల్‌ను



# మేరు-బెజవాడ గడగడ



ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న పవిత్ర సంగమంలో బుడమేరు వరదను కృష్ణా నదిలోకి కలుపుతారు. కృష్ణానదిలోని ప్రకాశం బ్యారేజి వద్ద నీటిమట్టం 12 అడుగుల ఎత్తు ఉంటేనే బుడమేరు నీరు కృష్ణానదిలోకి వెళ్తుంది. అంతకు మించి ఎత్తుంటే నీటిని తీసుకోదు.

**భారీ వర్షపాతంతో వరద**

వారం క్రితం జిల్లాలో 30 సెం.మీ.వర్షం పడి, బుడమేరుకు అత్యధికంగా వరద నీరు చేరింది. అత్యధికంగా వచ్చి చేరే వరదలో పులివాగు ఒకటి. జి.కొండూరు మండలం పడమర వైపు ఉన్న అటవీ ప్రాంతంలో పుట్టిన పులివాగులోకి గడ్డమణుగు లోయ ప్రాంతంలోని దొర్లింతల వాగు తోడై ఉధృతంగా ప్రవహిస్తున్నది. గత 30 ఏళ్లలో పులివాగు ఆ స్థాయిలో ప్రవహించలేదు. మైలవరం, తిరువూరు నియోజకవర్గాలతో పాటు ఎ.కొండూరు మండలంలో కురిసిన వర్షాలకు భారీగా వరద నీరు చేరడంతో బుడమేరు ఉగ్రరూపం దాల్చింది. ఆగస్టు 31 వ తేదీ రాత్రికి వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్దకు సుమారు 30 వేల క్యూసెక్కుల వరద నీరు చేరింది. బుడమేరు వరద నీరు మళ్లింపు కాలువ (బీడీసీ) ద్వారా సుమారు 8 వేల క్యూసెక్కులు, హెడ్ రెగ్యులేటర్‌కు 11 గేట్లు పూర్తిగా ఎత్తి మిగిలిన వరదను దిగువకు విడుదల చేశారు. ఆ మరునాడు కూడా బుడమేరుకు వరద ప్రవాహం కొనసాగింది. గడచిన 30 ఏళ్లలో ఈ స్థాయిలో బుడమేరుకు వరద రాలేదు. బీడీసీకి పలు చోట్ల గండ్లు పడి వరద ప్రవాహం ఊళ్ల మీద పడింది. మరోవైపు కృష్ణానదిలో 18 అడుగులు దాటి నీటి మట్టం ఉండటంతో డైవర్షన్ ఛానెల్ నుంచి బుడమేరు నీటిని పంపినా నది తీసుకోలేదు. దాంతో బుడమేరు వరద బలహీనంగా ఉన్న గట్లను తెంపుకుని గ్రామాలు, పొలాల్లోకి వచ్చేసింది. సింగ్‌నగర్‌లోకి వరద నీరు భారీగా చేరిపోయింది. వారం రోజుల పాటు రోజూ ఎడతెరపి లేకుండా నీరు పడటంతో వరద నీరు వస్తూనే ఉంది. బుడమేరు, పులివాగు ఉగ్రరూపం దాల్చడంతో జి.కొండూరు మండలంలోని వెల్లటూరు, ఆత్కూరు, జి.కొండూరు, హెచ్.ముత్యాలంపాడు, కందులపాడు, కవులూరు, వెలగలేరు గ్రామాలతో పాటు విజయవాడ రూరల్ మండలంలోని కొత్తూరు తాడేపల్లి, పైదూరుపాడు, రాయనపాడు, జక్కంపూడి, షాబాద తదితర ఏరియాల్లో వేల ఎకరాలు వరి పొలాలు, కొన్ని చోట్ల పత్తి పొలాలు ముంపు బారిన పడ్డాయి.

**ఆక్రమణలతో ముంపు**

విజయవాడను ముంచెత్తిన వరదకు భారీ వర్షాలు ఒక కారణం మాత్రమే, బుడమేరు ప్రవాహాన్ని క్రమబద్ధీకరిచండలో ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రధాన కారణంగాచెబుతున్నారు. ఎన్ని వాగులు వంకలు పొంగినా నీటిని తీసుకునే సామర్థ్యం ఉన్న కొల్లేరు సహజ స్వరూపాన్ని మార్చేయడం మరో కారణం. కొల్లేరును కబ్జా చేసి చేపలు, రొయ్యలు చెరువులు చేశారు. అందులోకి వరద నీరు వేగంగా చేరే పరిస్థితి లేదు. విజయవాడ కాల్వలతో పాటు బుడమేరు గట్లను ఆక్రమించి ఇళ్లు నిర్మించుకునే కార్యక్రమాలు 1980 దశకంలో విజయవాడలో కమ్యూనిస్టు పార్టీల ప్రోత్సాహకంగా భారీగా జరిగాయి. తర్వాత 20 ఏళ్లలో విజయవాడ నగరం ఊహించని విధంగా విస్తరించడం, బుడమేరు ప్రవాహ మార్గాన్ని కబ్జా చేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణం. బుడమేరులో ఏటా సాధారణ సీజన్‌లో గరిష్ఠంగా 11వేల క్యూసెక్కుల వరద ప్రవహిస్తుంది. రెండు, మూడు దశాబ్దాల కిందట బుడమేరుకు వరదలు వచ్చినా పంట పొలాలు మాత్రమే నీట మునిగేవి. బుడమేరు ప్రవాహంలో ఉన్న మలుపులు నీటి సహజ ప్రవాహ వేగాన్ని తగ్గించి ఊళ్లను ముంచెత్తుతున్నాయని, విజయవాడ, నిడమనూరు ప్రాంతాల్లో ఉన్న “యూ” టర్నింగ్‌లను సవరించాలని 20 ఏళ్ల క్రితమే ఇరిగేషన్ శాఖ ప్రతిపాదించింది.

**ఆధునికీకరించకే ఈ సమస్య**

బుడమేరుకు 2005, 2009లో వచ్చిన వరదల వల్ల విజయవాడ నగరం ముంపు బారిన పడింది. బుడమేరు విస్తరణ చేపట్టాలని, ఆధునీకరించాలని తెలుగుదేశం, వామపక్షాలు అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. 50 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చినా బుడమేరు పరీవాహ ప్రాంతాలు ముంపునకు గురికాకుండా ఉండాలంటే బుడమేరుకు మళ్లింపు కాలువ, పోలవరం కుడి కాలువలను 37,500 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యానికి తగ్గట్లుగా విస్తరించాలి. 2011లోనే బుడమేరు సహజ ప్రవాహమార్గాన్ని రూపొందించి ఎనికేపాడు నుంచి కొల్లేరు వరకు 50, 60 కిలోమీటర్ల మేర ఆధునికీకరణ పథకాన్ని అమలు చేయాలని భావించారు. ‘మొదటి రీచ్‌లో 62 మీటర్ల వెడల్పు 4.063 నుంచి 4,761 మీటర్ల లోతు తోను, రెండో రీచ్లో 110 మీటర్ల వెడల్పు 2.584 నుంచి 4.802 మీటర్ల వరకు లోతు, మూడో రీచ్లో 180 మీటర్ల వెడల్పు 2. 620 మీటర్ల లోతుతో వరద కాలువను కొల్లేరు సరస్సు వరకు విస్తరించాలి. అవి పూర్తి చేసి, బుడమేరు వరద ప్రవాహమార్గంలో అడ్డంకులను తొలగించే మరమ్మతులు చేస్తే బుడమేరు వరద ముంపు ముప్పు నుంచి విజయవాడ నగర ప్రజలను రక్షించడానికి వీలయ్యేదని సాగునీటి రంగ నిపుణులు పేర్కొంటున్నారు.



వైఎస్ జగన్

## కార్పొరేషన్ వైఫల్యం


విజయవాడ ముంపు నుంచి ప్రజలను హెచ్చరించడంలోనూ, రక్షిత చర్యలు పట్టడంలోనూ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ విఫలమైంది. విజయవాడ కార్పొరేషన్ యంత్రాంగం ఒకప్పుడు ఒంటిచేత్తో ఇలాంటి విపత్తులను ఎదుర్కొనేది. ప్రస్తుతం కార్పొరేషన్ అధికారులు అలంకార ప్రాయంగా మారిపోయారు. గత యాభై ఏళ్ల చరిత్ర చూస్తే వర్షాకాలంలో విజయవాడలో మూడు రకాల విపత్తులు వస్తుంటాయి. కృష్ణా వరదలు, బుడమేరు వరదలు, కొండచరియలు విరిగిపడటం! ఇప్పుడు ఇవన్నీ ఒకేసారి విరుచుకుపడ్డాయి. ఇలాంటపుడు జిల్లా, నగర యంత్రాంగాలు గరిష్ఠ స్థాయిలో అప్రమత్తం కావాలి. క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన ఉంటేనే వీటిని ఎదుర్కోవటం సాధ్యమవుతుంది. నగరంలో వచ్చే విపత్తులకు సంబంధించి 2011లో కార్పొరేషన్ విపత్తు ప్రణాళికను రచించింది. విపత్తుల సమయంలో అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళిక ఇది! ఇందులో నగర యంత్రాంగం, జిల్లా యంత్రాంగం – దాని పరిధిలోని శాఖలు అప్పటి పట్టణాభివృద్ధి సంస్థ వీజీటీఎం– ఉడా, పోలీసు వ్యవస్థలన్నీ సంఘటితంగా ఈ ప్రణాళికను అమలు చేయాలి. ఆ ప్రణాళిక ఏమైందో కూడా తెలియని పరిస్థితి. 24 గంటలు వర్షం పడితే బుడమేరు విషయంలో అప్రమత్తంగా ఉండాలి. పైగా... 36 గంటల సేపు రికార్డు స్థాయిలో కురిసింది. ఇలాంటపుడు నగర యంత్రాంగం, జిల్లా యంత్రాంగాలు అప్రమత్తమై ప్రజలను అప్రమత్తం చేయాలి. రెండు రోజుల పాటు ఏకధాటిగా వర్షాలు కురిసినా ఆ పని చేయలేదు. క్షేత్రస్థాయిలో మొక్కుబడిగా పర్యటించారే తప్ప రాబోతున్న ఉపద్రవాన్ని అంచనా వేయటంలో విఫలమయ్యారు. బుడమేరు ఉగ్రరూపం దాల్చిన తర్వాత కూడా యంత్రాంగాలు కార్యాచరణలోకి దిగలేదు. దీంతో ప్రజలు ఎక్కడికక్కడ వరదలో చిక్కుకుని డాబాలు, మిద్దెలపై ఎక్కారు. ఆ తర్వాత కంట్రోల్ రూమ్‌లకు, జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఫోన్లు చేసి వేడుకున్నా బాధితులను బయటకు తీసుకురాలేని పరిస్థితి ఏర్పడింది. విజయవాడ పోలీసు యంత్రాంగం తీరు మరింత విస్తుగొలిపేలా ఉంది. వరద మొదలుకాగానే జనం సురక్షిత ప్రాంతాలకు బయలుదేరగా... 'మీరు బయటికి రావొద్దు. ఇళ్లలోనే ఉండండి' అని బారికేడ్లు పెట్టి మరీ అడ్డుకున్నారు. సింగ్ నగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను, జనాన్ని కూడా నియంత్రించలేక పోయారు. మరోవైపు బయటి నుంచి 'సందర్శకులూ' ఆ ప్రాంతానికి పోటెత్తారు. దీంతో... పడవలను తీసుకొచ్చిన లారీలకూ గంటల తరబడి దారి దొరకలేదు.

ఇదిలా ఉంటే రాష్ట్రం జలప్రళయంతో ప్రజలు ఇబ్బందిపడుతుంటే ప్రతిపక్షంగా వైసీపీ తీరు విమర్శలపాలౌతోంది. అధికారంలో ఉన్నపుడు జరుగుతున్న 198 సాగునీటి అధునీకరణ పనులను రద్దుచేసిన జగన్మోహన్ రెడ్డి అందులో బుడమేరు ఆధునీకరణకు సంబంధించిన పనులున్న సంగతి మరచిపోయారు. ఇప్పుడు బుడమేరు ముంపుతో ఇబ్బందిపడుతున్నపుడు ప్రజలను ఆదుకోవాల్సింది పోయి తప్పంతా ప్రస్తుత ప్రభుత్వంపై తోసి రాజకీయంగా లబ్ధిపొందాలని ప్రయత్నాలు చేయడాన్ని బాధితులు తప్పుపడుతున్నారు. విజయవాడ కార్పొరేషన్‌ను వైసీపీయే నిర్వహిస్తోంది. వరదల సమయం నుంచి విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీను, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఇన్‌ఛార్జులు, మాజీ మంత్రులు అసలు కనిపించలేదు.


సింగ్‌నగర్ ముంపు ప్రాంతాల్లో గెలిచిన వైసీపీ కార్పొరేటర్లు కూడా కనిపించలేదు. ఒక్క మంచినీటి బాటిల్, ఒక్క ఆహార పొట్లం పంపిణీ చేయకక పోయినా విమర్శలకు మాత్రం ముందుంటున్నారు. వారి దృష్టంతా రాజధాని అమరావతిని ఎలా దెబ్బతీయాలనే దానిపైనే. అమరావతి మునిగి పోయిందని సోషల్ మీడియాల్లో అసత్యప్రచారం చేస్తూనే ఉన్నారు.

## టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో బెయిల్ నిరాకరణ

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపైన, అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నివాసంపై జరిగిన దాడి కేసుల్లో వైసీపీ నేతలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరును హైకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్టు ఉత్తర్వులను రెండు వారాల పాటు సస్పెండ్ చేసి తమకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని, ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఉందని వైసీపీ నేతల తరపు న్యాయవాదులు తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు అలా లేదని టీడీపీ న్యాయవాదులు వాదించారు. అన్నింటినీ పరిశీలించిన హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ తీర్పు చెప్పింది. 2021 అక్టోబరు 19న మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. అప్పట్లో వైసీపీ అధికారంలో ఉండటంతో పోలీసులు తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి చేతులు దులుపు కున్నారు. టీడీపీ అధికారంలోకి రావడంతో ఈ కేసుపై దృష్టి సారించారు. ఈ ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు క్రైం నెంబర్ 650/2021గా కేసు నమోదు చేశారు. ఐపీసీ 307 సెక్షన్‌తో పాటు మరికొన్ని సెక్షన్లు జోడిరచారు. ఐపీసీ 147,148, 452, 427, 323, 324, 506, 326, 307, 450, 380, రెడ్‌విత్ 109, 120బి, 149 తదితర సెక్షన్లతో కేసు నమోదైంది. ఈ క్రమంలో ఇప్పటివరకు మొత్తం 106 మందికి టీడీపీ కార్యాలయంపై దాడిలో ప్రమేయం ఉన్నట్లు పోలీసుల గుర్తించారు. 21 మందిని అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. మిగతా 85 మందికి మంగళగిరి రూరల్ పోలీసులు ఈ నెల 19 నుంచి నోటీసులు జారీ చేశారు. వీరిలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితోపాటు విజయవాడకు చెందిన వైసీపీ నేత దేవినేని అవినాశ్, మాజీ ఎంపీ నందిగం సురేశ్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, అరవ సత్యం వంటి ముఖ్య నేతలున్నారు. చంద్రబాబు నాయుడునివాసంపై దాడి ఘటనలో మాజీ మంత్రి జోగి రమేశ్ తదితరులున్నారు. నందిగం సురేష్‌ను అరెస్టుచేయగా, మిగతా నిందితులు పరారీలో ఉన్నారంటున్నారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్



అమెరికా, రష్యాలాంటి అగ్రదేశాల నుంచి బ్రూనైలాంటి అత్యంత చిన్నదేశాలను సయితం సందర్శించడం నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విదేశీ విధానం. ఎంత చిన్న దేశమైనా స్నేహహస్తం అందించడం, ఆయా దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యం పెంపు చేసుకోవడం ఆయన ప్రత్యేకత. గతంలో ఏ భారత ప్రధాని పర్యటించనన్ని దేశాలు, ఎవరూ సందర్శించని దేశాలలో నరేంద్ర మోదీ కాలు మోపారు. తూర్పు, ఆగ్నేయ ఆసియా దేశాలలో అత్యంత చిన్న దేశమైన బ్రూనైలో జరిపిన తాజా పర్యటనే అందుకు ఉదాహరణ. ఒక భారతీయ ప్రధాని ఆ దేశంలో ద్వైపాక్షిక పర్యటనను నిర్వహించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇలా ప్రధానమంత్రిగా గత పదేళ్లుగా మోదీ నమోదు చేసిన ఘనతలను స్మరించడమే చర్వితచర్వణమే అయినా....

# వికసిత్ భారత్ కృషీవలుడు

ఒకనాటి ఆకాశవాణి కార్యక్రమాలకు పునర్వైభవం తేవడంలో నరేంద్రమోదీ సుమారు దశాబ్దకాలంగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ (మనసులోని మాట) కార్యక్రమం దోహదపడిందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. దేశం వివిధ రంగాలలో సాధించిన, సాధిస్తున్న విజయాలపై దేశవిదేశీ ప్రజలతో తమ మనోభావాలను పంచుకునే ఈ కార్యక్రమానికి అక్టోబర్ 3, 2014న శ్రీకారం చుట్టారు. నాటి నుంచి తరువాతి రెండు సార్వత్రిక ఎన్నికల (2019, 2024) నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న కొద్ది నెలల మినహా ప్రతి నెల చివరి ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రసారమవుతోంది. ప్రజలతో ఏదో ఒక రూపంలో నిరంతరం సంప్రదింపులు జరిపి తమ మనసులోని భావాలను వ్యక్తీకరించేందుకు ఏర్పాటు చేసుకున్న వినూత్న కార్యక్రమంలో ఆ నెలలో చోటు చేసుకున్న ముఖ్యాంశాలు, సంఘటనలను, సమీప భవిష్యత్‌లో విశేష దినాలు, పండుగలు, దేశం, ప్రజలు వివిధ రంగాల్లో సాధించిన విజయాలపై తన మనోభావాలను విశ్లేషణాత్మకంగా పంచుకుంటారు. స్వయం సమృద్ధి, మహిళాభ్యున్నతి, క్రీడాంశాలు, దేశంలోని వివిధ ప్రాంతాలలో పంటల సాగు, వారసత్వ సంపద తదితర లెక్కకు మిక్కిలి అంశాలపై ప్రధాని ఈ కార్యక్రమంలో ప్రస్తావిస్తూంటారు. ఆయన హిందీ ప్రసంగం 23 జాతీయ భాషలు, 31 మాండలికాల్లోకి, ఆంగ్లం సహా 11 అంతర్జాతీయ భాషల్లో అనువదితమై ప్రసారమవుతోంది. ఈ కార్యక్రమం పట్ల 96 శాతం మందికి అవగాహన ఉందని ఐఐఎం రోహ్ తక్ నిర్వహించిన అధ్యయనం తెలిపింది. గత ఏడాది ఏప్రిల్‌లో వందవ సంచిక కార్యక్రమం ప్రపంచ వ్యాప్తంగా ప్రైవేట్, ఎఫ్ఎం చానళ్లు, కమ్యూనిటీ రేడియో సహా వెయ్యికి పైగా రేడియో కేంద్రాల ద్వారా ప్రసారం కావడం అపూర్వ సందర్భం.


‘దేశంలోని వివిధ ప్రాంతాలలోని విజ్ఞానవంతులు, సామాన్య సేవలు అందించిన వారి గురించి, వారి ఉన్నతి, విశిష్టతలను జాతికి వివరించే అదృష్టం, సామాన్యుడి విజయాలు మొదలు సంక్షేమ కార్యక్రమాల వరకు ముచ్చటించే అవకాశం మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా లభించింది. ఇది నన్ను ప్రజలకు మరింత చేరువ చేసింది. ప్రతినెలా ఈ కార్యక్రమం ద్వారా వేలాది సందేశాలు చదివాను. ప్రజల నుంచి అందిన సందేశాలు... పేదలకు వైద్యం అందించడం, మొక్కలు నాటడం, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు కృషి, హస్తకళల అభివృద్ధి లాంటి కార్యక్రమాలు నాలో స్ఫూర్తిని నింపాయి’ అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

ఎన్నికలు, గెలుపోటములు, సీట్ల సాధనలో హెచ్చుతగ్గులు రాజకీయాలలో ఒక భాగం. సాధించిన స్థానాలు పెరిగినా, తరిగిన ఒకేలా వ్యవహరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీకి దాదాపు అయిదు పదుల సీట్ల తగ్గినా, ఎన్నికల వ్యవస్థ, ప్రజాతీర్పు పట్ల అపార విశ్వాసం, గౌరవం ప్రకటించారు. అతి పెద్ద ప్రజాస్వామిక దేశ ఈ ఎన్నికలు ప్రపంచ దేశాలకు ఓ పెద్ద పాఠం అని అన్నారు. దేశ ప్రజలు మరోమారు ఎన్డీఏ పట్ల విశ్వాసం ప్రకటించారని, ఇది స్మరణీయ చారిత్రక సందర్భమని, మూడవ దఫా కూడా సంస్కరణోద్యమం రెట్టించిన ఉత్సాహంతో కొనసాగుతుందని విజయోత్సవ సభలో ఘంటా పథకంగా ప్రకటించారు. ‘పాలన అంటే కేవలం గెలిచిన సీట్లే కాదు.. 130 కోట్ల మందికి పైగా భారతీయుల సంక్షేమం’ అని జాతి సంక్షేమం పట్ల తమ అంకిత భావాన్ని ప్రకటించారు. కేంద్రంలో వరుసగా మూడవసారి అధికారపగ్గాలు చేపట్టడం ప్రథమ ప్రధాని జవాహర్ లాల్ నెహ్రూకే పరిమితమనుకున్న ఘనతను నరేంద్రమోదీ సమం చేశారు. ఒకే రాజకీయ పక్షం, ఒకే నేత సారథ్యంలో ముచ్చటగా మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు కావడం అరవై రెండేళ్ల తరువాత ఆవిష్కృతమైన అపురూప సన్నివేశం.

‘మోదీజీ నాయకత్వంలో ఎన్డీఏ ఐక్యంగా పోరాడి మూడవసారి విజేతగా నిలవడం పట్ల గర్విస్తున్నాం. ఆయనను మా నాయకుడిగా అంగీకరిస్తున్నాం’ అని కూటమి ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడం ఆయన పట్ల విశ్వసనీయతను చాటి చెబుతోంది. అలా అని మూడవసారి అధికారం చేపట్టినప్పటికీ ఆయన దృష్టి, పథం మారలేదు. సిద్ధాంతాలకు దూరం జరగలేదు. 2014 ప్రమాణస్వీకారంలో విజయోత్సాహం, 2019లో నిశ్చయం తొణికిసలాడగా, ఈ ఏడాది ప్రమాణ స్వీకారోత్సవంలో సమరోత్సాహం తొంగి చూసిందన్న రాజకీయ విశ్లేషకులు భావనను అక్షర సత్యంగా పరిగణించాలి.

మోదీ కేవలం రాజకీయవాదే కాదు. అంతకు మించి ఆధ్యాత్మికపరుడు, మన సంస్కృతి పరిరక్షకుడు అనేందుకు ఆయన ధ్యాన నియమాన్ని నిదర్శనంగా చెబుతారు. గత మూడు సార్వత్రిక ఎన్నిల పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే కొన్నాళ్లు ధ్యానముద్రలోకి వెళ్లారు. అందుకు ఆయన ఎంచుకున్న ప్రదేశాలు (2014-మధ్య భారత్‌లోని ప్రతాప్ గఢ్, 2019-కేదార్‌నాథ్, 2024- కన్యాకుమారిలోని వివేకానంద రాక్) చారిత్రక, ఆధ్యాత్మిక స్ఫూర్తిదాయకాలు కావడమే కారణం. ప్రతాప్‌గడ్ వద్ద 1659లో జరిగిన యుద్ధంలో హిందూ రాష్ట్ర భావనకు బీజం పడగా, ఆదిశంకరాచార్యులు, హిందూ పునరుద్ధరణకు చారిత్రాత్మక పోరాటాన్ని కేదార్‌నాథ్‌లో ప్రారంభించారు. భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునరుజ్జీవానికి చేపట్టవలసిన కార్యాచరణపై నరేంద్రదత్... అనంతరం కాలంలో స్వామి వివేకానంద ధ్యానం చేసి, మార్గాన్ని తెలుసుకున్నారన్నది చారిత్రక సత్యం. ఆ స్ఫూర్తితోనే నరంద్రమోదీ ‘వికసిత్ భారత్’ సాధన మార్గాన్వేషణకు ధ్యానం చేశారు. ‘మౌనం సర్వార్థ సాధనమ్’ అనే పంచతంత్ర సూక్తిని సాకారం చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా దేశాన్ని అంతర్జాతీయంగా విశిష్ట స్థాయిలో నిలుపుతున్న ‘పాలనా సారథి’ నరేంద్రమోదీకి ‘జాగృతి’ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతోంది.

-జాగృతి డెస్క్




# 40 శత్రు మిత్ర మార్గదర్శకులు

"ఒక మహాముని తపస్సిద్ధితో సాధించుకున్న అక్షయ పుణ్యాన్ని ఆ ఫలంగా వస్తుంటే అనుభవిద్దాం, స్వీకరిద్దాం అనే అత్యాశతోగాక, 'ఆ లోకాలన్నీ నేను సాధించుకొంటాను. నాకు నివాసయోగ్యమైన ప్రదేశమేది ఈ అరణ్యంలో సూచించండి! చాలు" అనే మహోదాత్త నిర్వికార పాత్ర శ్రీరాముడు. 'ఈ అరణ్యంలో మందాకినీ ప్రవాహానికి ఎదురుగా అంటే ఈ నా ఆశ్రమం నుంచీ పశ్చిమాభిముఖంగా వెళ్లు – అక్కడ సుతీక్ష్ణుడు అనే మహాతపస్వి ఉన్నాడు. ఆయన నీకు నివాసయోగ్యమైన ప్రదేశం సూచిస్తాడు" అని శరభంగుడు మార్గదర్శనంచేశాడు. 'నీవు మరీ కాస్సేపు ఉండు నాయనా రామా! పాము కుబుసాన్ని వదిలినట్లు నేను నా ఈ జీర్ణదేహాన్ని వదిలి, నీ సాన్నిధ్యంలోనే నా ఆర్జిత పుణ్య లోకా లకు వెళ్లిపోతాను !" అన్నాడు శరభంగ మహాముని.

సీతారామలక్ష్మణులు చూస్తుండగానే, ఆ మహాతపస్వి అగ్నిహోత్రాన్ని జ్వలింపచేసి అందులోకి చొచ్చుకుపోయాడు. తపోవహ్నితో, ఆ సరికే కాష్ఠంలా మారి ఉన్న ఆయన దేహం క్షణంలో దగ్ధమై దివ్య తేజఃపుంజం వంటి దివ్య కాంతులతో, నవయవ్వన రూపంతో, దివ్య రూపంతో ఆ మహర్షి ఆత్మ ఆ అగ్ని సంచయం నుంచి ఊర్ధ్వలోకాలకు వెళ్లటం, సీతారామ లక్ష్మణులు విప్పారిత నేత్రాలతో ప్రత్యక్షంగా చూశారు. తమ నిస్వార్థ తపస్సుతో, జితేంద్రియత్వం సాధించుకున్న శరభంగుని లాంటి తపోధనులు, అనాయాస మరణాన్ని ఎట్లా కరతలామలకం చేసుకుంటారో, మానవునిగా జన్మించిన శ్రీ మన్నారాయణుడైన శ్రీరాముని ఎలా గుర్తించి, చివరి క్షణాలలో ఆ మూర్తిపై ఎలా మనసు లగ్నం చేయగలరో ప్రత్యక్షంగా తెలిపాడు ఆదికవి శరభంగుని పాత్ర ద్వారా. శ్రీరాముడు తాపసాశ్రమ మండలంలోకి వెళ్లి, వారి దీవెన లందుకున్నాడు. వారందరూ కూడా శ్రీరామునీ, సీతనూ, లక్ష్మణునీ, బహువిధాల సమ్మానించారు. వారికి రాక్షసబాధ తొలగించటానికై శ్రీరాముడు, ఒక్కొక్క మహర్షి ఆశ్రమంలో రెండేసిసార్లు నివసిస్తూ, పది సంవత్సరాల కాలం గడిపివేశాడు. మరల సుతీక్ష్ణుడి ఆశ్రమానికి వచ్చి, అక్కడా కొంతకాలం ఉండి, ఆయన వద్ద శలవుతీసుకుని అగస్త్య ఆశ్రమానికి బయల్దేరి వెళ్లాడు.

మహాతపశ్శాలీ, వాతాపీ, ఇల్వలుడినే రాక్షసులను ఉపాయంతో తపశ్శక్తితో జీర్ణం చేసుకున్నవాడూ, వింధ్య పర్వత గర్వం అణచినవాడూ అయిన అగస్త్య మహాముని ఆశీర్వదించాడు. సీతారామలక్ష్మణుల కోరిక మేరకు, పవిత్ర గోదావరీ తీరాన గల 'పంచవటి' అనే రమణీయ ప్రదేశం వారికి శేషవనవాస జీవితానికి యోగ్యమైనదిగా సూచించి, అక్కడికి చేరదగిన దారి గురించి వివరంగా చెబుతాడు. శ్రీరాముడు కోరినదీ అదే. తండ్రి ఆజ్ఞ మేరకు పద్నాలుగు సంవత్సరాల వనవాస కాలంలో ఎక్కువ భాగం మున్యాశ్రమాలలో గడిచిపోయింది. ఈ చివరి సుమారు ఒకటిన్నర సంవత్సరాల కాలం తాను తన భార్య, తమ్ముడితో, తనదైన ఒక ఆశ్రమం నిర్మించుకుని ఏకాంతంగా, ఏకాగ్రంగా ఉండదలచానంటూ చెబుతాడు అగస్త్యమహామునికి. అగస్త్య మహాముని కూడా అందుకు సంతోషించి అందుకు అనువైన ప్రదేశం పంచవటిగా సూచించి, అక్కడ ఉంటూనే తాపసుల రక్షణ చేయవచ్చని సూచిస్తాడు. సీతారామలక్ష్మణులు పంచవటికి బయల్దేరారు.

పైన ఉదాహరించిన మునిశ్రేష్ఠులు (విరాధుడు, శరభంగుడు, సుతీక్ష్ణుడు, అగస్త్యుడు ఆశ్రయం ఇచ్చిన ముని పుంగవులు) అంతా – శ్రీరామునికి మార్గదర్శకులు. రావణ సంహారానికి ఆ పురుషోత్తముని అభిముఖంగా నడిపించిన వారు, ప్రేరేపించినవారు. ఈ కాలపు కొందరు పెడతోవ పట్టించే "గైడ్స్" లా గాక, ఓ మహత్తర ప్రణాళికకు తమవంతు సహకారం సంతోషంగా అందించినవారు. ప్రతి చిన్న పాత్రా ఆదికవి సృష్టిలో చిరంజీవత్వాన్ని పొందినవే!

**– పవని నిర్మల ప్రభావతి,జాగృతి 03.02.1986**

ఆధ్యాత్మికం




# 'కలి' ధర్మ శాస్త్రకారుడు పరాశర

వశిష్ఠముని మనువడు (శక్తి కుమారుడు) పరాశరుడు. తండ్రి నుంచి తపస్సు, అఖండమైన జ్ఞానం సంక్రమించాయి. తండ్రి నిర్వహించే హోమాది క్రతువులకు సంబంధించి వేదఘోషను ఆలకిస్తూనే ఉన్నాడు. ఎలాంటి లౌకిక వాసనలు లేకుండా దాదాపు పన్నెండేళ్ల పాటు గర్భంలోనే పెరిగాడు. నిత్యం లోకంలోని దోషాలు తనను అంటలేదు. ధర్మ నిర్ణయకర్త. ప్రధానంగా ఆయన రాసిన ఆచార, ప్రాయశ్చిత్త కాండలతో కూడిన 'పరాశర స్మృతి' కలియుగ ధర్మశాస్త్రంగా ప్రఖ్యాతి పొందింది. ఆయన ఈ కాలానికి అనుగుణమైన విషయాలు చెప్పాడు కనుక ఈ యుగానికి ఆయన ధర్మశాస్త్ర కర్తగా పేరొందాడు. కృత, త్రేత, ద్వాపర యుగాలలో వరుసగా– మనుధర్మశాస్త్రం, గౌతముడి ధర్మశాస్త్రం, శంఖులిఖితుల (స్మృతి) ధర్మం ప్రవర్తించాయి. కలిలో శంఖులిఖితులు ధర్మం పాటించగల శక్తి సామర్థ్యాలు లేనందున 'పరాశరస్మృతి' చెప్పారట. 'పరాశర సంహిత' అనే గ్రంథం అనేక విషయాలను తెలియ

40

# ఒక ద్వారక




లంకానగరం కూడా అయోధ్య, దాని పరిసర ప్రాంతాలంతటి సౌందర్యం, సంపద, నైసర్గిక స్వరూపం విమానయానం కలిగినదే! కుబేరుని అధీనంలో ఉన్నంతవరకూ లంకా నగరం దైవీ సంపదలతో నిండి ఉన్నది. కుబేరుని ఓడించి రావణుడు ఆ నగరాన్ని కైవసం చేసుకున్న తర్వాత లంకానగరం రాక్షసులకూ, రాక్షస గుణగణాలకు నిరంతర ఆవాసం అయిన తర్వాత దానిలో భౌతికమైన నైసర్గికమైన సంపద కుప్పతెప్పలుగా ఉందేగానీ, నైతికమైన, దైవికమైన సంపద మటుమాయమైపోయింది. ఒకానొక రాజునుబట్టి రాజ్యంలోని ప్రజల మనస్తత్వమూ, దానినిబట్టి దైవీసంపద ఉండటమూ, తరగి పోవటమూ జరుగుతుంటుంది. పోషణ వలన, మధిర, మగువ, పరదారాగమనం, సాధు హింస లాంటి రాక్షసత్వంతో లంకానగరం లాటి పటిష్టమైన నైసర్గిక, ప్రకృతి, సహజ సంపదలు, అష్టైశ్వర్యాలు సర్వం ఉన్న లంకానగరం సీతాపహరణం లాంటి మహాపాపంతో, శ్రీరామ నైతిక, దైవీశక్తుల ముందు నేలమట్టమైపోయింది.

కంసునిలాంటి పాలకుని నియంత చేతిలో మధురా నగరంలో దైవశక్తులు అణగారిపోయాయి. జరాసంధుని దండయాత్ర లతో మధురానగర ప్రాభవం కనుమరుగై సాక్షాత్తు దైవమే ద్వారకకు తరలివచ్చాడు. ఇక, ద్వారక సముద్ర మధ్య సగం వైకుంఠంగా భాసించింది. ఎందాక? శ్రీకృష్ణుడు కురుక్షేత్ర సంగ్రామంలో ముప్పాతిక వంతు భూ భారాన్ని అణచివేసే వరకు. ఆయన ఇక అవతార సమాప్తి చేసే సమయం వచ్చింది. సకల సంపదలకు ఆలవాలమైన ద్వారకలోని యదు వంశీయులు తామర తంపరగా పెరిగి శ్రీకృష్ణుని రక్షాపథంలో సుఖసంతోషాలతో జీవించసాగారు. పోతన మహాకవి ద్వారక నగరాన్ని మహాద్భుత అక్షర శిల్పాలలో వర్ణించారు.

క॥ శ్రీకరములు, జన హృదయ వశీకర
ములు, మందపవన శీర్ణ, మహాంభ
శ్శీకరములు, హంస విహంగాకర
ములు, నగరి కువలయాబ్జాక రముల్‌।

క॥ నవకుసుమామోద భరాజవనము,
రతి భిన్న దేహజస్వేదాంభో
లవనము; సమధిగతవనము, పవనము,
విహరించు బౌర భవనములందున్‌,

క॥ తిరుగరు పలుకర్థులకును, సురుగరు
ధనమిత్తు, రితర సుదతీమణులన్‌... అనే

పద్యాలు ద్వారక వైభవానికి మచ్చు తునకలు.

అపర స్వర్గం, వైకుంఠం అయిన ఈ జలదుర్గంలో శత్రుభయం, దారిద్ర్య భయం, అన్నపానీయ, ఆరోగ్య భయం కలలో కూడా తెలియనివ్వని శ్రీకృష్ణుని కరుణతో ఆనందంగా గడచిపోతోంది. అయితే, అది శ్రీకృష్ణుని గొప్ప తనం కంటే, తమ బలం అన్న 'అహం' ముందుకు వచ్చిన క్షణం నుంచి ద్వారక సముద్రంలో కొద్దికొద్దిగా లీనం కావడం మొదలు పెట్టింది. దైవం పట్ల, దైవశక్తులపట్ల అవిశ్వాసం, అవహేళన ప్రబలినవారి అహంకారం వారిలో వారికి వైరం కల్పించింది. శ్రీకృష్ణ నిర్యాణంతో ఆ అహంకారం పరాకాష్టకు జేరి ఆ వైరం పరస్పర బలప్రయోగంగా మారి వారిలో వారు యుద్ధాలు చేసుకుని మరణించారు. ద్వారక సముద్ర గర్భంలోకి చేరి ఒకనాటి చరిత్రకు సాక్షిభూతంగా నిలిచిపోయింది.

ఈనాడైనా, మరేనాడైనా ఏ యుగంలోనైనా కొన్ని నగరాలు, కొన్ని గ్రామాలు, కొన్ని పట్టణాలు, కొందరి గృహాలు పరిశీలించండి. పై చరిత్రను రుజువు చేస్తుంటాయి. పై సంఘటనలను పునరావృతం చేస్తుంటాయి.

ఎక్కడ దైవం, ధర్మం, ధర్మాచరణ పట్ల దీక్ష ఉంటుందో అదే వైకుంఠం, అదే ద్వారక, అదే బృందావనం, అదే కైలాసం, అదే అయోధ్య. అదే దేవలోకం, ఆ గుణాలను, ధర్మాలను ఆదరించి చూపే ఉన్నతుడైన మానవుడే మాధవుడు. రాముడు, ఈశ్వరుడు, అల్లా, క్రీస్తు అన్ని మతాల, క్షేత్రాల సారాంశం అదే. అవే నగరాలు, అవే క్షేత్రాలు, ఆ మానవులు స్వార్థాలకు, రాక్షసత్వాలకు, అహంకారానికి ఆలవాలమైనపుడు అవే లంకానగరాలు, అదే చరిత్రకు సాక్షులుగా మిగిలే శిథిలాలు అవుతాయి.

**– పవని నిర్మలాప్రభావతి, జాగృతి 02.01.1989**

---

చేస్తుంది. ఆయన గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడే తండ్రిని కల్మషపాదుడు అనే రాక్షసుడు భక్షించడంవల్ల పుట్టుతోనే రాక్షస వ్యతిరేకతను పెంచుకున్నాడు. తపస్సుచేసి శివుడి అనుగ్రహంతో స్వర్గంలోని తండ్రిని చూచి ఆశీస్సులుపొంది వచ్చి, రాక్షస సంహారం కోసం సత్రయాగం తలపెట్టాడు. పెద్ద సంఖ్యలో రాక్షసులు సమిధలు అవుతుండగా 'తాత వశిష్ఠుడు, బ్రహ్మపుత్రుడు పులస్త్యాది మునులు, 'జీవహింస కూడదు, ప్రతిజీవి జనన మరణాలు దైవలిఖితం. కోపాగ్నికి బలి చేయడం సరికాదు. మనిషి ఉపకార బుద్ధితో ఉండాలే కాని ఉపద్రవాలకు కారణం కాకూడదు' అని నచ్చచెప్పి ఆ ప్రక్రియను నిలిపి వేయించాడు. ఈ అగ్నిని ఇలా అసంపూర్ణంగా వదిలి వేయడం ప్రమాదకారకం కదా? అని ప్రశ్నించగా, 'దానిని హిమాలయాలలో వదలి రావలిసింది'గా మహర్షులు సూచించారు. తీర్థయాత్రలకు బయలు దేరిన పరాశరుడు యమునా నదివద్ద పడవ నడిపే మత్స్యగంధి(సత్యవతి)ని మోహించి, ఆమె కన్య త్వానికి ఎలాంటి దోషం రాకుండా ఉండేలా అనుగ్రహించాడు. ముని మహిమతో ఆమె యోజనగంధిగా మారి సద్యోగర్భం ద్వారా కుమారుడిని కలిగింది. ఆయనే వ్యాసమహర్షి. పరాశర మహర్షి పుణ్యఫలంతోనే పరమ భాగ వతుడు, గురువులకే గురువైన వ్యాసభగవానుడు ఉదయించాడని ఆధ్యాత్మికవేత్తల మాట. జన్మతః తాను ఎంత విజ్ఞానవంతుడు, ఉన్నతుడైనా తండ్రి కన్నా మిన్న కాదన్న భావనతో వ్యాసుడు ఇతర రుషులతో తండ్రిని కలసి కలియుగ ధర్మాలను అడిగి తెలుసుకున్నాడు.

అదే 'పరాశరస్మృతి'. ఆ గ్రంథం కలియుగ ధర్మశాస్త్రంగా ప్రఖ్యాతి పొందింది.

**– రామచంద్ర రామానుజ**

---

## వివేకానంద సూక్తిశతి

**Doing good to others is virtue; injuring others is sin. Strengh and manliness are virtue; weakness and cowardice are sin.**



భువిని ప్రేమ పంచ పుణ్యఫలం బందు
పాపమంటు ద్వేష భావమున్న
బలము పుణ్యమవని పాపము భీరుత
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్‌

కథ

# నేలి నీ

అద్దేపల్లి జ్యోతి

"అనలా, ఎన్నాళ్లు ఇలా ఒంటరిగా ఉంటావు? మెడిసిన్ అన్నావ్, అది అయ్యేదాకా, మాట్లాడవద్దు అన్నావ్, అది అయిపోయింది ఎమ్మెస్ కూడా అయిపోయింది, మరి ఇప్పుడేంటి నీ అభ్యంతరం? పోనీ నీ మనసులో ఏమన్నా ఉంటే చెప్పు. వాళ్లు ఎవరైనా మీ అమ్మ నాన్నని నేను ఒప్పిస్తాను" అంది అమ్మమ్మ భారతి మనవరాలికి నచ్చ చెబుతూ.

"ఊరుకో అమ్మమ్మ, ఏవన్నా ఉంటే నేను చెప్పనా? మా అమ్మానాన్నలను ఒప్పించుకునే ధైర్యం నాకుంది, నీ సిఫార్సులు ఏమి అక్కర్లేదు" అంది అమ్మమ్మ బుగ్గలు పుణుకుతూ.

"అందానికి అందం, ఐశ్వర్యం, చదువు, అన్నీ ఉన్నాయి, మరి ఎందుకే ఇంత ఆలస్యం, నీకు నచ్చిన వాడిని అన్నా చెప్పు, లేదా మీ వాళ్లు చెప్పిన సంబంధం అన్నా చేసుకో. ఏ వయసుకు ఆ ముచ్చట అన్నారు. చదువుకున్న దానివి, తెలివైన దానివి. నీకు ఇంతకన్నా విడమర్చి చెప్పక్కర్లేదు అనుకుంటా. ఏ నిర్ణయం అయినా త్వరగా తీసుకో. నీ పెళ్లి చూడాలని నా కోరిక. నీకోసం కాకపోయినా మా కోసమైనా పెళ్లి చేసుకోవే" అంది మనవరాలిని ముద్దు చేస్తూ.

"నేనూ, అదే ఆలోచనలో ఉన్నాను, అమ్మమ్మా. అది ఒక రూపం వచ్చాక నీకే ముందు చెప్తాను నిజం" అంది నిజాయితీగా.

"ఆ మంచి రోజు కోసం ఎదురు చూస్తూ ఉంటాను" అంది అమ్మమ్మ.

"నేను కూడా అదే ఎదురుచూస్తున్నాను అమ్మమ్మా" అంది.

"నువ్వు ఎదురు చూడటం ఏంటే..బంగారు తల్లివి. నువ్వు ఊ...అనాలి గాని, పంచకల్యాణి గుర్రం మీద వచ్చి తీసుకెళ్లి పోడూ రాకుమారుడు" అంది నవ్వుతూ.

"ఏం చేస్తాం? వాడొక బుద్ధూ, వాడికి ఇన్ డైరెక్ట్‌గా ఎన్నిసార్లు చెప్పినా? అర్థం కాలేదు, డాక్టర్స్ డాక్టర్స్‌నే చేసుకుంటే బాగుంటుంది అనేవాడు. నా మనసు అర్థమయ్యే అంటున్నాడో! అర్థం కాక అంటున్నాడో! నాకు అర్థం అయ్యేది కాదు. వాడికీలోపు ఉద్యోగం వచ్చి దూరంగా వెళ్లిపోయాడు. నేను ఎమ్మెస్‌లో పడి పట్టించుకోలేదు. ఈలోపు అతని పెళ్లి కార్డు నన్ను చాలా బాధ పెట్టింది. నాది నిజమైన ప్రేమ. అతనికి నా మీద ప్రేమ లేదు. నిజమైన ప్రేమ త్యాగాన్ని కోరుతుంది అనుకుని నా వృత్తినే దైవంగా భావిస్తూ అందులోనే లీనమై ఉండి పోయాను...అనుకుంది మనసులో.

ఆలోచనలో పడిపోయిన మనవరాలిని గమనిస్తూ బంగారుతల్లికి మంచి అబ్బాయి భర్తగా రావాలి అనుకుని మనసులోనే దేవుని ప్రార్థించింది.

"పక్కింటి సుధ మనవరాలి పుట్టిన రోజని పిలిచింది. నువ్వు వస్తున్నావ్ అని చెప్పాను. నిన్ను కూడా తీసుకురమ్మంది" అంది అమ్మమ్మ.

"నీ ఫ్రెండ్ రిషి కూడా వస్తాడని చెప్పమంది" అంది.

"అవునా? అంది" ఉత్సాహంగా .

మీ ఇద్దరి స్నేహం చూసి నేను మీది ప్రేమ అనుకున్నాను, కానీ నేను అపోహ పడ్డాను అనుకున్నాను. వాడి శుభలేఖ చూసి అనుకుంది మనసులో భారతి.

* * *

పుట్టినరోజు కేక్ కటింగ్ హడావిడి అయ్యాక రిషి అనల హాల్లో వెనక్కి వెళ్లి కూర్చున్నారు

"నీ ఎంఎస్ అయిపోయిందని తెలిసింది కంగ్రాట్స్" అన్నాడు.

"నీ పెళ్లి అయింది అని తెలిసింది నీకు కూడా కంగ్రాట్స్" అంది.

"ఆ అయింది, విడాకులు కూడా అయింది" అన్నాడు.

"ఏంటి? అంటున్నావ్, పిచ్చి మాటలు మాట్లాడకు" అంది కోపంగా.

"నిజమే! తన ఆలోచనా విధానం వేరు, నా ఆలోచనా విధానం వేరు. పెద్ద వాళ్ల కోసం చేసుకున్నాను కానీ, తనకి నా ఆలోచనల మీద గౌరవం లేదు. నీకు తెలుసు కదా! నాకు హోటల్ మేనేజ్మెంట్ అంటే ఇష్టమని. భవిష్యత్తులో హోటల్ పెడతాను అని చెప్పేవాడిని కదా! నేను ఉద్యోగం మానేసి హోటల్ పెడతాను అంటే తను ఒప్పుకోలేదు. నా జీవిత ధ్యేయం అన్నా కూడా తను అర్థం చేసుకోలేదు. తన కోసం నా జీవితాశయాన్ని వదులుకోలేకపోయాను, ఉద్యోగం కన్నా ముందే హోటల్ పెడదామంటే...నాన్న ఒప్పుకోలేదు. 'నువ్వు సంపాదించుకొని నీ డబ్బుతో హోటల్ పెట్టుకుంటావో.. ఇంకేం పెట్టుకుంటావో" అన్నారు. అక్కడికీ పెళ్లి ముందు తనతో చెప్పాను 'ఉద్యోగం చేస్తున్నాను..కొంచెం సంపాదించుకున్నాక హోటల్ పెట్టుకుంటాను' అని. తనంత సీరియస్‌గా తీసుకో లేదు. నేను ఉద్యోగం మానేసి హోటల్ పెట్టుకుంటాను అన్న రోజు చాలా గొడవ చేసింది. నా ఆలోచనలకు నా మాటలకు విలువ లేని వాళ్లతో ఏంటి? అనుకున్నాను. కానీ సరి పెట్టుకున్నాను కానీ తను 'హోటల్ అంటూ దానికోసమే తిరుగుతున్నావ్ రాత్రి పగలు' అని గొడవ చేసి విడాకులు ఇచ్చేదాకా తీసుకొచ్చింది. ఇంక అమ్మ నాన్న కూడా విసిగి పోయారు. 'నీకు భార్య కావాలో, హోటల్ కావాలో తేల్చుకో' అన్నారు. పెళ్లికి ముందే చెప్పాను..తనే నన్ను అర్థం చేసుకోలేదు అందుకే విడాకులు తీసుకున్నాం" అన్నాడు.

"ఇంత జరిగితే, నాకు తెలియలేదు" అంది.



"నువ్వు చదువులో ఉన్నావని నీకు మీ అమ్మమ్మ చెప్పలేదు అనుకుంటా, అయినా.. ఇదేమైనా శుభవార్తా? అందరికీ చెప్పుకోవడానికి. మా అమ్మ కూడా చెప్పి ఉండదు. అయినా..నువ్వు తెలివైన దానివి. అందుకే పెళ్లి చేసుకోలేదు" అన్నాడు. అందుకే నిన్ను డాక్టర్నే చేసుకో అని ముందే సలహా ఇచ్చాను," అన్నాడు నవ్వుతూ.

"గొప్ప సలహా ఇచ్చావులే, ఇంతకీ నీ హోటల్ ఎలా ఉంది?" అంది.

"బాగుంది, రెండో బ్రాంచ్ కూడా మొదలు పెట్టాను" అన్నాడు నవ్వుతూ.

"నీ ప్రాక్టీస్ ఎలా ఉంది?" అన్నాడు.

''నేనేం సొంతంగా ప్రాక్టీస్ పెట్టలేదు, హాస్పిటల్‌లో చేస్తున్నాను, టెన్ టు ఫైవ్ మాత్రమే, తర్వాత హాయిగా నా సంగీతం, పాటలు, నా జీవితం" అంది నవ్వుతూ.

"అబ్బా వెరీగుడ్, నిన్ను చూస్తే నాకు అసూయగా ఉంది, నీకు ఎంత క్లారిటీ" అన్నాడు.

"అందుకే నిన్ను బుద్ధూ, అనేది" అంది కిలకిలా నవ్వుతూ.

''అలా అంటే నాకు కోపం వస్తుందని తెలుసుగా? ఎందుకలా అంటున్నావ్" అని చెయ్యెత్తి కొట్టబోయాడు.

అతనికి అందకుండా పరిగెత్తింది "బుద్ధూ బుద్ధూ" అంటూ అమ్మమ్మ వెనక్కి వెళ్లి దాక్కుంది.


"ఏమిట్రా ?అల్లరి మీరు ఇంకా చిన్నపిల్ల లనుకుంటున్నారా?" అంది ఇద్దరి మధ్య చేతులు అడ్డుపెట్టి.

"బామ్మా! చూడు..నన్ను బుద్దు, బుద్దు" అంటూ ఏడిపిస్తోంది," అన్నాడు చిన్నపిల్లడిలా బుంగమూతి పెట్టి.

''అమ్మమ్మా చూసావా? చిన్న పిల్లాడిలా బుంగమూతి ఎలా పెట్టాడో? మరి బుద్దూ అనక ఏమంటారు?"అంది పక పకా నవ్వుతూ.

"మీ ఇద్దరికీ, వయసు పెరిగింది కానీ, అల్లరి తగ్గలేదు రా, చిన్నప్పుడు సెలవులకి కలిసినప్పుడు ఇలాగే వాదులాడుకునేవారు, ఇంతలోనే కలిసి పోయే వారు" అంది భారతి నవ్వుతూ.

వారిద్దరి నవ్వులు అల్లరి చూసి భారతికి ఆనాటి తన ఊహ నిజమే అనిపిం చింది. రిషి పేరు చెప్పగానే మనవరాలి కళ్లలో మెరుపులు. రిషి కూడా ఆమెతో ఆనందంగా మాట్లాడడం..సుధ చెప్పిన రిషి విడాకుల విషయం. పిచ్చి పిల్లలు వీళ్లకు ఏం కావాలో? వీళ్లకే తెలియదు. కెరీరు, భవిష్యత్తు అనుకుంటూ జీవితంలో ముఖ్యమైన జీవిత భాగస్వామిని ఎన్నుకోవడంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. అందుకే మనస్పర్థలు, విడాకులు అధికమై పోయాయి. నేటి నిజాన్ని తెలుసుకోలేక పోతున్నారు. అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ విషయాన్ని కూతురికి, సుధకి చెప్పి ఈ శ్రావణంలో మూడు ముళ్లు వేయించాలి వీళ్లిద్దరికీ అనుకుంది తృప్తిగా



భారతి.

"బంగారు తల్లి రిషి అంటే నీకు ఇష్టమేగా, మీ అమ్మతో చెప్పాను రమ్మని, పెళ్లి విషయం సుధతో మాట్లాడడానికి" అంది భారతి మనవరాలి తలనిమురుతూ

"అమ్మమ్మ జీనియస్..చెప్పకుండానే అన్నీ అర్థం చేసుకుంటుంది. మా బుద్ధూకే అర్థం కాదు. అందుకే అమ్మమ్మా ఐ లవ్ యూ" అంది అమ్మమ్మ బుగ్గమీద ముద్దు పెడుతూ.

"ఆ,ఆ,... దాచుకో, రిషి కోసం".. అంది భారతి నవ్వుతూ.

"అమ్మాయ్. శుభవార్త నీ కూతురు పెళ్లికి ఒప్పుకుంది" అంది భారతి ఫోన్లో కూతురుతో మాట్లాడుతూ.

"అవునా అమ్మా. ఎంత మంచి వార్త చెప్పావు. రెండు రోజులు సెలవులు వచ్చాయి అనగానే నీ దగ్గరికి పంపాను. మాకు ఎలాగూ చెప్పటం లేదు, నీకన్నా చెప్తుందని..నా ప్రయత్నం ఫలించింది," అంది ఆనందంగా రవళి అని, "ఇంతకీ అబ్బాయి ఎవరు? ఎలా ఒప్పించావ్," అంది ఆత్రంగా.

"అన్నీ ఫోన్‌లోనే చెప్పేయమంటావా? నువ్వు అల్లుడు బయలుదేరండి, మన పక్కింటి సుధ కొడుకు రిషి. వాళ్లిద్దరి స్నేహాన్ని చూసి అప్పుడే అనుకున్నాను, అన్నీ మన మంచికే ఇప్పుడైనా మించిపోయింది ఏం లేదు..రండి. వాళ్లతో

> "పిచ్చి రిషి. నువ్వంటే నాకెప్పుడూ ఇష్టమే..నువ్వే నా ప్రేమను గుర్తించలేదు, నీకు పెళ్లి అయ్యి విడాకులైనా నాకు అభ్యంతరం లేదు. నువ్వు బుద్ధూ అని తెలిసి నా ప్రేమ నీకు డైరెక్ట్‌గా ముందే వివరంగా చెప్పాల్సింది. నా ప్రేమ స్వచ్ఛమైనది అందుకే నువ్వు నాకు దక్కావు" అంది అతని చేయి తన బుగ్గకి చేర్చుకుని తన్మయంగా.



మాట్లాడి పెళ్లి ముహూర్తం పెట్టుకుందాం" అంది సంతోషంగా భారతి.

"అనలా, నిజంగా చెప్పు. ఇప్పటికీ నీకు నామీద అంతే ప్రేమ ఉందా? నేను పెళ్లయిన వాడిని విడాకులు తీసుకున్న వాడిని, నీకు మొదటిసారి పెళ్లి అంటూ".. ఆగాడు.

"పిచ్చి రిషి. నువ్వంటే నాకెప్పుడూ ఇష్టమే..నువ్వే నా ప్రేమను గుర్తించలేదు, నీకు పెళ్లి అయ్యి విడాకులైనా నాకు అభ్యంతరం లేదు.నువ్వు బుద్ధూ అని తెలిసి నా ప్రేమ నీకు డైరెక్ట్‌గా ముందే వివరంగా చెప్పాల్సింది. నా ప్రేమ స్వచ్ఛమైనది అందుకే నువ్వు నాకు దక్కావు" అంది అతని చేయి తన బుగ్గకి చేర్చుకుని తన్మయంగా.

"నువ్వు డాక్టర్‌వి, తెలివైన దానివి, అందగత్తెవి, పైగా కోటేశ్వరురాలివి. నువ్వు కో అంటే కొండ మీద కోతిని తీసుకొస్తారు మీ నాన్న. మరి ఈ రిషే కావాలని ఎందుకు అనుకున్నావ్?" అన్నాడు.

"కొన్నిటికి కారణాలు ఉండవు. ప్రేమకి అసలు ఉండవు. నువ్వు నాకు నచ్చావ్ అంతే. నీకు పెళ్లి అని తెలిసినప్పుడు చాలా బాధపడ్డాను. నా ప్రేమలో నిజాయతీ లేదా? అని అనుమానపడ్డాను. ఈ జన్మకి ఇంతే...ఈ జీవితాన్ని వైద్యానికే అంకితం అనుకున్నా! దేవుడు నా ప్రేమను గెలిపించాడు. ఇంక నువ్వేమి అడ్డుచెప్పకు. గతం గురించి మర్చిపోదాం. అందమైన భవిష్యత్తును మరింత అందంగా, అద్భుతంగా తీర్చిదిద్దుకుందాం. ఇంకేమైనా డౌట్స్ ఉన్నాయా? బుద్ధూ" అంది చిలిపిగా నవ్వుతూ.

"డాక్టర్ గారు ఇంత వివరంగా చెప్పాక ఇంకేం డౌట్లు వస్తాయండీ, పదండి ముందుకు..రుచికరమైన విందుకు" అన్నాడు నాటక ఫక్కీలో

అతను అన్న విధానానికి కిలకిలా నవ్వింది అనల. ★






# భారత్ మెడలో

**'జిందగీ కే సాత్ భీ-జిందగీ కే బాద్ భీ'-ఎల్ఐసీ మీ వెంటే! అని తిరుగులేని భరోసా ఇచ్చే భారతీయ జీవిత బీమా సంస్థ ఇటీవలే సెప్టెంబరు 1, 2024న 68వ పుట్టినరోజు జరుపుకుంది. జీవిత బీమా ప్రయోజనం, ముఖ్య ఉద్దేశాలని గ్రామ గ్రామానికి చేర్చాలని తన మూల లక్ష్యాన్ని అందుకోవడంలోనూ, అలాగే టెక్నాలజీని అందుకుంటూ పోటీ ప్రపంచంలో ముందుకు దూసుకు వెళ్లడంలోనూ తనదైన ముద్ర వేసుకొని సంతృప్తికరమైన ప్రయాణం సాగిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా వజ్ర సంకల్పంతో ముందుకు దూసుకెళుతున్న ఈ ప్రీమియర్ సంస్థను అభినందిస్తూ వారి మనోగతం పలుమార్లు సభలలోనూ పార్ల మెంటు వేదికగానూ వ్యక్తీకరించడం హర్షణీయం, గమనార్హం!**

ఈ సంవత్సరం-బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 2024 అనే సంస్థ ఎల్ఐసీని వరల్డ్ నంబర్ వన్ బ్రాండ్‌గా ప్రకటించింది. గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమాకి సంబంధించిన సంస్థలలో ప్రపంచంలో ఎల్ఐసీని నాలుగవ అతి పెద్ద సంస్థగా ధ్రువీకరించింది.

ది గ్లోబల్ 500 బి 2024 ప్రచురించిన స్ట్రాంగ్ 25 బ్రాండ్స్ ఆఫ్ 2024లో ఇరవై మూడవదిగా నిలిచింది. రియల్ 500 బిజినెస్ లీడర్స్ లిస్ట్‌లో మూడవ ర్యాంకు సాధించిన ఏకైక భారతీయ బీమా సంస్థ ఎల్ఐసీయే! ఫిన్నోవిటీ కాంక్లేవ్ అవార్డుని జీవన ఉత్సవ్ పథకం కైవసం చేసుకుంది.

ఇన్ని అవార్డులు సాధించిన ఎల్ఐసీ గత సంవత్సరం సాధించిన విజయాలు, తను అందిస్తున్న సేవల వివరాల లోకి వెళ్దాం.

ఎల్ఐసీ 2023-24 సంవత్సరంలో రెండు కోట్ల నాలుగు లక్షల జీవితాలకు బీమా కల్పించింది. 2,22,522 కోట్లు నూతన వ్యాపారం ద్వారా మొదటి సంవత్సరం ప్రీమియంగా సాధించి రికార్డు నెలకొల్పింది. బీమా వ్యాపారం ప్రైవేటైజేషన్ అయ్యి రెండు దశాబ్దాలు దాటినా - పాలసీలు చేయించడంలో అత్యధికంగా 69.91% మార్కెట్ షేర్ కలిగి ప్రథమస్థానంలో

ఉంది. అలాగే మొదటి ప్రీమియం సాధనలో 58.87% రికార్డు నెలకొల్పింది. ఇక పెన్షన్ అండ్ గ్రూప్ స్కీమ్స్ విభాగంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన క్రింద 2,89,15,408 మందికి బీమా కల్పించింది. ఎల్ఐసి గ్రూపు పెన్షన్ స్కీముల క్రింద 1, 81,216 స్కీములలో 8,48,04,080 జీవితాలకు బీమా వసతి ఏర్పాటు చేసినది. గత సంవత్సరం ఈ విభాగంలో 72.30% మార్కెట్ షేర్ కలిగి ఉంది. ఎల్ఐసీ లైఫ్ ఫండ్ 44,32,416 కోట్లు కాగా, మొత్తం ఆసెట్స్ వేల్యూ 52,85,503 కోట్లకి చేరుకున్నది.

కాల పరిమితి పూర్తి అయిన పాలసీలలో 93.48% చెల్లించింది. అలాగే డెత్ క్లెయిమ్‌ల విభాగంలో 98.35% చెల్లింపులు జరిపింది. మొత్తం

# మణిహారం!

రెండు కోట్ల 21 లక్షల పాలసీలకు గాను - 230000272 కోట్లు సొమ్ము చెల్లించింది.

మే 17, 2022 నాడు జీవిత బీమా సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజిలో లిస్ట్ అయింది. దీనిని మన దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా అభివర్ణించవచ్చు. అదీ రెండేళ్ల కఠినమైన కొవిడ్ కష్టకాలం నుంచి, అలాగే రష్యా ఉక్రెయిన్ యుద్ధ వాతావరణం కారణంగా అతలాకుతలమైన ప్రపంచ పరిస్థితుల మధ్య నిలదిక్కుకొని ప్రగతి వైపు పయనించగలగడం ఎల్ఐసీ సామర్థ్యానికి దర్పణం.

ప్రస్తుతం ఎల్ఐసీ 8 జోనల్ ఆఫీసులు, 113 డివిజన్లు, 20048 బ్రాంచీలు, 78 గ్రూప్ స్కీమ్స్ విభాగాలు, 1584 సాటిలైట్ ఆఫీసులు 98, 661 మంది ఉద్యోగులు 14.14 లక్షల ఏజెంట్లు కలిగి ప్రపంచపు నంబర్ వన్ బ్రాండ్‌గా తన జెండా ఎగురవేస్తూ ఉన్నది. ప్రజలలోని అన్ని వర్గాల వారికి అనువైన వ్యక్తిగత, హోల్ లైఫ్, టర్మ్ పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీలు, యూనిట్ లింక్డ్ పాలసీలు అందిస్తోంది. గత సంవత్సరం విడుదల చేసిన నూతన పాలసీలలో జీవన ఉత్సవ్, అమృత బాల్, ఎల్ఐసి ఇండెక్స్ ప్లస్, జీవనధార 2, ధనవృద్ధి మంచి ఆదరణ పొందాయి. అప్రతిహతంగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే విధానంలో భాగంగా జీవన సమ్రాట్ అనే పథకం ద్వారా తమ ఏజెంట్ల శక్తిసామర్థ్యాలని అభివృద్ధి చేసే భవిష్యత్ కార్యక్రమం చేపట్టింది. జీవిత బీమా సంస్థ డిజిటల్ యుగంలో పాలసీదారులకు ఎల్ఐసీ డీజీ అనే ఆప్ ద్వారా మరింత చేరువయ్యింది. 9.57 కోట్ల మంది ఎల్ఐసీ వెబ్సైట్ కేవలం గత సంవత్సర కాలంలో క్లిక్ చేసి చూశారు.

ప్రజలకు జీవిత బీమా బాగా చేరువ కావడానికి 18 రకాల పథకాలను ఆన్ లైన్ లోనూ విక్రయిస్తోంది. పాలసీదారుల సేవా విభాగంలోనూ, ఆన్ లైన్‌లో ప్రీమియంలు స్వీకరించడం, అడ్వాన్స్ ప్రీమియమ్‌లు లోను, వడ్డీ లోన్ రీపేమెంట్, అడ్రస్ మార్పు లాంటి వసతులు కల్పిస్తోంది. ఇంత పెద్ద సంస్థ తమ పాలసీదారుల వివరాలన్నిటిని డిజిటలీ కరణను చేయడం ఒక పెద్ద కార్యక్రమం. మొత్తం మీద 100కోట్ల పాలసీల డిజిటలీకరణ ఒక ఘనమైన ప్రాజెక్టుగా అభివర్ణించవచ్చు. 24 గంటలూ పనిచేసే కాల్ సెంటర్ ముంబయిలో నెలకొల్పి-022 68276827కి కాల్ చేయడం ద్వారా ఎనిమిది భారతీయ భాషలలో సేవలు అందించగలగడం గమనార్హం. అత్యంత ప్రాచుర్య మైన వాట్సాప్ నంబర్ 89 76 8 6 2 0 9 0 ద్వారా సేవలను విస్తృత పరచడం గమనించగలరు. తమ సేవల విస్తృతి కోసం 74 కస్టమర్ జోన్‌లను ఏర్పరచి పాలసీ దారులకు వలసిన అన్ని సేవలను ఒకే చోట ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు అందిస్తోంది.


సేవా లోపం కలిగిందని భావించినప్పుడు పాలసీదారులు తమ ఇబ్బందులను కస్టమర్ గ్రీవెన్స్ సెల్ ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రతి కార్యాలయంలోనూ ఫిర్యాదు నమోదు చేసే అవకాశం కల్పించింది. అలాగే ఈమెయిల్ ద్వారా, ఎల్ఐసీ ఇండియా డాట్ ఇన్ పోర్టల్ ద్వారా కూడా తమకు కలిగిన ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా ఎక్కడికక్కడ ఏర్పాటుచేసింది. గత సంవత్సరంలో అలా నమోదు అయిన సమస్యలలో 98.6% కేసులను కేవలం 15 రోజుల వ్యవధిలో పరిష్కరించింది. ఎల్ఐసీ ఆన్యూటీలు పింఛను అందుకునే పాలసీదారులు లైఫ్ సర్టిఫికేట్ ని ఎల్ఐసీ డిజియాప్ ద్వారా ఇంటి నుంచే సమర్పించే సదవకాశం కలిగించింది. ఎల్ఐసీ డీజీ ఆప్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. స్వదేశంలోనే కాక బహరీన్,కతార్, కువైట్, యూఏఈ, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, సింగపూర్‌లలో కూడా తమ శాఖలు ఏర్పరిచి తన వ్యాపార అభివృద్ధి కొనసాగిస్తోంది.

గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసి తద్వారా స్వచ్ఛభారత్ అభియాన్, క్లీన్ గంగా అభియాన్ ద్వారా బడులలో మరుగుదొడ్ల ఏర్పాటు చేయడం, స్వచ్ఛతను కాపాడడం, చిన్న పిల్లల్లో తలెత్తే క్యాన్సర్, గుండె శస్త్ర చికిత్సలు, చెవిలో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేయించడంలో సహకరిస్తూ - సామాజిక బాధ్యత వహిస్తూ తన పాత్ర గణనీయంగా నిర్వహిస్తోంది. అలాగే పిల్లల చదువుల నిమిత్తం ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ ద్వారా ఇంజినీరింగ్, వైద్య విద్య, ఒకేషనల్ కోర్సులకు సహాయాన్ని అందిస్తోంది.

గణనీయమైన అభివృద్ధి సాధిస్తూ.. జీవిత బీమారంగంలో ప్రపంచంలో ప్రథమస్థానంలో నిలిచి మన్ననలు అందుకుంటున్న భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ప్రగతిలో ఒక మణిహారం అంటే అతిశయోక్తి కాదు.



**బీవీఎస్ ప్రసాద్**
**విశ్రాంత డివిజనల్ మేనేజర్**
**8309229265**





**హైడ్రా.. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న స్వయం ప్రతిపత్తి సంస్థ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ కార్యాచరణలో మొదటి నుంచీ ప్రశంసలు, విమర్శలు, వివాదాలు, ఆరోపణలతో సాగుతోంది.**

# హైడ్రా దారి తప్పుతోందా?

తొలినాళ్లలో దాదాపు మెజార్టీ వర్గాల నుంచి ప్రశంసలు అందుకున్న హైడ్రా.. క్రమక్రమంగా విమర్శల పాలవుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. అసలు హైడ్రా అనేది ఒకటుందని, చెరువులకు సంబంధించిన భూములను కాపాడబోతోందని ముందుగా పెద్దగా ప్రచారం లేకుండానే నేరుగా కార్యాచరణలోకి దిగింది. తొలుత హైదరాబాద్ నగర శివారులో బెంబేలెత్తించింది. నేరుగా బుల్డోజర్లను వెంట తీసుకెళ్లి కూల్చేసిన తర్వాతే మాట్లాడటం ప్రారంభించింది. దీంతో, అక్రమార్కులు, కబ్జాదారుల గుండెల్లో గుబులు మొదలయ్యింది. దీంతో, సామాన్యులు, జనాలు, మెజార్టీ వర్గాల నుంచి ప్రశంసలు వచ్చాయి. చెరువులకు చెందిన ఫుల్ ట్యాంక్ లెవెల్స్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్లలో ఉన్న కట్టడాలను కూల్చేయడం, ప్రధానంగా నగర శివారులోని బడా నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధుల భారీ కట్టడాలు, ఫామ్‌హౌజ్‌లపైనే దృష్టిపెట్టడం కూడా దీనికి కారణం. ఎప్పుడు ఎటువైపు నుంచి హైడ్రా బుల్డోజర్లు వస్తాయో, తమ నిర్మాణాలు ఎన్నాళ్లు సేఫ్‌గా ఉంటాయో, ఏ తెల్లవారు జామున నేలమట్ట మవుతాయో కూడా అర్థం కాని పరిస్థితుల్లో చెరువుల చెంతన భారీ నిర్మాణాలు చేపట్టిన వాళ్లను భయం వెంటాడుతోంది. అనుకున్నట్లుగానే.. వారాంతపు సెలవులు వస్తే చాలు.. హైడ్రా బుల్డోజర్లు ఒక్కసారిగా హడావిడి మొదలుపెడుతున్నాయి. టార్గెట్ చేసిన ప్రాంతాల్లోకి వెళ్లి నేరుగా కూల్చివేతలు మొదలు చేపడుతున్నాయి. అందరూ తేరుకునే లోగానే, తెల్లవారే లోగానే అంతా పూర్తయిపోతోంది. నిర్మాణాలు నేలమట్టమై పోతున్నాయి. దీనికోసం హైడ్రా టీమ్ అత్యంత పకడ్బందీ వ్యూహాలను ముందుగానే సిద్ధం చేసుకుంటోంది. ఏ ప్రాంతంలో కూల్చివేతలకు ఎన్ని బుల్డోజర్లు అవసరం? అక్కడ నిర్మాణాలు నేలమట్టం చేసేందుకు సిబ్బంది ఎంతమంది అవసరం? అన్న విషయాల్లో పక్కాగా వ్యవహరిస్తోంది. అంతేకాదు.. తెల్లవారు జామున హైడ్రా బుల్డోజర్లు, సిబ్బంది ఎటువైపు ముందుకు సాగాలో, ఏ ప్రాంతంలో నిర్మాణాలు కూల్చేయాలో ఆ క్షణం దాకా తెలియనీయడం లేదు. సంబంధిత ప్రాంతానికి వచ్చేదాకా సిబ్బందికి, బుల్డోజర్లకు కూడా తెలియడం లేదు. ఇలా.. హైడ్రా మాటలు తప్ప చేతలకే ప్రాధాన్యం ఇవ్వడంతో నిజంగానే నలుగురి నోళ్లలో నానేలా చర్చనీయాంశమవుతోంది.



**దటీజ్ రేవంత్**

తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ అంటేనే సముద్రం. మహామహుల కలయిక. కురువృద్ధుల గ్రూప్. హస్తినలోని అధిష్టానంతో సత్సంబంధాలు కలిగిన వాళ్ల పార్టీ. ఈ లెక్కన చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని ఓ మోస్తరు నాయకుల్లో అత్యంత జూనియర్ రేవంత్‌రెడ్డి. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం వెనుక.. సీనియర్లు, అంతకుముందే ఉన్న నాయకుల పాత్ర ఎంత ఉందో.. రేవంత్‌రెడ్డి ఒక్కరి పాత్రే అంత ఉందని చెప్పుకోవచ్చు. అందుకే ఢిల్లీ పెద్దలు రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారు. ఇక, గడిచిన పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీని ఒంటిచేత్తో నడిపించిన కె.చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎలా నడిపించారో, ఎంత నియంతృత్వంగా దూసుకెళ్లారో రేవంత్‌రెడ్డి స్వయంగా చూశారు. అంతేకాదు.. కేసీఆర్ ఆటలో రేవంత్‌రెడ్డి పావుగా మారి బాధితుడిగా కూడా మారారు. అందుకే అతిచిన్న వయసులోనే, తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి సీఎం పీఠం అధిష్టించారు రేవంత్‌రెడ్డి. అది కూడా కాంగ్రెస్‌పార్టీలో. అయితే, ఆ విషయం పూర్తిగా రేవంత్‌రెడ్డికి తెలుసు. అందుకే రేవంత్‌రెడ్డి కొన్ని అంశాల్లో దూకుడుగా ముందుకెళ్తున్నారు. ఎవరినీ లెక్కచేయడం లేదు. అందరినీ తన వాక్చాతుర్యం, తన నడవడికతో కట్టి పడేస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌పార్టీలోని మిగతా నేతలు కూడా రేవంత్‌రెడ్డి నిర్ణయాల విషయంలో విభేదించడం లేదు. ఈ క్రమంలోనే హైడ్రా ఆలోచన, నిర్ణయం, ఏర్పాటు అంతా రేవంత్‌రెడ్డి మస్తిష్కంలోంచే పుట్టింది. ఆయన ఆలోచనకు తగినట్లుగానే హైడ్రా మాస్ ఇమేజ్‌ను కట్టబెట్టింది. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన సన్నిహితుల వద్ద తరచూ



'ముఖ్యమంత్రి అవుతామని ఎప్పుడైనానుకున్నామా? దేవుడి పుణ్యమా అని అయ్యాం. భయపడుతూ కూర్చుకుంటే ఏ పని చేయలేం. వచ్చిన అవకాశాన్ని విడిచిపెట్టొద్దు. పాలనలో మన ముద్ర వేద్దాం. అనవసర భయాలకు పోవద్దు. మంచి చేసుకుంటూ పోదాం. ఏది జరిగితే అది జరుగుతుంది' అని సందర్భం వచ్చినప్పుడల్లా వ్యాఖ్యానిస్తుంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. నిజానికి ఈ తెగింపే రేవంత్‌కు కొత్త ఇమేజ్‌ను తెచ్చి పెట్టిందని అంటున్నారు. ఈ కోవలోనే తెర మీదకు వచ్చింది హైడ్రా. విపత్తుల వేళ సాయం చేసేందుకు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ముఖ్యమంత్రి రేవంత్‌కు సరికొత్త ఇమేజ్‌ను తీసుకురావడమే కాదు.. ఆయనకు ఒకలాంటి మాస్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. రేవంత్ ప్రభుత్వ గ్రాఫ్ విషయానికి వస్తే.. కొన్నిసార్లు అప్.. మరికొన్నిసార్లు డౌన్ అన్న పరిస్థితి. అందుకు భిన్నంగా హైడ్రా పుణ్యమా అని రేవంత్ సర్కారు గ్రాఫ్ దూసుకెళుతోంది. హైడ్రా పని తీరు మీద ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు మాత్రమే కాదు.. పాలకులు సైతం ఫోకస్ చేస్తున్నారని చెబుతున్నారు. హైడ్రా వ్యవస్థ ఏర్పాటు వివరాల్ని తమకు షేర్ చేయాలని కోరుతున్న పరిస్థితి ఉందంటున్నారు.

**ఇప్పటిదాకా కూల్చేసి ఇప్పుడు ఇలా ప్రకటన :**

తొలి రోజుల్లో పెద్దల ఫామ్‌హౌజ్‌లపైనే ఫోకస్ పెట్టిన హైడ్రా.. తర్వాత హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించింది. ప్రధానంగా హైటెక్‌సిటీ, మాదాపూర్ ప్రాంతంలోని ఎన్ కన్వెన్షన్‌లో అక్రమకట్టడాలను కూల్చివేసింది. ఆ పరిణామంతో హైడ్రాకు మరింత ఇమేజ్ వచ్చింది. కొన్నాళ్లపాటు జనంలో హైడ్రా సంచలనం అయ్యింది. ఆ తర్వాత భారీ వర్షాలతో హైద్రాబాద్‌లో కాలనీలకు కాలనీలు నీట మునగడం వంటి పరిణామాలతో హైడ్రా కాస్త విరామం తీసుకుంది. హైడ్రా సిబ్బంది ఆ సహాయక చర్యల్లో తలమునకలైపోయారు. ఆ తర్వాత కొద్ది రోజులకు మళ్లీ హైడ్రా హడలెత్తించింది. అయితే, ఈసారి నివాస స్థలాలపైనా హైడ్రా కొరడా ఝుళిపించింది. ఈ పరిణామంతో హైడ్రాపై విమర్శలు కూడా మొదలయ్యాయి. చాలామంది స్థానిక, గల్లీ లీడర్లు డబ్బులు తీసుకొని నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలతో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేయించడంతోపాటు.. వాళ్ల దగ్గర నెలవారీ అద్దెలు కూడా వసూలు చేస్తున్న అంశాలు బయటకు వచ్చాయి. దీంతో, విమర్శలు వచ్చాయి. ఈ పరిణామాల తర్వాత హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే నివాసాలు ఉంటున్న ఇళ్లను కూల్చబోమని ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి ఇళ్లు, వాణిజ్య భవనాలు నిర్మించిన వారిపై కొరడా ఝుళిపిస్తున్న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కొత్తగా వివరణ ఇచ్చారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో వచ్చే కొత్త నిర్మాణాలను మాత్రమే కూలుస్తున్నామని తెలిపారు. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించి, అందులో ఎవరైనా నివాసం ఉంటే ఆ ఇళ్లను పడగొట్టబోమని కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంటే మాత్రం కూల్చేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న ఇళ్లు, ప్లాటు, భూమి కొనుగోలు చేయవద్దని కూడా సూచించారు. ఆక్రమణలో ఉన్న ఏ ఇంటినీ కూల్చబోమని ప్రజలందరికీ హామీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ ప్రకటన చాలామందికి ఊరట నిచ్చింది.

**ఇన్నాళ్ల కూల్చివేతలకు బాధ్యులెవరు?**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీరిగ్గా చేసిన ఈ ప్రకటన విమర్శలకు తావిస్తోంది. ఇన్నాళ్లుగా పలు నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా నివసిస్తున్న వారి ఇళ్లను కూడా కూల్చేసింది. కొన్ని అపార్ట్‌మెంట్లు, విల్లాలను కూడా నేలమట్టం చేసింది. వాళ్ల పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు అయోమయంగా మారింది. ఇప్పుడు తాపీగా ప్రజలు ఇప్పటికే ఇళ్లు కట్టుకొని నివసిస్తున్న వాటిని కూల్చేయబోమని, కొత్తగా కడుతున్నవాటిని, వాణిజ్య అవసరాలకు వాడుతున్న వాటిపైనే కొరడా ఝుళిపిస్తామని చేసిన ప్రకటన.. వివాదాస్పద మయ్యింది. కానీ, ఆ ప్రకటన చేసిన రోజే.. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణల కూల్చివేతలు కొనసాగాయి. ప్రధానంగా మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాలను నేలమట్టం చేశారు. మూడంతస్తుల ఇల్లు సహా ఐదు అంతస్తుల భవనం కూల్చివేశారు. వీటికి తోడు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఏర్పాటు చేసిన 15 షెడ్లు, 20కిపైగా గుడిసెలు, ఒక హోటల్‌ను కూడా హైడ్రా ఆఫీసర్లు తొలగించారు.

**హైడ్రా కార్యాచరణపై నీలినీడలు**

మరోవైపు.. హైడ్రా పనితీరుపై, కార్యాచరణపై నీలినీడలు అలుముకున్నాయి. హైడ్రా అమలులోకి వచ్చినప్పటినుంచీ తెలంగాణలో నేతల ఫామ్‌హౌజ్‌ల గొడవ నడుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను తీసుకురావడంతో పొలిటికల్ హీట్ పెరిగింది. హైదరాబాద్ చుట్టుపక్కల భూములన్నీ బంగారుబాతు గుడ్లే. ఎకరం వంద కోట్ల పై మాటే. ఈ నేత ఆ నేత అని కాదు.. అధికారంలో ఎవరుంటే వారు బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ భూముల అన్ని చుట్టేశారు. నేతల కబ్జాలతో కొండలన్నీ కరిగిపోయాయి. చెరువులన్నీ వట్టి పోయాయి. అయితే రియల్ ఎస్టేట్ ప్లాట్ల దందా, లేకపోతే ఫామ్‌హౌజ్‌ల నిర్మాణాలు. అన్ని పార్టీల నేతల తీరు ఇదే. ఇప్పుడు 'నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ' అనుకుంటున్నారు. అది నాది కాదు.. నా దోస్తుదంటున్నారు. నాది సక్రమమే నీదే



అక్రమమంటున్నారు. ఫస్టు నీ ఫామ్‌హౌజ్ కూల్చాలని ఒకరు, మొదలు నీదే కూల్చాలని ఇంకొకరు ఇలా మాటలతో టైం పాస్ చేస్తున్నారు. కౌంటర్లిచ్చుకుంటూ రాజకీయాలను వేడెక్కిస్తున్నారు. కేటీఆర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కేవీపీ, గడ్డం వివేక్, మధుయాష్కీ, పట్నం మహేందర్‌రెడ్డిల ఫామ్‌హౌజ్‌లన్నీ అక్రమంగా నిర్మించినవే అన్న ఆరోపణలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు హైదరాబాద్ శివారుల్లోని ఫామ్‌హౌజ్‌లను వదిలి.. నగరంలోని చెరువులు, నాలాల ఆక్రమణలపై హైడ్రా పడిపోయింది. పైగా.. కమినర్ రంగనాథ్ చేసిన తాజా ప్రకటన కూడా సందిగ్ధానికి కారణమయ్యింది. ఇప్పటికే నివసిస్తున్న వాళ్ల నిర్మాణాలు కూల్చేయబోమని చెప్పడంతో.. ఇక ఫామ్‌హౌజ్‌ల జోలికి కూడా వెళ్లరా? అన్న చర్చ కూడా మొదలయ్యింది. ఈ క్రమంలో హైడ్రా తొలి నాళ్లలో దూకుడు కొనసాగిస్తుందా? మొదట్లో మాదిరిగానే సుత్తిలేకుండా సూటిగా పనిచేసుకు వెళ్తుందా? లేదంటే దారి తప్పి ముందుకెళ్తుందా? అనేది చూడాలి. **– సుజాత గోపగోని**

**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**



‘ఎప్పుడైతే ప్రజలంతా ఒక్కటవుతారో... అప్పుడు క్రూరాతి క్రూరమైన పాలకులు సైతం వాళ్లముందు నిలబడలేరు’ అన్నారు ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్. ఆ వ్యాఖ్యలు ఎవరి గురించైనా హైదరాబాద్ సంస్థానానికి రాజైన ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ విషయంలో అక్షరాల వర్తిస్తాయి. తాను అవతారపురుషుడినని, దేవుడినని, ఎవరికి భయపడనని గొప్పలకు పోయిన నిజాం... పరిస్థితుల వికటించి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఎత్తులకు చిత్తయి, విమానాశ్రయంలో ఆయన ముందు తల వంచి నమస్కరించి స్వాగతం పలికాడు.

# ‘ఉక్కు’ సంకల్పం ముందు నియంత చిత్తు

విదేశీ దురాక్రమణదారులు దేశ భాషా సంస్కృతులు, సాహిత్యాలను అణచివేశారు. ముఖ్యంగా తెలంగాణా ప్రజానీక అస్తిత్వానికే ముప్పు తెచ్చారు. కుతుబ్ షాహీలు పార్శీ భాషను, నిజాంలు ఉర్దూ భాషను పాలితుల నెత్తిన రుద్దారు. 1911లో సంస్థానానికి రాజైన ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పచ్చి మతోన్మాది. ఇస్లాం మతం మాత్రమే వర్థిల్లుతూ ఇతర మతాలన్నీ అంతం కావాలన్నది ఆతని కల. తన సంస్థానంలో మత శాఖాధిపతి బహదూర్ యార్ జంగ్‌తో రజాకార్ సంస్థను స్థాపింప (1927) చేశాడు. అదే రంగుమార్చుకుని మజ్లీస్–ఏ–ఇత్తేహాదుల్–ముస్లిమీన్’గా మారింది. దానికి కాశీం రజ్వీ అధ్యక్షుడుకాగా, ఆ సంస్థ అనేక అకృత్యాలకు పాల్పడేలా పూర్తి సహాయ సహకారాలు అందించాడు నిజాం. ఆదనకి రజాకార్లు, పోలీసులు రెండు కళ్లు లాంటివి. వారి అకృత్యాలకు బలికాని వారు లేరు. మహిళలు ఎదుర్కొన్న అవమానాలు వర్ణనాతీతం. నిజాం కిరాయి మూకల అకృత్యాలను పంటి బిగువున భరిస్తూ రక్తాశ్రువులు చిందించని ఆడపడుచులు లేరు. బతుకమ్మ పండుగపై దాడులు, మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించి, ఆనందించే రాక్షసత్వం తారస్థాయికి చేరింది. రజాకార్ల, పోలీసుల ధాటికి తట్టుకోలేక ఊళ్లకు ఊళ్లే నిర్మానుష్యమయ్యాయి. ఈ దురాగతాలను అడ్డుకు నేందుకు సకల వర్గాలు, వర్ణాలు ఏకమయ్యాయి. సురవరం, వట్టికోట, కాళోజీ, దాశరథి లాంటి వారు, ‘కవిత్వాన్ని కాలక్షేపం కోసం కాకుండా ఉద్యమానికి, సామాజిక వికాసానికి సాధనంగా ఉపయోగించాలి’ అనే సంకల్పంతో అక్షరాలను ఆయుధాలుగా చేసుకున్నారు. రజాకార్ల దుశ్చేష్టలను ఉటంకిస్తూ, కాళోజీ నారాయణరావు ‘మన కొంపలార్చి మన స్త్రీలను చెరిచిన/ మన పిల్లలను చంపి మనల బంధించిన/కిరాతకులను కసి ఆరిపోకుండ బుస కొట్టుచుండాలె/కాలంబురాగానే కాటేసి తీరాలె’ అని నిజాంను హెచ్చరించాడు.

‘ఓ నిజాము పిశాచమా..! కానరాడు/ నిను బోలిన రాజు మాకెన్నడేని’... ‘తరతరాల బూజు మా నిజాం రాజు దిగిపోవోయ్’ అని దాశరథి నినదించారు. ‘మాకు వద్దీ నిజాం రాజు/ఈ కఠిన పాషాణ సదృశు/డీ నిరంకుశ లోహమూర్తి/మాకు వద్దు మాకు వద్దు’ అని హీరాలాల్ మోర్యా (ఖమ్మం) గర్జించాడు. ‘బండెనక బండి కట్టి/పదహారు బండ్లు కట్టి ఏ బండ్లే పోతావు కొడుకో... /నైజాం సర్కరోడా’ అని బండి యాదగిరి నిజాం సర్కార్ నిగ్గదీశాడు. మరోవంక గొప్ప దేశభక్తుడు, కవి, వక్త, చరిత్ర కారుడు వినాయక దామోదర సావర్కర్.. ఆర్య సమాజ్, హిందూ మహాసభ కార్యకర్తల సత్యాగ్రహ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ‘హిందువుల డిమాండ్లను అంగీకరించు. లేకుంటే ఉద్యమం తప్పదు’ అని నిజాంను హెచ్చరించారు.

‘హైదరాబాద్ సంస్థానాధీశుని పాదాలు హిందూ మహాసముద్రంలో కడుగుతా. ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురువేస్తా. హైదరాబాద్ కనుక భారత్‌లో కలిస్తే హైదరాబాద్‌లోని హిందువులను ఊచకోత కోస్తా’ అనే రజాకార్ల నేత కాశీం రజ్వీ వాచలత్వానికి పటేల్ దీటుగానే స్పందించారు. ‘రజ్వీని, అతనిని ప్రోత్సహిస్తూ వత్తాసు పలికే అందరి భవిష్యత్ ప్రమాదంలో పడడమే కాదు. వారి వంశాలు కూడా నిలవవు. హైదరాబాద్ కచ్చితంగా విలీనమై తీరుతుంది. మా రక్తమాంసాలతో నిర్మించుకున్న భారత్ యూనియన్ అస్తిత్వానికి సవాల్ చేసే వారిని సహించేది లేదు. వారిని స్వతంత్రంగా కొనసాగిం చడం కల్ల. అది పగటి కలగానే మిగిలిపోతుంది’ అని తీవ్రంగా హెచ్చరించారు. నిజాం నిరంకుశత్వం నానాటికి పేట్రేగిపోవడంతో, ఆతనికి ముగుతాడు వేయడానికి సైనిక ప్రయోగమే శరణ్యమనుకున్నారు పటేల్. దృఢసంకల్పం, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో దేశంలోని అన్ని సంస్థానాల విలీనంతో భారత దేశ సమగ్రతను కాపాడిన ఆయన మిగతా రెండు సంస్థానాలు హైదరాబాద్, కశ్మీర్‌పై దృష్టి సారించారు.

అప్పటి గవర్నర్ జనరల్ సి. రాజ గోపాలాచారి దానికి ‘సైనిక చర్య’ (సైనిక పరిభాషలో ‘ఆపరేషన్ పోలో’) అని నామకరణం చేశారు. అయితే సైనిక చర్య నిర్ణయమైనా, ఎప్పుడు జరపాలనే దానిపై కేంద్ర పెద్దలు తర్జనభర్జనలో పడిపోయారు. సెప్టెంబర్ 15, 1948 దాకా వేచి చూద్దామన్న కొందరి సలహాలను పటేల్ పట్టించుకోలేదు. జాగు చేస్తే భారత వ్యతిరేక శక్తులు తేరుకుని ఆటంకాలు సృష్టించవచ్చని, జిన్నా మరణ దుఃఖంలో ఉన్న పాకిస్తాన్‌కు సమయం ఇవ్వకూడదని, మరోవంక, 16న ప్యారిస్ లో భద్రతా మండలి సమావేశం ఉన్నందున ఈలోగానే తంతు ముగించేయాలని పటేల్ గట్టిగా నిర్ణయించారు. 13న ముహూర్తం పెట్టారు. మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి నేతృత్వంలో సైనికచర్య జైత్రయాత్ర ప్రారంభమైంది. ‘నేను నియంతను. ఎవరికి తలొంచను’అని బీరాలు పోయిన నిజాంకు కాళ్లు చేతులు ఆడడంలేదు. 17వ తేదీ సాయంత్రం సరిగ్గా 5 గంటల ప్రాంతంలో ఓటమిని, లొంగుబాటును అంగీకరించాడు. మరో రెండు గంటలకు భారత్ ప్రతినిధి జనరల్ మున్షీ సూచన మేరకు దక్కన్ రేడియోలో ప్రసంగించాడు. ఆపరేషన్ పోలో ఇంత వేగంగా ముగుస్తుందని ఊహించలేదన్న విలేకరుల వ్యాఖ్యకు, పటేల్ సమాధానమిస్తూ, ఈ సంస్థానం స్వాతంత్ర్య సాధనలో ఆర్యసమాజ్, హిందూ మహాసభ, వందేమాతరం సోదరుల సేవలు మరువలేనివి అని బదులిచ్చారు.

స్వరాజ్య సమరంతో సమానంగా, సమాంత రంగా సాగించిన ఉద్యమాన్ని అణగిదొక్కేందుకు నిజాం, రజాకార్లు చేయని ప్రయత్నమంటూలేదు. అదే సమయంలో వారి దాడులను ఎక్కడికక్కడ ప్రతిఘటించసాగింది. గ్రామరక్షక దళాలతో ఆత్మరక్షణ చేసుకుంటూ వచ్చింది. సామాన్యుల నుంచి అసామాన్యుల దాకా, సబ్బండ వర్గాలు ఏకమై నిజాం అనే రక్తపిపాసిని, రక్తపిశాచిని తరిమి తరిమి కొట్టిన ప్రజా ఉద్యమం ప్రపంచంలోనే అరుదైనదిగా వాసికెక్కింది.

– జాగృతి డెస్క్



# సైన్యానికి వరం కానున్న రోబోటిక్ మ్యూళ్లు, డ్రోన్లు

శత్రు సేనలను అడ్డుకునేందుకు సరిహద్దుల వద్ద, మారుమూల ప్రదేశాలలో పోరాడే సేనలకు అవసరమైన సామాగ్రిని మోసుకువెళ్లగలిగే డ్రోన్లు సహజంగానే హెలికాప్టర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయి. వంతెనల అవసరం లేకుండానే అవి ఈ సామాగ్రిని మోసుకువెళ్లగలవు. వీటితో పాటుగా, జంతువుల అవసరం లేకుండా క్లిష్టమైన ప్రాంతాలలో రవాణాకు రోబోటిక్ మ్యూళ్లు (కంచరగాడిదలు) ఉపయోగపడనున్నాయి. భూమిపై మంటలను కూడా తట్టుకోగలిగే శక్తిని కలిగి ఉండే ఆ డ్రోన్లను, రోబోటిక్ మ్యూళ్లను భారతీయ సైన్యం త్వరలోనే ఉపయోగంలో పెట్టనుంది.

సరిహద్దు వెంట ఉండే ఫార్వార్డ్ పోస్టులలో ఉండే సైనికులకు సరుకు రవాణా చేసేందుకు జంతువులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భారతీయ సైన్యం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఈ డ్రోన్లను, రోబోటిక్ మ్యూళ్లను అభివృద్ధి చేశారు. పర్వత ప్రాంతాలలో చివరి మైలువరకు బట్వాడా చేసేందుకు సైన్యం జంతువులపై నుంచి భారాన్ని క్రమంగా ట్రక్కులు, ఏ భూఉపరితలంపైన అయినా ప్రయాణం చేయగల వాహనాలు, మొండి వాహనాలను తరలి స్తోంది. సవాళ్లతో కూడిన భూభాగంపై జంతువుల అవసరం కీలకం అయినప్పటికీ, పెరుగుతున్న మౌలికసదుపాయాలు జంతువులపై ఆధారపడటాన్ని తగ్గిస్తాయంటున్నారు.

ఇక, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సి) సహకారంతో రోబోటిక్ మ్యూల్‌ను అభివృద్ధి చేసి, ఈ వేసవిలో పరీక్షించినట్టు రక్షణ వర్గాలు వెల్లడించాయి. వీటిని రకరకాల భూభాగా లపై పరీక్షించాలనే ప్రణాళికలు ఉన్నాయి. తమకు వంద రోబోట్లు అవసరమని సైన్యం భావిస్తోంది.

సంప్రదాయ జంతు రవాణా నుంచి ఈ పరివర్తన కీలకమని, ముఖ్యంగా కంచరగాడిదలపై రవాణా చేసే సందర్భంలో, వాటికి నిత్యం ఆహారం, మంచి నీరు, ఆశ్రయం, వాతావరణం నుంచి రక్షణ, వైద్యపరమైన శ్రద్ధ అవసరం అవుతాయని, మనుషులపై పెట్టే ఖర్చుకన్నా అనేక సందర్భాలలో ఇది ఎక్కువగా ఉంటుందని రక్షణ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం భారతీయ సైన్యం రెండు జాతుల కంచరగాడిదలను ఉపయోగిస్తోంది – రోడ్లు లేని ప్రాంతాలకు మందు గుండు సామాగ్రి వంటి భారీ సరుకును రవాణా చేసేందుకు బలిష్టమైన రకాన్ని, రేషన్ల రవాణా వంటి తేలికపాటి పనులు చేసేందుకు సాధారణ జాతిని.

ఈ జంతువుల సంరక్షణ అనేది కష్టంతో కూడిన పని అయిన క్రమంలో ఈ రోబోటిక్ మ్యూల్స్ సమర్ధవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయని రక్షణ నిపుణులు చెబుతున్నారు. అవి, ఎక్కువ నిర్వహణ అవసరం లేనివి కావడమే కాదు, ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్‌తో స్వతంత్రంగా ఉండి, శ్రమశక్తి, శిక్షణా కేంద్రాల అవసరాన్ని తగ్గిస్తాయని వారంటున్నారు. వీటి యంత్ర నిర్వహణ, ప్రత్యేక విడిభాగాలు అవసరం అయినప్పటికీ, ఈ రోబోటిక్ మ్యూల్స్ అనేవి ఎక్కువ కాలం మన్నుతాయని, ప్రతికూల వాతావరణాలలో కూడా సురక్షితంగా ఉండి, శత్రుదాడులకు గురయ్యే అవకాశాలను తగ్గిస్తాయని నిపుణులంటున్నారు.

సైన్యం జంతువుల సంఖ్యను క్రమంగా తగ్గించుకుంటూ వస్తోంది. వేలాది కంచరగాడిదల స్థానంలో ఈ దశాబ్దం చివరినాటికి యంత్రాలను ఉపయోగించాలని భావిస్తోంది. వాహనాలు ప్రయా ణించలేని, చేరలేని అత్యంత క్లిష్టమైన భూభాగాలలో, ఆ వాతావరణాలకు తగినట్టుగా రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ప్రయాణించ గలగడం వీటి ప్రత్యేకత. ప్రస్తుత నమూనాలను 10వేల అడుగుల ఎత్తులో పరీక్షించగా, అవి 15 నుంచి 19వేల అడుగులలో సమర్ధవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని రక్షణ నిపుణులు చెబుతున్నారు. ప్రత్యేకమైన ప్యాకేజింగ్ అవసరం లేకుండా అత్యవసర వస్తువులైన ఇంధన క్యాన్లను లేదా గోధుమ, బియ్యం బస్తాలను మోసుకువెళ్లగలిగే శక్తి అవసరం.

మారుమూల ఉన్న పోస్టులకు రవాణా చేసేందుకు ఉపయోగిస్తున్న డ్రోన్లు స్థిరంగా ముందుకు ప్రయాణించేలా నిర్వహించేందుకు ప్రస్తుతం చీతా, చేతక్ వంటి హెలికాప్టర్లు మద్దతు నిస్తున్నాయి. క్లిష్టమైన భూభాగాల ద్వారా నిర్మాణ సామాగ్రిని తరలించేందుకు ప్రైవేటు రంగం ప్రస్తుతం చైనాలో డ్రోన్లను ఉపయోగిస్తోంది. దీనితో అవి లాజిస్టిక్స్ రవాణాలో సమర్ధవంతంగా పని చేయగల వని తేలింది.

కాగా, డ్రోన్లు, రోబోటిక్ మ్యూళ్లను మోహ రించడం ప్రదేశం ద్వారా నూతన సాంకేతికత ఏకీకరణ ఉంటుంది. అంటే ఎటువంటి ప్రదేశంపై మోహరించారన్న దానిపై ఆధారపడి ఉంటుందన్న మాట. హెలికాప్టర్లపై తీసుకువెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించడం, జంతువుల స్థానంలో పని చేసేందుకు – డ్రోన్లు, రోబోటిక్ మ్యూళ్లు పరస్పర పరిపూరకంగా ఉంటాయని రక్షణవర్గ నిపుణులు ఆశిస్తున్నారు.

– జాగృతి డెస్క్



# సంజౌలి

**మొత్తానికి సంజౌలి (హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లా)లో అక్రమంగా నిర్మించిన మసీదును కూల్చివేయాలంటూ హిందువులు ఆరంభించిన పోరాటం ఫలించినట్టే కనిపిస్తున్నది. ఇందుకు మొదటి చర్య– మసీదు అక్రమ నిర్మాణమేనని వక్ఫ్‌బోర్డు సెప్టెంబర్ 8వ తేదీ శుక్రవారం ప్రకటించింది. మొత్తం మసీదును తన అధీనంలోకి తీసుకుంది. ఇమామ్‌ను కూడా బాధ్యతల నుంచి తొలగించినట్టు సిమ్లా వక్ఫ్ బోర్డు అధికారి కుతుబుద్దీన్ చెప్పారు. మసీదును అక్రమంగా నిర్మించారంటూ భారతీయ జనతా పార్టీ, ఇతర హిందూ సంఘాలు కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసినదే. వీరితో పాటు ఆందోళనలో పాల్గొన్న స్థానికులు నాలుగు అంతస్తుల ఈ మసీదును కూల్చేయాలని పట్టు పట్టారు. సెప్టెంబర్ 4వ తేదీన హిమాచల్ అసెంబ్లీలో ఇదే అంశం మీద జరిగిన మాటల యుద్ధం మసీదు వ్యతిరేక ఆందోళనను తీవ్రం చేసింది. వక్ఫ్ బోర్డు నిర్వాకాల మీద కాంగ్రెస్‌లో ఏకాభిప్రాయం లేదన్న వాస్తవం, ముస్లింలను ఆ విషయంలో గంపగుత్తగా సమర్థించే విధానం కాంగ్రెస్ పార్టీలో లేవని దీనితో దేశానికి అర్థమైంది. సంజౌలీ మసీదు వ్యతిరేక నిరసన పెద్ద ఎత్తున జరిగిందనే మీడియా నమోదు చేసింది. వేల సంఖ్యలోనే హిందువులు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చిందని అనాలి.**

కానీ వాస్తవాలు వెల్లడించినందుకు, ఉన్నది ఉన్నట్టు చెప్పినందుకు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనిరుధ్ సింగ్‌కు మాత్రం సొంత పార్టీ నుంచే నిరసన సెగ తలిగింది. ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంలో సభ్యునిగా కాకుండా, బీజేపీ సభ్యుడిలా మాట్లాడుతున్నాడని వ్యాఖ్యలు రావడం విశేషం. ముస్లింలు, వక్ఫ్‌బోర్డు ఎలాంటి నిర్వాకాలుచేసినా నోరెత్తకూడదన్నదే కాంగ్రెస్ సిద్ధాంతం అనుకోవలసిన వాతావరణమే హిమాచల్ ప్రదేశ్‌లో కనిపిస్తున్నదంటే కొట్టిపారేయడం కష్టమే.


సంజౌలీ మసీదు దగ్గర అంతా ప్రశాంతంగానే ఉందని, మసీదు 1960కి ముందే నిర్మించారని, మూడు అంతస్తులు 2010లో అదనంగా నిర్మించారని హరీశ్ జనర్తా వాదించాడు. స్థానికులు మాత్రమే కాదని, బయటి నుంచి వచ్చిన ముస్లింలు కూడా అందులో ఉంటున్నారని, అక్రమంగా నిర్మించిన మరుగుదొడ్లను ఇదివరకే కూల్చేశారని హరీశ్ చెప్పారు. అందులో ఉన్న ముస్లిం తెహబజారీలు 190 మంది కాదని, 1900 అని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనిరుధ్ సింగ్ బదులిచ్చారు. ముస్లిం తెహబజారీలు అంటే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే హాకర్లు. కానీ నిబంధనల మేరకు హాకర్లుగా స్థానికులకే లైసెన్సు ఇవ్వాలని, అందుకే బయటి నుంచి వచ్చిన వారికి లైసెన్సులు రద్దుచేస్తున్నామని కూడా మంత్రి తెలియచేశారు. తరువాత సీఎన్ఎన్ న్యూస్ 18 చానల్‌తో మాట్లాడిన అనిరుధ్ సింగ్ అక్రమ కట్టడాలను కూల్చివేస్తామనే చెప్పారు. హిమాచల్‌లో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ఇద్దరు కాంగ్రెస్ నాయకుల ఘర్షణగా గమనించాలి. అసెంబ్లీలో జరిగిన వాదోపవాదాలకీ, వక్ఫ్ బోర్డు ఇస్తున్న సమాచారానికీ పొంతన లేదు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు నిర్మించిన అనేక కట్టడాలను ఇప్పటికే కూల్చేశామని, బయటి వ్యక్తుల ప్రవేశం మీద నిషేధం ఉన్నందున ఈ చర్య తీసుకున్నామని బోర్డు ప్రకటించింది. బయటివారు మసీదులో ఉండడానికి కూడా అనుమతించడం లేదని చెప్పింది.

15 రోజులలో మసీదు కూల్చివేయాలని నినదిస్తూ సెప్టెంబర్ 5న పలు హిందూ హక్కుల సంఘాలు, స్థానికులు విధాన సభ దగ్గర ఉన్న చౌరా మైదానంలో ఆందోళనకు దిగారు. హిందూ జాగరణ్ మంచ్, దేవభూమి క్షత్రియ సంఘటన ఈ ఆందోళనకు పిలుపునిచ్చాయి. కేవలం అక్రమంగా నిర్మించిన మసీదును కూల్చివేయడం ఒక్కటే కాదని, వక్ఫ్ బోర్డును రద్దు చేయాలని కూడా కోరుతున్నామని హిందూ జాగరణ్ మంచ్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కమల్ గౌతమ్ మీడియాకు చెప్పారు. వక్ఫ్‌బోర్డు ఆక్రమించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ ఆందోళనలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారని దేవభూమి క్షత్రియ సంఘటన్ అధ్యక్షుడు రుమిత్‌సింగ్ ఠాకూర్ చెప్పారు. రాష్ట్రానికి బయటివారు గుంపులుగా వచ్చి పడుతున్నారని ఆయన ఆరోపించారు. వీరంతా ఎవరో, వీళ్లు చేసే వ్యాపారాలు ఏమిటో ప్రభుత్వం తనిఖీ చేయాలని సూచించారు. సనాతనీల ఐక్యతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. గతంలో నిర్మించిన మొదటి అంతస్తు, పదేళ్ల క్రితం నిర్మించిన మూడు అంతస్తులు కూడా అక్రమమేనని, అక్రమంగా నిర్మించిన ఏ కట్టడమైనా కూల్చి తీరాలని, కానీ పదేళ్లుగా జాప్యం చేశారని మసీదు వ్యతిరేక ఆందోళనలో పాల్గొంటున్న బీజేపీ నాయకుడు అంకుశ్ చౌహాన్ విమర్శించారు.

నిజానికి సంజౌలీ మసీదు కేంద్ర బిందువుగా



అనిరుధ్ సింగ్



హరీశ్ జనార్త



# సమరం

మొదలైన ఆందోళనకు ఆగస్ట్ 30న బీజం పడింది. మల్యానా ప్రాంతంలో ఒక వ్యాపారి మీద దాడి జరిగింది. ఈ దాడి ముస్లింలే చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇద్దరు మైనర్లు సహా, ఆరుగురు మీద పోలీసులు కేసు నమోదు చేశారు కూడా. దీనితోనే సెప్టెంబర్ 1 నుంచి సంజౌలీ మసీదు ముందు హిందువులు ఆందోళన ఆరంభించారు. బయటి నుంచి వచ్చిన చిరు వ్యాపారులకు ఈ మసీదే కేంద్రంగా ఉందన్న సంగతి వక్ఫ్‌బోర్డ్ ప్రకటనతో అర్థమయింది. మల్యానా దాడిని హత్యాయత్నం కేసుగా పరిగణించాలని కూడా నిరసనకారులు కోరారు. ఏ వర్గాన్ని ఇబ్బందులకు గురి చేయడం తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని, రాజకీయ పార్టీలు నిరసనలు చేసినా, రాజకీయ కార్యకర్తలకు వాతావరణాన్ని కల్లోలం చేసే హక్కు లేదని, సంజౌలీ ప్రాంతం వారితో తమ మంత్రి, ఎమ్మెల్యే చర్చలు జరుపుతున్నారని హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సుఖు సన్నాయి నొక్కులు నొక్కారు. ఏమైనా ఒక కుట్రతో రాష్ట్రంలో ప్రవేశించిన వారిని నిరోధించే ఆలోచన ఆయన మాటలలో వినిపించడం లేదు. రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎవరు కోరుకున్న చోట వారు ఉండవచ్చునని అన్నారాయన.

ఈ పరిణామాలు చూసి, మసీదు కూల్చివేత ప్రకటనలు విని విస్తుపోతున్నారు ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన ఎక్స్‌లో చేసిన ట్వీట్ ప్రకారం హిమాచల్‌ను పాలిస్తున్నది బీజేపీయా? కాంగ్రెస్ పార్టీయా? అని ఆయన అయోమయంలో కూడా పడిపోయారు. కాంగ్రెస్ చెప్పే ప్రేమ దుకాణం హిమాచల్ లేదేమని ఆయన ఆక్రోశిస్తున్నాడు. అయితే కాంగ్రెస్ మార్కు ప్రేమ దుకాణం అంటే ఏమిటో ఒవైసీ చెప్పక చెప్పారు. బయటి నుంచి వచ్చి పడిన వారు స్థానికులను చావగొట్టినా ప్రభుత్వాలు మాట్లాడకూడదు. ఎలాంటి అనుమతులు లేకున్నా మసీదుకి అంతస్తులకి అంతస్తులు కట్టినా నోరెత్తకూడదు. మసీదును అక్రమ కట్టడం అన్నారు కాబట్టే ఆ రాష్ట్ర మంత్రి (అనిరుధ్‌సింగ్) బీజేపీ భాష మాట్లాడుతున్నాడని గుండెలుబాదుకున్నాడు ఒవైసీ. మసీదును ప్రభుత్వ స్థలంలో నిర్మించిన మాట సత్యమని మంత్రి అన్నారు. ఆ అంశం 14 ఏళ్లుగా కోర్టు పరిధిలో ఉందని కూడా చెప్పారాయన. ప్రజా పనుల మంత్రి విక్రమాదిత్య సింగ్ కూడా అక్రమ ఆక్రమణలను తొలగించడంలో జాప్యం ఉండదని చెప్పారు. అనిరుధ్ సింగ్, విక్రమాదిత్య సింగ్ కలసి సంజౌలీ ప్రాంతాన్ని చూసి అక్కడి పరిస్థితిని అంచనా వేశారు కూడా.

అసదుద్దీన్ ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. అనిరుధ్‌సింగ్ మాటలకి సొంత పార్టీ ఎమ్మెల్యేలే అగ్గిమీద గుగ్గిలం అయిపోతున్నారని వార్తలు రావడమే అతి పెద్ద వింత. కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు కాబట్టి, రాహుల్ గాంధీ అనుయాయులు కాబట్టి ఆ మాత్రం ముస్లిం ప్రేమను ఒలకబోయక తప్పదు. అనిరుధ్ సింగ్ మాటలతో అపచారం జరిగి పోయినట్టు నష్ట నివారణ చర్యలు తీసుకుంటున్నారు ఎమ్మెల్యేలు, కొందరు మంత్రులు. ఈ మసీదు ప్రారంభోత్సవానికి ముందు అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నారా అంటూ సోదర సమర్థకులని ప్రశ్నించారు కాంగ్రెస్ మంత్రి. ఇది పెద్ద వింతేమరి! అక్కడితో ఆగలేదు. అసలు ఎలాంటి అనుమతులు లేకుండానే మసీదు నిర్మాణం ఆరంభించారనీ, ఇది చట్ట విరుద్ధమనీ, మొదట ఒక అంతస్తు, తరువాత నాలుగు కట్టేశారనీ ఆయన చెప్పారు. పైగా, 'వాళ్లకి' చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడం అలవాటుగా మారిపోయిందని, నాలుగు అంతస్తుల ఈ మసీదునిర్మాణం వ్యవహారం మొత్తం మీద దర్యాప్తు జరగాలని మంత్రి వ్యాఖ్యానించారు. సంజౌలీ మార్కెట్ ప్రాంతంలో దొంగతనాలు సర్వ సాధారణంగా మారాయని, స్థానికులు లవ్ జిహాద్ మీద ఆందోళనలు కూడా వ్యక్తం చేస్తున్నారని మంత్రి కుండబద్దలుకొట్టారు. అందుకే ఎమ్మెల్యే హరీశ్ జనార్థ కంగారుపడి మంత్రి మాటలను ఆపడానికి ప్రయత్నించినట్టు కనిపిస్తున్నది. హరీశ్ జనార్థ, బీజేపీ ఎమ్మెల్యే బల్బీర్ వర్మ కలసే ఈ అంశాన్ని ఆరోజు సభలో లేవనెత్తారు.



అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే వక్ఫ్‌బోర్డుకు కావలసినంత స్వేచ్ఛ దొరుకుతుందని, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించడానికి ఆ పార్టీ ప్రభుత్వాలే స్వేచ్ఛను ఇస్తామని కేంద్రమంత్రి గిరిరాజ్ కింగ్ విమర్శించారు. ఈ విషయాన్ని వక్ఫ్ బోర్డు ఆస్తులు పెరిగిన తీరును మంత్రి సాక్షాత్తు అసెంబ్లీలో వివరించినప్పుడే అర్థమయిందని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డు అడ్డంగా వాదించడం వల్లనే చాలా చోట్ల రైల్వే ప్రాజెక్టులు ఆగిపోయాయని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ మేధావి జైరామ్ రమేశ్ జాతి నివ్వెరపోయే విషయం చెప్పారు. సంజౌలీ వివాదాన్ని మత అంశంగా చూడకూడదట. అక్రమ కట్టడం విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారో అలాంటి చర్యలు చాలునట.

అక్టోబర్ 5న ఈ వివాదంమీద కోర్టులో విచారణ ఉంది. ఇంతకీ అక్రమంగా నిర్మించిన మసీదును కాంగ్రెస్ ప్రభుత్వం కూలుస్తుందా? లేకపోతే అనిరుధ్ సింగ్‌ను ప్రభుత్వం నుంచి సాగనంపుతుందా? వేచి చూద్దాం.

**– జాగృతి డెస్క్**

**బాంగ్లాదేశ్ భవిష్యత్తు ఏమిటి? పాకిస్తాన్‌ను మించి మత రాజ్యంగా మారిపోతుందా? ఔననే అంటున్నారు ప్రముఖ రచయిత్రి, భారతదేశంలో అజ్ఞాతంలో గడుపుతున్న తస్లిమా నస్రీన్. ప్రస్తుత పరిణామాలలో జమాతే ఇస్లామీకి విపరీత ప్రాధాన్యం రావడం ఈ అంచనాకు కారణం. చైనా దౌత్య ప్రతినిధి కూడా జమాతే ఇస్లామీని నోరారా పొగిడి వచ్చారు.**




# పాక్, బాంగ్లా మధ్య

బాంగ్లాదేశ్‌లో తీవ్రవాద మత శక్తులకు పెరుగుతున్న ఆధిపత్యం వల్ల మొదట బలయ్యేది మహిళలేనని తస్లిమా ఒక ప్రముఖ ఆంగ్ల దిన పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహిళల మీద తీవ్ర ఆంక్షలు, షరియా అమలు పొంచి ఉన్నాయనే అనుకుంటున్నానని ఆమె చెప్పారు. ఇన్నాళ్లు లేనిది ఇప్పుడు విశ్వవిద్యాలయాలలో ఇస్లాం చెప్పిన విధంగా వస్త్ర ధారణను అమలు చేయడం ఆరంభించారని ఆమె చెప్పారు. అంటే హిజాబ్, నకాబ్, బుర్ఖా వంటివి ధరించ వలసిందేనని ఆదేశాలు వస్తున్నాయి. ఒకసారి షరియా అమలులోకి వస్తే ఇక మహిళలకు హక్కులనేవి ఉండవు అని తెలియచేశారామె. మారుతున్న పరిణామాల కారణంగా హిజ్బ్ ఉత్ తహరీర్, జమాత్ ఇ ఇస్లామీ వంటి ఉగ్రవాద సంస్థలు ప్రాధాన్యం పెంచుకున్నాయి. వీటిని షేక్ హసీనా కాలంలో ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించారు. ఈ సంస్థల సభ్యులు రచయితలనీ, బ్లాగర్స్‌నీ చంపి జైలుకెళ్లారు. ఇప్పుడు వారందరికీ స్వేచ్ఛ వచ్చింది.

ఇదంతా ఒక్కరోజులో వచ్చిన మార్పు అనుకోవద్దని తస్లిమా చెబుతున్నారు. షేక్ హసీనా కూడా మతోన్మాదులను ప్రోత్సహించిన మాట నిజమని, మదర్సాలు దేశమంతా తామరతంపరగా పెరిగాయని చెప్పారు. యువత హేతుబద్ధమైన వాతావరణం మధ్య కాకుండా ఇస్లామ్ మత వాతావరణంలో పెరిగిందని ఆమె అన్నారు. అయినా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం, షేక్ హసీనా ప్రభుత్వం కంటే దారుణమైనదని ఆమె వ్యాఖ్యానించారు. అందుకే ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం మీద కూడా ఎలాంటి ఆశలు అవసరం లేదని తేల్చి చెప్పారు. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ పరిస్థితులను ఇంకాస్త దిగజార్చగలరని తస్లిమా అభిప్రాయపడ్డారు. హసీనాను దింపినందుకు సంబరాలు చేసుకుంటున్నారు. హిందూ దేవాలయాలు ధ్వంసం చేస్తున్నారు. షేక్ ముజిబూర్ రహమాన్ విగ్రహాలను కూలుస్తున్నారు. హిందువులు వంటి మైనారిటీ వర్గాలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో భారత వ్యతిరేకత, మహిళల పట్ల వ్యతిరేకత, ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత బాగా పెరిగాయని అన్నారామె. ఇస్లామిస్టులు భారతీయ ఉత్పత్తులను బహిష్కరించమని బాహాటంగా పిలుపునిస్తున్నారని కూడా తస్లిమా తెలియచేశారు.


తస్లిమా

జమాత్ ఏ ఇస్లామిని ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం, నోబెల్ గ్రహీత యూనస్ నెత్తిన పెట్టుకుని ఉండవచ్చు. కానీ గతాన్ని పరిశీలిస్తే అది బాంగ్లా విద్రోహక సంస్థ. 1971 నాటి బాంగ్లా విముక్తి సమరంలో పాకిస్తాన్ కొమ్ము కాసింది. కానీ బాంగ్లా రాజకీయాలు ఈ సంగతి విస్మరించాయి. అటు ఆవామీ లీగ్, బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ రెండూ కూడా జమాత్‌ను చేరదీసి ఉపయోగించుకున్నాయి. అంతిమంగా బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీకి జమాత్ దూరం కావలసి వచ్చింది. 2008లో ఏర్పాటైన యుద్ధ నేరాల ట్రిబ్యునల్ ఇందుకు కారణం. 1971లో జమాత్‌కు చెందిన ప్రముఖ నాయకులంతా పాకిస్తాన్ సేనకు సాయపడుతూ బాంగ్లా దేశీయులను ఊచకోత కోయించారు. యుద్ధ నేరాల ట్రిబ్యునల్ విచారణలు ప్రారంభించగానే బాంగ్లాదేశ్‌లో జమాత్ కుప్పకూలింది. రజాకారులు, అల్ బద్ర, అల్ షామ్స్ వంటి సంస్థలతో కలసి 1971 విమోచన సమరంలో పాక్ సేనలకు జమాత్ సహకరించి, ఘోర నేరాలకు పాల్పడింది. ఇప్పుడు నాడు తాము ఎలాంటి నేరాలు చేయలేదని ప్రకటించుకుంటున్నది. చైనా కూడా ఈ మాట నమ్మినట్టు నటిస్తున్నది. మతమే ప్రధానంగా రాజకీయాలు నడిపే జమాత్‌ను ఒక శక్తిగా నిలిపే ప్రయత్నం చేస్తున్నది.

ఒకరు మతం మత్తుమందు అంటారు. ఇంకొకరు మా మతమే అన్నింటికీ మందు అంటారు. ఇప్పుడు ఈ ఇద్దరు కలసి పరస్పరం సహరించుకోవాలని వాటేసుకుని మరీ ప్రతిన బూనారు. ఢాకాలో ఉండే చైనా దౌత్యవేత్త యో వెన్ అక్కడే ఉన్న జమాతే ఇస్లామి కార్యాలయానికి సెప్టెంబర్ 7వ తేదీన పనిగట్టుకుని వెళ్లి ఆ సంస్థ ఆమీర్ డాక్టర్ షఫీక్ ఉర్ రహమాన్‌ను కలుసుకున్నారు. అంతేనా! జమాతే ఇస్లామీ అనేది ఒక వ్యవస్థీకృత రాజకీయ పక్షం అని కితాబు కూడా ఇచ్చారు. ఇది అసాధారణ చర్య అని వెంటనే భారతదేశం వ్యాఖ్యానించింది.

ముమ్మాటికీ ఇది అసాధారణమే.

అభిజ్ఞ వర్గాల కథనాలు ఎప్పుడూ గంభీరంగానే ఉంటాయి. ఇప్పుడు కూడా అంతే. బాంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన పరిణామాల గురించి ఆ ఇద్దరు చర్చించుకున్నారట. వార్తాపత్రికలు సరిగ్గా చదవరేమో మరి! లేకపోతే వాటి గురించి ఇంకా చర్చ ఎందుకు? ఇంకొక సంగతి కూడా ఉంది ఆ వర్గాలే వెల్లడించాయి. ఇరు దేశాల ప్రజలకీ, ప్రభుత్వాలకీ నడుమ సుహృద్భావ సంబంధాలు ఉండాలని కూడా పనిలో పనిగా ఆ ఇద్దరు కోరస్‌గా అనుకున్నారట. 2010 తరువాత జమాత్ కార్యాలయాన్ని ఒక విదేశీ ప్రతినిధి సందర్శించడం మళ్లీ ఇప్పుడే. మొన్నటి దాకా అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం జమాత్ ఏ ఇస్లామీని నిషేధించినప్పుడు ఢాకాలో ఉన్న ఈ కేంద్ర కార్యాలయాన్ని మూసివేసింది. ఈ ఆగస్ట్‌లో వచ్చిన తిరుగుబాటు అనంతరం ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జమాత్ మీద నిషేధం ఎత్తేసింది.

జమాత్‌తో సమావేశం తరువాత ఏమైందో తెలియదు. బాంగ్లాదేశ్ చాలా అందమైన దేశం సుమా అని మెచ్చుకున్నాడు చైనా ప్రతినిధి. జమాత్ కూడా గొప్ప నిర్మాణం కలిగిన రాజకీయ పక్షమని మార్కులు వేశాడు. చైనా బాంగ్లాతో

# సయోధ్య?

స్నేహపూరిత సంబంధాలనే కోరుకుంటున్నదని కూడా చెప్పారాయన. బాంగ్లా ప్రస్తుత చారిత్రక సందిగ్ధంలో ఉందని అన్నారు.


చైనా దౌత్యవేత్త ప్రశంసించాడు కాబట్టి జమాత్ ఆమీర్ రహమాన్ కూడా ఊరుకోలేదు. బాంగ్లా ఆర్థిక సామాజిక అభివృద్ధికి చైనా చేసిన సాయం చాలా గొప్పదని కీర్తించాడు. ఒకే చైనా విధానానికి జమాత్ మద్దతుగా ఉంటుందనీ, తమ రెండు దేశాల మధ్య దృఢ సంబంధాలకే తాము కట్టుబడి ఉన్నామని కూడా ఆమీర్ వ్యాఖ్యానించారు. మరో రెండు అభిలాషలు కూడా చైనా దౌత్యవేత్త ముందు ఉంచాడు రహమాన్. అవే– తమ దేశంలో పెట్టుబడులు. రొహింగ్యాలకి పునరావాసం. ఈ సమావేశంలో జమాత్ నాయిబ్ ఎ అమీర్ ముజిబుర్ రహమాన్, డాక్టర్ సయ్యద్ అబ్దుల్లా తాహెర్, సెక్రటరీ జనరల్ మియా గోలామ్ పోర్వార్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఇదంతా చూస్తుంటే జమాతే ఇస్లామీయే బాంగ్లాదేశ్‌ను నడపబోతున్నదన్న సంగతి అర్థమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలాగే చైనా వైపు నుంచి ఇది చాలా ప్రత్యేకమైన చర్య అని భారత్ అధికార ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో స్పష్టమయ్యేది ఏమిటి అంటే, ఇప్పుడు బాంగ్లాను ఎవరు పాలించబోతున్నారు అన్న విషయమే అని వారు వ్యాఖ్యానించారు. జమాత్ తెర మీదకు వచ్చింది కాబట్టి పాకిస్తాన్‌తో సత్సం బంధాలు పెట్టుకోవడం బాంగ్లాకు అనివార్యమని విశ్లేషకులు చెబుతున్నారు.

చైనా దౌత్యవేత్తతో జమాత్ నాయకులు సమావేశం కావడమంటే పెద్ద పథకమే. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్‌తో ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటామని తాత్కాలిక ప్రభుత్వ మంత్రి ప్రకటించారు. అంటే భారత్‌కు అటు ఇటు ఉన్న రెండు మత రాజ్యాలను చైనా ఆడిస్తూ, తలనొప్పిని పెంచే ప్రయత్నం చైనా ఆరంభించింది. అయితే చైనాలో నీచమైన జీవితం గడుపుతున్న సాటి ముస్లిం(ల (ఉయిగర్లు) శ్రేయస్సు కంటే భారత్‌ను ఇరుకున పెట్టే వ్యూహమే పాకిస్తాన్ అనే పాత మత రాజ్యానికీ, కొత్తగా ఆవిర్భవించబోతున్న మత బాంగ్లాకు కూడా ముఖ్యమని తేలింది. లేకుంటే ఉయిఘర్ ముస్లింలపై జరుగుతున్న దారుణం గురించి చైనా దౌత్యవేత్తని ఆ ఇస్లాం సంరక్షక దేశాలు ఎందుకు ప్రశ్నించలేదు?

**– జాగృతి డెస్క్**





# వారంతా దేవుళ్లను దర్శించారు, కానీ...


తిరుమల తిరుపతిలోని వేంకటేశ్వరస్వామిని, సింహాచలంలోని నరసింహుడిని, విజయవాడ కనకదుర్గమ్మను, శ్రీశైల మల్లికార్జుడిని ఇలా ఆంధ్రప్రదేశ్‌లోని పలు దేవాలయాలలో 1.5.2022 నుంచి 108మంది న్యాయమూర్తులు దర్శనం చేసుకున్నారు. తిరుమల ఆలయాన్ని అత్యంత తరచుగా సందర్శించే వారిలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి. రమణ ఉన్నారు.

అయినప్పటికీ, వీరెవరికీ కూడా ఒక చిత్రమైన విషయం గుర్తురాకపోవడం విషాదకరం. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం సెక్యులర్ అయినప్పుడు, ముస్లింలు మసీదులను, క్రైస్తవులు చర్చిలను నిర్వహించుకునేందుకు అవకాశం ఇచ్చినప్పుడు, హిందూ ఆలయాలను మాత్రమే ప్రభుత్వ పాలనలో నిర్వహణలో ఉండటమేమిటన్న సందేహం ఎవరికీ రాకపోవడం ఆశ్చర్యం కలిగించక మానదు.

ఇస్లాం, క్రైస్తవం హిందువులను కబళించడానికి యత్నిస్తున్న నేపథ్యంలో హిందువుల రక్షణ కోసం, హిందూ మత ప్రచారం కోసం ఈ ఆలయానికి వచ్చే ఆదాయాన్ని కానీ, ఇతర వనరులను కానీ ఉపయోగించకపోవడమే కాక ఈ ఆలయాల నిర్వహణను, ట్రస్టు బోర్డులను రాజకీయ నాయకులతో నింపేయడం చూసి హిందువులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

ఈ ఆలయాలను సందర్శించిన న్యాయమూర్తులలో మానవ హక్కుల పేరుతో తీవ్రవాదుల కేసులను కూడా సుమోమోటోగా చేపట్టినవారున్నారు. కానీ, ఇంత గొప్ప వివేకవంతులు కూడా ఆలయ నిర్వహణ ప్రభుత్వం చేతుల్లో ఎందుకుందన్న ప్రశ్న వేయలేదు.

కనుక, హిందువుల పట్ల ఈ వివక్షను గమనించి, సుమోటోగా ఈ అంశాన్ని చేపట్టి, ఆలయ నిర్వహణ నుంచి తప్పుకోవలసిందిగా ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసేందుకు సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు హిందువులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ ఆలయాలను తగిన చట్టం ద్వారా హిందువులతో ఏర్పాటు చేసిన సంస్థలకు అప్పగించాలి అని కోరుకుంటున్నారు.



**డా॥ టి. హనుమాన్ చౌదరి**
ప్రజ్ఞాభారతి చైర్మన్,
భారతీయ ధర్మరక్షణ సమాఖ్య కన్వీనర్

**“హైజాకర్లు నవ్వినప్పుడల్లా మేం కూడా నవ్వేవాళ్లం. వాళ్లు కంగారు పడితే మేం కూడా కంగారు పడేవాళ్లం” చరిత్ర ప్రసిద్ధమైన కాందహార్ హైజాకింగ్ ఉదంతం గురించి తరువాత ఎప్పుడో కెప్టెన్ దేవీశరణ్ జగ్గియా న్యూయార్క్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మాట చెప్పారు. దురదృష్టం ఏమిటంటే, ఆ ఉదంతం మీద ఓటీటీ సిరీస్ తీసినవాళ్లు కూడా ప్రేక్షకులను హైజాక్ చేశామనే అనుకుంటున్నారు. తాము ఏది చూపితే అది చూస్తూ, అదే నిజమని, నమ్మాలని వారి ఉద్దేశం. నవ్విస్తే నవ్వాలి. ఏడిపిస్తే ఏడవాలి. కానీ ఇది బయటి ప్రపంచం. ఒక విమానాన్ని హైజాక్ చేసినంత సులభంగా ప్రపంచాన్ని హైజాక్ చేయలేరు. ఫలితమే ఐసీ 814 కాందహార్ హైజాక్ ఇతివృత్తంగా నిర్మించిన ఓటీటీ సిరీస్ మీద వచ్చిన విమర్శల వెల్లువ.**




అభ్యంతరాల మీద సెప్టెంబర్ 3న స్వయంగా వచ్చి వివరణ ఇవ్వవలసిందిగా నెట్‌ఫ్లిక్స్ ఇండియా అధిపతి మోనికా షెర్గిల్‌ను సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

సమీప గతాన్ని కూడా దారుణంగా వక్రీకరించి, ఆ వక్రీకరణకే క్రియేటివ్ లిబర్టీస్ అని పేరు పెడితే ఎవరికైనా జుగుప్స కలిగిస్తుంది. ఇటీవల కాలంలో ఇలాంటి ధోరణి సినిమా, ఓటీటీ, టీవీ సీరియల్స్‌లలో మరీ బరితెగించిన రీతిలో కనిపిస్తున్నది. ఐసీ 814 కాందహార్ హైజాక్ నెట్‌ఫ్లిక్స్ సిరీస్ కూడా ఇంతే. అనుభవ్ సిన్హా దీని దర్శకుడు. నిజమే దీని మీద హిందువులు, హిందూ సంఘాలు ఆగ్రహిస్తున్నాయి. ఇది ధర్మాగ్రహం. హిందూ జాతీయవాదులు దుయ్య బడుతున్న మాట నిజం. సిద్ధాంతాల పేరుతో, డబ్బు కోసం, లేదంటే ఇతర ప్రయోజనాల కోసం క్రియేటివ్ లిబర్టీస్ పేరుతో ఎవరికి తోచినట్టు వాళ్లు వాస్తవాలను వక్రీకరించుకుంటూ పోతే ఎలా? వక్రీకరణ ఆ స్థాయిలోనే ఉంది కాబట్టి ఐసీ 814సిరీస్ మీద దాడి తప్పలేదు. చాలామంది ఈ సిరీస్‌ను బహిష్కరించ మని పిలుపునివ్వడానికి కారణం అదే. నిషేధం విధించాలన్న నినాదాలు కూడా వినిపిస్తున్నాయి. హైజాకర్లంతా ముస్లింలని ఈ చిత్రానువాదంలో ఎక్కడా వెల్లడించలేదు. వాళ్లు హిందువుల పేరుతోనే సిరీస్ అంతా కనిపిస్తారు. అదే హిందువుల మనోభావాలను గాయపరిచింది.

ఒక దృశ్యంలో దొంగపేర్లతో పిలుచుకుంటారు. అవేమిటి? బోలా, శంకర్. దీనిమీద సామాజిక

---

డిసెంబర్ 24,1999 సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మొదలైన ఐసీ–814 ఎయిర్ బస్ 300 ఎయిరిండియా విమానం హైజాక్ ఉదంతం డిసెంబర్ 31న ముగిసింది. ఉగ్రవాదంతో భారత్ చేస్తున్న సుదీర్ఘ యుద్ధంలోని ఈ ఉదంతం చరిత్ర ప్రసిద్ధమైంది. ఇదే ఇతివృత్తంగా ‘ఐసీ 814: ది కాందహార్ హైజాక్’ పేరుతో నెట్‌ఫ్లిక్స్‌లో సిరీస్‌గా వెలువడింది. ఆగస్ట్ 29న ప్రపంచంతో పాటు మన దేశం మీద పడింది. వారం పాటు సాగిన హైజాక్ ఉదంతం ముగ్గురు కరుడగట్టిన ఉగ్రవాదులను విడిపించేందుకు నాటి అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం అంగీకరించడంతో ముగిసింది. విమానంలో ఉన్న 179 ప్రయాణికులలో ఒకరిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. మిగిలిన వారు సురక్షితంగా బయటపడ్డారు.

విమానం నేపాల్‌లోని త్రిభువన్ విమానాశ్రయం నుంచి బయలుదేరి, ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తుండగా హైజాక్‌కు గురైంది. ఆ సాయంత్రం సరిగ్గా గం.4లకు 11 మంది సిబ్బంది, 179 ప్రయాణికులతో బయలు దేరింది. గం. 4.39కి విమానం భారత గగనత లంలో ప్రవేశించింది. కాక్‌పిట్‌లో ఉన్నవారు కాఫీ, టీ తాగుతున్నారు. అప్పుడే ఒక ఎర్ర ముసుగు ఆగంత కుడు చొరబడడంతో స్టివార్డ్ అనిల్ శర్మ అక్కడ నుంచి బయటకు వచ్చేశారు. ఆగంతకుడి ఎడమ చేతిలో గ్రెనేడ్, కుడిచేతిలో రివాల్వర్ ఉన్నాయి. మొత్తం ఐదుగురు– చీఫ్, డాక్టర్, బర్గర్,భోలా, శంకర్

## ఆ వారం రోజులు...

అనే నకిలీ పేర్లతో హైజాకర్లు ప్రవేశించారు. మార్చి 1,2000 తేదీన నాటి విదేశ వ్యవహారాల శాఖ మంత్రి జస్వంత్ సింగ్ పార్లమెంట్‌లో ఇచ్చిన ప్రకటన ప్రకారం ఢిల్లీలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు విమానం హైజాక్ అయినట్టు సాయంత్రం గం. 4.56లకు తెలిసింది. హైజాకర్లు విమానాన్ని పాకిస్తాన్‌లోని లాహోర్‌కు మళ్లించమని ఆదేశించారు. కానీ లాహోర్‌లో దింపేందుకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిరాకరించింది. దీనితో రాత్రి ఏడు గంటలకు విమానం అమృత్‌సర్ చేరుకుంది. ఇంతలోనే కేంద్ర నిఘా వర్గాల పెద్దలు, కేంద్ర మంత్రులు రకరకాల ఆలోచనలు చేశారు. అయితే 47 నిమిషాలు గడవగానే విమానం గాలిలోకి లేచి, రాత్రి 8.01గం.లకి లాహోర్‌లో దిగింది. ఆపై రాత్రి 10.32కి అఫ్ఘానిస్తాన్‌లోని కాబూల్ బయలుదేరింది. కానీ కాబూల్ వెంటనే తమ అశక్తత తెలియచేసింది. రాత్రి వేళ విమానాలు దిగడానికి అక్కడ సదుపాయం లేదు. దీనితో దుబాయ్ వైపు మళ్లింది. డిసెంబర్ 25 అర్ధరాత్రి 1.32కు అక్కడ దిగింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధికారులకు, హైజాకర్లకు చర్చలు జరిగిన తరువాత 27 మందిని అక్కడ విడుదల చేశారు. ఈ మధ్యలోనే గొడవ జరిగి హైజాకర్ల చేతిలో దారుణంగా కత్తిపోట్లకు గురై మరణించిన రుపిన్ కత్యాల్ భౌతికకాయాన్ని కూడా అక్కడ



# నెట్‌ఫ్లిక్స్‌కు ఐఎస్ఐ అంటే ఎందుకు ప్రేమ?

మాధ్యమాలలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిరీస్ చూసినా, చూడకపోయినా ఒక అభిప్రాయం మాత్రం బలపడింది. ఈ సిరీస్ ఐసీ 814 కాందహార్ హైజాకర్లు హిందువులేనని చిత్రించాడని, ఆ విధంగా హిందువుల మీద ఉగ్రవాదుల ముద్ర వేశారని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇక హిందూ సంఘాలు, హిందువులు ఏది ప్రతిపాదించినా తప్పనిసరిగా వ్యతిరేకించే ఉదారవాద ముఠా యథా ప్రకారం కొన్ని పడికట్టు పదాలతో సిరీస్‌ను ఆకాశాని కెత్తుతోంది. అందులో రియలిజం ఇబ్బడిముబ్బడిగా ఉందట. ఒక వాస్తవ గాథను తెరకెక్కించడానికి దృఢ నిశ్చయంతో ప్రయత్నం జరిగిందట. కానీ హిందూ సంఘాలకు, లేదా బీజేపీకి చెందని వారు కూడా ఈ సిరీస్ నిండా అబద్ధాలేనని, కాస్త కూడా పరిశోధన లేదని, ఆఖరికి కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఎలా ఉంటాయో కూడా తెలియని అజ్ఞానులు ఈ సిరీస్ నిర్మించారని విమర్శిస్తున్నారు.

ఈ సిరీస్‌లో రెండు కోణాలు ఉన్నాయి. ఒకటి– హైజాక్ అయిన విమానం లోపల ఏం జరిగింది? ఎలా జరిగింది? అన్న చిత్రణ. దీనికి దర్శకుడు ఆనాటి పైలట్ జ్ఞాపకాల మీద ఎక్కువ ఆధార పడ్డాడు. అయితే ఆనాటి ప్రత్యక్ష సాక్షుల జ్ఞాపకాలన్నీ ఒకే విధంగా లేవు. ఇందులో ఎంతో కొంత నిజాయతీ ఉందని కొందరు అంటున్నా, రెండో కోణం అభూత కల్పనలతో, అవగాహన లేమితో నిర్మించారని చెబుతున్నారు. అసంబద్ధంగా, పిల్లచేష్టలా ఉందని కూడా చెప్పవచ్చు. పైగా అన్నీ అబద్ధాలు. కచ్చితంగా చెప్పాలంటే ఈ సిరీస్ ఐఎస్ఐ ప్రచారం కోసం ప్రపంచం మీదకి వదిలిపెట్టిన ఖరీదైన చిత్రీకరణ అన్న తీవ్ర విమర్శ కూడా వచ్చింది.

ఈ సిరీస్‌లో హైజాకర్లు హిందూ పేర్లనే ఉపయోగించుకున్నారు. నిజంగా జరిగింది అదేనని అంగీకరించవచ్చు. కానీ ఈ షో మొత్తం వారి అసలు పేర్లు, అంటే ముస్లిం పేర్లు ఎక్కడా ఎందుకు చెప్పలేదు? ఇంకా చెప్పాలంటే ఎందుకు దాచి పెట్టారు? నాటి హైజాకర్ల పేర్లు ఇప్పటికీ మరుగున ఉండిపోయాయని అనుకోవడం అజ్ఞానమే. ఎందుకంటే నాడే కేంద్ర ప్రభుత్వం ఆ ఐదుగురు హైజాకర్ల పేర్లు వెల్లడించింది. ఆ పేర్లు– సన్నీ అహ్మద్ ఖాజీ, షకీర్, మిస్త్రీ జహూర్ ఇబ్రహీం, షహీద్ అఖ్తర్ సయద్, ఇబ్రహీం అతార్. అంతేకాదు,

---

దింపారు. అక్కడ దిగిన ప్రయాణికులను ప్రత్యేక విమానంలో తిరిగి భారత్‌కు తీసుకువచ్చారు.

ఉదయం 6.20కి అక్కడ నుంచి బయలుదేరిన విమానం 8.33కి కాందహార్ విమానాశ్రయానికి చేరింది. అప్పటి నుంచి, అంటే డిసెంబర్ 25 నుంచి, హైజాకర్ల డిమాండ్లు నెరవేరి, హైజాక్ ముగిసే వరకు అంటే డిసెంబర్ 31 వరకు అక్కడే ఉంది. డిసెంబర్ 27, 31 మధ్య హైజాకర్లకు, భారత ప్రభుత్వానికి మధ్య చర్చలు జరిగాయి.

భారత్ అదుపులో ఉన్న 36 మంది ఉగ్ర వాదులను విడుదల చేయాలని మొదట హైజాకర్లు షరతు పెట్టారు. అందులో మసూద్ అజహర్ ఒకడు (అప్పుడు విడుదలైన తరువాత కూడా అతడు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగించాడు. 2019 పుల్వామా దాడిలో ఇతడి హస్తం ఉంది. జైష్ ఎ మహమ్మద్ స్థాపకుడు ఇతడే). హర్కత్ ఉల్ ముజాహుదీన్ నాయకుడు సజాద్ అఫ్ఘాని శవపేటికను కూడా అడిగారు. దీనితో పాటు 200 మిలియన్ అమెరికా డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే అప్పుడు అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం శవపేటిక, 200 మిలియన్ డాలర్లు కోరడం ఇస్లాంకు వ్యతిరేకమని చెప్పడంతో ఆ డిమాండ్లను హైజాకర్లు ఉపసంహరించుకున్నారు. నిజానికి అప్పటికి తాలిబన్ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించలేదు. ఉగ్రవాదులను అప్పగించమని



అడగడం కూడా ఇస్లాంకు వ్యతిరేకమని చెప్పినా, దానిని మాత్రం హైజాకర్లు అంగీకరించలేదు. చివరికి మసూద్ అజహర్, ముష్తాక్ జర్గార్, ఒమర్ షేక్‌లను భారత ప్రభుత్వం విడుదల చేసింది. ప్రయాణికులు, సిబ్బంది రెండు ప్రత్యేక విమానాలలో డిసెంబర్ 31న వెంటనే ఢిల్లీ చేరారు. జనవరి 1, 2000న హైజాక్ అయిన విమానం భారత్‌కు చేరింది. ఈ విమానంలోనే ఒక అజ్ఞాత ప్రయాణికుడు ఉన్నారు. పేరు శశిభూషణ్ సింగ్ తోమర్. అయితే ఈయన పేరును అధికారులు వెల్లడించలేదు. సీట్ 16సి లో ఉన్న ఆయన ఎవరో తెలిసి ఉంటే హైజాకర్లు కచ్చితంగా చంపి ఉండేవారే. ఆయన ఖట్మాండులోని భారత దౌత్య కార్యాలయంలో నియమించిన తొలి కార్యదర్శి. నిజానికి ఆయన రా సభ్యుడు. అప్పుడు నేపాల్‌లో విస్తృతంగా సాగుతున్న ఉగ్ర కార్యకలాపాలపై ఒక కన్నేసి ఉంచడం ఆయన విధులలో ఒకటి. ఈయన ఆసుపత్రిలో ఉన్న తన భార్యను చూడడానికి భారత్‌కు బయలుదేరారు.

తరువాత ఒక సందర్భంలో భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. బొంబాయిలో అరెస్టయిన నలుగురు ఐఎస్ఐ సభ్యుల కథనం ప్రకారం హైజాక్ పథకమంతా హర్కత్ ఉల్ మహమ్మద్ సంస్థ చేసింది. కానీ వెనుక ఉన్నది మాత్రం ఐఎస్ఐ. హైజాకర్లు ఐదుగురు పాకిస్తానీలే. అప్పటికి పాకిస్తాన్‌లోనే ఉండవచ్చు కూడానని చెప్పారు. ★

వీళ్లంతా పాకిస్తాన్ పౌరులేనన్న వాస్తవాన్ని కూడా ఎక్కడా చెప్పలేదు. హైజాక్ జరిగిన రెండో రోజునే భారత నిఘా వర్గాల వారు హైజాకర్లంతా పాకిస్తానీయులేనని, పాకిస్తాన్‌లో వారు ఏయే ప్రాంతాలకు చెందినదీ కూడా వెల్లడించారు. కానీ హైజాకర్లంతా అఫ్ఘానిస్తాన్ నుంచి వచ్చారని చెప్పడానికి చేసిన ప్రయత్నం కూడా అస్పష్టంగానే ఉంది. అలాగే వీళ్లని అల్ కాయిదా మనుషులుగా చిత్రించడానికి చేసిన ప్రయత్నం కూడా అసహజంగా ఉంది. పైగా హైజాక్ అంతా ఒసామా బిన్ లాడెన్ వేసిన భారీ ప్రణాళికలో భాగంగా చిత్రించడం మరొకటి. నిజం చెప్పాలంటే, ఆనాటికి ఐఎస్ఐ సాధారణ స్థాయి సంస్థగానే ఉంది. భారతదేశంతో చిరకాలంగా పాకిస్తాన్ చేస్తున్న పరోక్షయుద్ధంలో భాగంగానే ఈ హైజాక్‌ను ఐఎస్ఐ నిర్వహించిందని చెప్పడం అబద్ధం. అంటే బిన్‌లాడెన్‌కు ఐఎస్ఐ సహకరించింది.

ఈ హైజాక్ సమీప గతంలోని ఘటన. పాతికేళ్ల క్రితం జరిగింది. కాబట్టి ఈ కాలంలో చాలా వాదనలు, అంచనాలు, కుట్ర సిద్ధాంతాలు వెలువడినాయి. అందులో, హైజాక్ పథకం గురించి భారత నిఘా వర్గాలకు ముందే తెలిసి, విమానం గాల్లోకి లేవకుండా చేయడానికి ప్రయత్నం జరిగిందన్న వాదన ఏనాడూ ఎవరూ చేయలేదు. అది ఇందులో కనిపించింది. ఇంతకు మించిన అబద్ధం లేదు. అలాగే హైజాక్ కుట్ర గురించి సమాచారం సేకరించడానికి నేపాలీలను (ఈ విమానం నేపాల్‌లోని త్రిభువన్ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరిన సంగతి తెలిసిందే) హింసించినట్టు చిత్రించడం కూడా అభూత కల్పన.

హైజాక్ దరిమిలా ఢిల్లీకి కబురు అందిన తరువాత జరిగిన ఘటనల చిత్రీకరణ, వాటి కూర్పు కేవలం 12 ఏళ్ల పిల్లలు ఎవరో రాసి పడేసినట్టే ఉందన్న విమర్శ తీవ్రమైనది. అన్నింటికంటే చిత్రం,





ఈ చిత్రానువాదం చేసిన వారికి మంత్రిత్వ శాఖ కార్యాలయం స్వరూపం గురించి కూడా తెలియదు. విదేశ వ్యవహారాల మంత్రి కార్యాలయం రూపకల్పన చేసిన తీరు ఇదే చెబుతుంది. భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అని రాసిన పెద్ద సైన్‌బోర్డు కింద ఆ మంత్రి (జస్వంత్ సింగ్) కూర్చుని ఉన్నట్టు చిత్రించడం మరీ ఎబ్బెట్టుగానే ఉంది. ఆయన విదేశాంగ మంత్రిలా లేడు. పాస్‌పోర్టు కార్యాలయాలలో రిసెప్షనిస్టులా ఉన్నాడన్న విమర్శ వచ్చింది. హైజాకర్లతో విదేశాంగ మంత్రే అంతా చర్చించాడని చెప్పడం కూడా అభూత కల్పన. రక్షణ వ్యవహారాలకు సంబంధించి విదేశాంగ మంత్రి పాత్ర పరిమితం. కాబట్టి హైజాకర్లతో లావాదేవీలలో ఆయననే కీలకం చేయడం అవగాహన లోపం. 1999లో వార్తాపత్రికల కార్యాలయాలు ఎలా ఉండేవో, పత్రికలు ఎలా ఉన్నాయో కూడా కనీస పరిశోధనచేయలేదు.

సిరీస్ పూర్తయిన తరువాత ఎవరికైనా వచ్చే అభిప్రాయం–లేదా దర్శక నిర్మాతలు ఇచ్చిన సందేశం ఒకటే అనిపిస్తుంది. హైజాక్ డ్రామా మొత్తం అల్ కాయిదా, అఫ్ఘానిస్తాన్‌లకు చెందినదేనని చెప్పదలిచారా? హైజాక్ విజయవంతమై, ముగ్గురు ఉగ్రవాదులను విడిపించుకున్న తరవాత విజయోత్సవం జరుపుకుంటారు. దానికి బిన్ లాడెన్ వస్తాడు. అక్కడ ఐఎస్ఐ ప్రస్తావన కూడా రాదు.

నిజానికి ఈ హైజాక్ కుట్ర వెనుక ఉన్నవాడు మసూద్ అజహర్ సోదరుడు. భారతదేశంలో ఒక జైలులో ఉన్న తన అన్నను విడిపించడానికి అతడే ఈ పథకం వేశాడు. హైజాక్ జరిగిన రెండోరోజున ఈ సమాచారం భారత్‌కూ, ఇక్కడి నిఘా వర్గాలకూ అందింది. ప్రయాణికులను వదిలిపెట్టాలంటే భారత్ వదిలిపెట్టవలసిన మిగిలిన ఇద్దరూ కూడా పాకిస్తానీ ఉగ్రవాదులే. అందులో ఒకడు ఒమర్‌షేక్. ఇతడు పాకిస్తాన్‌లో పేరు మోసిన డేనియల్ పెర్ల్ కిడ్నాప్ కేసులో ఉన్నాడు. మరొకడు ముష్తాక్ జర్గర్. కశ్మీర్‌లో హింసకు ఇతడినే ఐఎస్ఐ ప్రయోగించింది. ఈ ముగ్గురు భారత్ జైళ్ల నుంచి బయటపడిన తరువాత పాకిస్తాన్ చేరుకోవడానికి సహకరించినవారు తాలిబన్. పాకిస్తాన్‌లో వీళ్లందరికీ ఘనస్వాగతం లభించింది. తన గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభకు మసూద్ అజహర్ హాజరయ్యాడు కూడా. ఇంత జరిగినా, వాస్తవాలు చెప్పడానికి, హైజాకర్ల అసలు పేర్లు చెప్పడానికి సిరీస్ దర్శక నిర్మాతలకు ఎందుకు మొహమాటం? ఐఎస్ఐ పేరు పెద్దగా రాకుండా అంతా అఫ్ఘాన్, తాలిబన్‌ను అడ్డం పెట్టుకుని ఎందుకు నడిపారు? ఆ క్రమంలో ఇన్ని అబద్ధాలు ఎందుకు చూపించారు?

ఇంకొన్ని కీలక అంశాలు కూడా విమర్శకులు లేవనెత్తుతున్నారు. అందులో ఒకటి ఈ సిరీస్‌కు కథను అందించిన బ్రిటిష్ జర్నలిస్ట్ అడ్రియన్ లెవీ ఐఎస్ఐ సానుభూతిపరుడని భారత నిఘా వర్గాల అభిప్రాయం. ఈ విషయం అతడి రచన స్పైస్టోరీస్‌లో బహిర్గతమైంది. ఇందులో భారత నిఘా వ్యవస్థ రా మీద అతడు విషం కక్కాడు. ఐఎస్ఐ మీద సానుభూతి ఒలకబోశాడు. అప్పటి ఆ ఘటనలో ఉన్నవారు, ప్రత్యక్ష సాక్షులు చాలామంది కన్ను మూసినా ఇంకా పలువురు కీలక వ్యక్తులు మన మధ్య ఉన్నారు. అప్పుడు రా అధిపతిగా పనిచేసిన ఏఎస్ దౌలత్ వారిలో ఒకరు. ఆ ఉదంతంలో కీలక పాత్ర పోషించిన వారు అజిత్ ధోవల్. ఇంకా ఆనంద్ అమీ అనే ఉన్నతోద్యోగి కూడా ఉన్నారు. చిత్రంగా వీరిలో ఎవరినీ దర్శక నిర్మాతలు సంప్రతించలేదు. ఇవన్నీ చూస్తే వాస్తవాలను వదిలిపెట్టి ఐఎస్ఐని కాపాడేపనిని నెట్‌ఫ్లిక్స్ ఎందుకు తీసుకున్నది అన్నదే పెద్దప్రశ్న. మొత్తానికి నెట్‌ఫ్లిక్స్ వైస్ ప్రెసిడెంట్ (కంటెంట్) షేర్గిల్ వచ్చి వివరణ ఇచ్చారు. తరువాత ఆనాటి హైజాకర్ల పేర్లు డిస్‌క్లెయిమర్ పేరుతో వెల్లడించారు. అయితే ఇది భారతదేశంలో మాత్రమే వెలువడుతున్నదని, విదేశాలలో కనిపించడం లేదని వినికిడి. కాబట్టి నెట్‌ఫ్లిక్స్‌కు ఈ డోసు కూడా చాలలేదా?

– జాగృతి డెస్క్



# బ్రూనై సుల్తాన్‌ను కలుసుకున్న ప్రధాని మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే బ్రూనైలో పర్యటించడం పలువురికి ఆశ్చర్యాన్ని కలిగించింది. తూర్పు, ఆగ్నేయ ఆసియా దేశాలలో అత్యంత చిన్న దేశమైన బ్రూనైలో ప్రధాని పర్యటించడానికి కారణం అది వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైంది కావడమే. దక్షిణ చైనా సముద్రంలోకి ప్రవేశించే ముందు ఈ దేశాన్ని దాటి వెళ్లవలసిందే. ఈ క్రమంలో చైనాను కట్టడిట్టం చేయాలంటే ఎంత చిన్నదేశమైనా దానితో స్నేహం చేయడం అవసరం ఈ క్రమంలోనే ఈ ప్రాంతంతో సంబంధాలను బలోపేతం చేసుకొని, శాంతి సుస్థిరతలను సాధించాలన్న భారత విధానంలో భాగంగానే ఈ పర్యటన జరిగింది.

ఒక భారతీయ ప్రధాని ఆగ్నేయాసియా దేశమైన బ్రూనైలో ద్వైపాక్షిక పర్యటనను నిర్వహించడం ఇదే తొలిసారి కావడంతో ఈ పర్యటన ప్రాముఖ్యత సంతరించుకుంది. తన పర్యటనలో భాగంగా బ్రూనై సుల్తాన్ హస్సనల్ బోల్కియాను ప్రధాని మోదీ కలుసుకున్నారు. ఎలిజిబెత్ రాణి–2 తర్వాత ప్రపంచంలోనే సుదీర్ఘకాలం రాచరికంలో కొనసాగుతున్న వ్యక్తి సుల్తాన్ బోల్కియానే కావడం విశేషం. దాదాపు 30బిలియన్ డాలర్ల నికర సంపద కలిగిన సుల్తాను ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తి.

“గౌరవ సుల్తాన్ హాజీ హస్సనల్ బోల్కియాను కలుసుకోవడం సంతోషంగా ఉంది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకునే దిశగా విస్తృతమైన అంశాలపై చర్చించాం. వాణిజ్య సంబంధాలను, వ్యాపార లంకెలను, ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలను విస్తరించాలని నిర్ణయించి” నట్టు ప్రధాని మోదీ ఎక్స్‌పై పోస్ట్ చేశారు. వ్యవసాయం, పరిశ్రమ, ఫార్మా, ఆరోగ్యం, సాంకేతికత, సైబర్ సెక్యూరిటీ రంగాలలో పరస్పరం సహకరించుకోవడం పై ఇరు దేశాలూ దృష్టి పెడతాయని ప్రధాని అన్నారు. ఇరు దేశాలూ కూడా పలు ఎంఒయులపై సంతకాలు చేశాయి. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బ్రూనైలో ఒకనాటి ప్రముఖ ప్రాంతమైన ఒమర్ ఆలీ సయిపుద్దీన్ మసీదును సందర్శించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్యాలెస్‌గా చోటు సంపాదించుకున్న, సుల్తాన్ అధికారిక నివాసమైన నూరుల్ ఇమాన్ పాలెస్‌లో ప్రధానికి సుల్తాన్ లంచ్ ఇవ్వనున్నారు. ఇస్తానా నూరుల్ ఇమాన్ పాలెస్‌లో దాదాపు 38 రకాల పాలరాతితో నిర్మించిన 1,788 గదులు, 257 బాత్‌రూములు, 44 మెట్లు ఉన్నాయని ప్రసిద్ధి. రెండు దేశాల పర్యటనలో భాగంగా బ్రూనై నుంచి ప్రధాని సింగపూర్ వెళ్లారు. ★

# చాముండి కొండలకు కొత్త సొబగులు





ప్రఖ్యాత చాముండేశ్వరి అమ్మవారి ఆలయం ఉన్న చాముండి కొండల మీద ధూమపానం, మద్యపానం, గుట్కా, కిల్లీ వంటి వాటిని పూర్తిగా నిషేధించారు. త్వరలోనే ప్లాస్టిక్ నిషిద్ధ ప్రాంతంగా కూడా చేయనున్నారు. చాముండేశ్వరి ఆలయం లోపల ఫోటోగ్రఫీని కూడా నిషేధించారు. సెల్‌ఫోన్‌లను స్విచాఫ్ చేయవలసి ఉంటుంది. ఐదేళ్ల కాలపరిమితిలో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయవలసిందిగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులను సెప్టెంబర్ 3న ఆదేశించారు. చాముండేశ్వరి క్షేత్ర అభివృద్ధి ఆథారిటి తొలి సమావేశం జరిగిన తరువాత ముఖ్యమంత్రి ఈ విషయాలు తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ‘ప్రసాద్’ పథకం (పిలిగ్రిమేజ్ రిజువనేషన్ అండ్ స్పిరుట్యువల్ అగ్‌మెంటేషన్ డ్రైవ్) చాముండి కొండల మీద ఐదు దేవాలయాల అభివృద్ధికి అదనంగా రూ. 11 కోట్లు విడుదల చేస్తామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు. అయితే ఒక మెలిక మాత్రం పెట్టారు. ఆలయ ప్రవేశానికి ప్రత్యేక దుస్తులంటే ఏమీ లేవనీ, అన్ని కులాలు వారు, మతాల వారు కూడా సందర్శించవచ్చునని ప్రకటించారు.

చాముండేశ్వరి ఆలయానికి వేయేళ్ల చరిత్ర ఉంది. ఒకనాడు చిన్న ఆలయమే అయినా, కాలక్రమంలో పెద్ద పుణ్యక్షేత్రంగా ఆవిర్భవించింది. క్రీస్తుశకం 1399లో వడయార్ వంశీకులు మైసూరు పాలకులు అయిన తరువాత ఎక్కువ అభివృద్ధి జరిగింది. దసరాలకు నిత్యం వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు కాబట్టి, వారి సౌకర్యాలు కోసం చాముండేశ్వరి క్షేత్ర అభివృద్ధి అథారిటీని ఏర్పాటు చేశారు. ఇప్పటికే కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయి కూడా. ఈ కొండల మీద చాముండేశ్వరి అమ్మవారి ఆలయం కాకుండా, మరొక 24 ఆలయాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఈ ఆథారిటీ పరిధిలోకి తీసుకువచ్చారు. ★

## భారత్‌లో దాక్కున్న ఆవామీ ఎంపీ





గత ఏడాది దుర్గపూజ గురించి నోటికి వచ్చినట్టు మాట్లాడి, హేళన చేసిన బాంగ్లాదేశ్‌లోని కొమిల్లా–6 నియోజకవర్గపు ఎంపీ బహుద్దీన్ బహార్ చివరకు భరతమాత కాళ్లు పట్టుకొని, ఆశ్రయం పొందక తప్పలేదు. తన కుమార్తె తహసీన్ బహార్ సుచానాతో కలిసి హింసాత్మకంగా మారిన బాంగ్లాదేశ్ నుంచి అతడు పారిపోయి వచ్చాడు. అతడు అవామీలీగ్‌కు చెందినవాడు కావడంతో దాడి చేసేందుకు కొందరు నిరసనకారులు వెతుకు తున్నారన్న వార్తలు రావడంతో బహుద్దీన్ చట్ట వ్యతిరేకంగా భారత్‌కు పారిపోయి వచ్చాడు. అతడు ప్రస్తుతం కోల్‌కతాలోని ఒక రాజకీయ నాయకుడి ఇంట్లో రోజుకు రూ. 10వేలు చెల్లించి ఉంటున్నట్టు వార్తలు వచ్చాయి. గత ఏడాది దుర్గపూజ (అక్టోబర్ 4, 2023) సందర్భంగా దానిని 'మద్జుక్తో పూజ' (మద్యం పూజ) అంటూ బహార్ అభివర్ణించడంతో, అతడి అనుచరులు హిందువులపై దాడిచేశారు. అంతే కాదు, మద్య సేవనం తగ్గితే, పూజా పండాళ్ల సంఖ్య కూడా తగ్గుతుందని వ్యాఖ్యానించాడు. అతడి వ్యాఖ్యలకు నిరసనగా ప్రదర్శన నిర్వహిస్తున్న హిందువులపై దాడి చేసిన ఛాత్ర లీగ్, జుబో లీగ్ సభ్యులే అతడి నివాసాన్ని నిరసనకారులు తగలబెట్టడంతో హిందూ భారతదేశంలో తలదాచుకోక తప్పకపోవడం గొప్ప విషాదం. ★

## శుక్రవారం నమాజుకు సమయం రద్దు




వలసవాద చట్టాల అవశేషాలను ఒక్కొక్కటిగా తొలగిస్తూ వస్తున్న అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తాజాగా, అస్సాం అసెంబ్లీలో శుక్రవారం నాడు రెండుగంటల నమాజు బ్రేకును రద్దు చేశారు. ఈ చర్యను చారిత్రకమైనదిగా అభివర్ణిస్తూ, వలసవాద ఆచరణలను వదిలి, ఉత్పాదకతను ప్రోత్సహించే దిశగా ఒక అడుగు అని అన్నారు. ఈ పద్ధతిని 1937లో ముస్లిం లీగ్‌కు చెందిన సయ్యద్ సాదుల్లా ప్రవేశపెట్టిన విషయాన్ని పట్టి చూపారు. ఈ నిబంధన పార్లమెంటు ఉభయ సభల్లో కానీ, ఇతర రాష్ట్రాల అసెంబ్లీలలో కానీ లేదనే విషయం తమ అధ్యయనంలో వెల్లడైందని, కనుక ఇక్కడ కూడా దానినే అనుసరించాలనుకుంటున్నామని హిమంత స్పష్టం చేయడంతో ప్రతిపక్షాలు తలొగ్గవలసి వచ్చింది.

కాగా, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు రెండుగంటల బ్రేక్‌ను హిమంత రద్దు చేయడంపై సంబంధం లేని ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. హిమంత చౌకబారు ప్రచారాన్ని కోరుకుంటున్నారని, యోగి ఆదిత్యనాథ్ బుల్‌డోజర్లను ఉపయోగించుకుంటుంటే, ఇతడు ప్రార్థనలను నిలిపివేస్తున్నాడని, అతడు యోగికి చైనీస్ వర్షన్ అంటూ చేసిన విమర్శల కారణంగా తాము చేపట్టిన పని ఆగదని హిమంత స్పష్టం చేశారు.

ఇప్పటికే, అతడు లవ్‌జిహాద్‌కు పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష, అన్య మతాలకు భూమిని అమ్మేందుకు ముఖ్యమంత్రి అనుమతి, ప్రభుత్వోద్యోగాలలో స్థానికతకు ప్రాధాన్యం సహా పలు నూతన చట్టాలను హిమంత ప్రకటించి ఉన్న సంగతి తెలిసిందే. ★

## మావోయిస్టు పీఓజీపై ఎన్‌ఐఎ దాడులు




దేశంలో మావోయిస్టు ప్రభావాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విధానంలో భాగంగా పలు రాష్ట్రాలవ్యాప్తంగా సిపిఐ (మావోయిస్టు) సంబంధించిన కేసులలో జాతీయ దర్యాప్తు ఏజెన్సీ (ఎన్ఐఎ) తన కార్యకలాపాలను తీవ్రతరం చేసింది. ప్రవాదం ప్రబలిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భద్రతా దళాలపై భారీ దాడి జరిపేందుకు ప్రణాళికలు రచించారన్న వార్తలు వచ్చిన క్రమంలో పలు ప్రదేశాలలో ఏజెన్సీకి చెందిన అధికారులు దాడులు నిర్వహించారు. ప్రధానంగా అనుమానిత సిపిఐ (మావోయిస్టు) పార్టీ ఓవర్ గ్రౌండ్ వర్కర్ల (ఓడబ్ల్యుజి)కు సంబంధించిన ఆవరణలపై, వారి అనుబంధ సంస్థలపై దాడులు, సోదాలు జరిగాయి. ముఖ్యంగా ఘర్షణ ఎక్కువగా ఉన్న నారాయణపూర్ జిల్లాలో ఈ సోదాలు, దాడులు జరిగాయి. ఈ ప్రాంతంలో గాలింపు చర్యలు నిర్వహిస్తున్న పోలీసు దళాలపై దాడి చేసి, వారి ఆయుధాలను హస్తగతం చేసుకునేందుకు గత ఏడాది మార్చిలో నిషేధిత గ్రూపు మద్దతుదారులు రహదారులపై గుంటలు తవ్వి, చెట్లను నరికి అడ్డంగా వేసి, రాళ్లను వేశారు. ఈ ఘటనకు సంబంధించి 35మందిపై ఎన్ఐఎ కేసు నమోదు చేసింది. ఈ దర్యాప్తు సందర్భంగానే 'మాద్ బచావో మంచ్' సంస్థ ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేయడమే కాక నిషేధిత సంస్థ నూతన శిబిరాలు ఏర్పాటు చేసుకునేందుకు తోడ్పడుతోందనే విషయం వెలుగులోకి వచ్చింది. మావోయిస్టు కేడర్లకు అవసరమైన అత్యవసర సామాగ్రిని చేరవేయడంలో ఈ అనుబంధ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. పోలీసులకు సమాచారమిచ్చే వ్యక్తిని గత ఏడాది ఎత్తుకువెళ్లి, హత్య చేయడంలో ఈ సంస్థలు కీలక పాత్ర పోషించాయన్నది కూడా ఎన్ఐఎ ఆరోపణ.

# కాంగ్రెస్‌కు ఉలుకెందుకు?




కెన్యాలోని విమానాశ్రయాన్ని ఆధునీకరించేందుకు అదానీగ్రూప్ పోటీ పడటంపై కాంగ్రెస్ అభ్యంతరాలు తెలపడం విచిత్రంగా అనిపిస్తుంటే, అసలు విషయం వినండి. ఈ ప్రాజెక్టు కోసం చైనా సంస్థలు కూడా పోటీ పడుతున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్ ఎక్స్‌పై వ్యక్తం చేసిన అభిప్రాయాలను పలువురు ఖండిస్తున్నారు. కెన్యాలో అదానీ గ్రూపుకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలు, భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారే అవకాశం ఉందంటూ ఆయన భయాన్ని వ్యక్తం చేశారు. ఆఫ్రికాలో చైనా సంస్థలతో పోటీపడి ఒక వ్యూహాత్మక విమానాశ్రయాన్ని కైవసం చేసుకోవాలనుకుంటున్న ఒక భారతీయ సంస్థను కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకోవడం పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనా సముద్ర ఆధిపత్యాన్ని అదానీ గ్రూపు సవాలు చేస్తూ అనేక పోర్టుల నిర్మాణ, ఆధునీకరణ పనులను చేపట్టిన విషయం తెలిసిందే. చైనా సిసిపితో అవగాహనా ఒప్పందాలపై సంతకం చేసిన కారణంగానే కాంగ్రెస్ అసౌకర్యానికి లోనవుతున్నట్టు కనిపిస్తోంది.

కెన్యాలోని అతిపెద్ద విమానాశ్రయమైన జోమో కెన్యట్టా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని (జెకెఐఎ)1978లో నిర్మించారు. అది కెన్యా వ్యూహాత్మక జాతీయ సంపద. కాగా, పాతబడిన ఈ విమానాశ్రయంలోని మౌలిక సదుపాయాలు ప్రాంతీయ పోటీతత్వానికి ముప్పుగా పరిణమించే అవకాశముందన్న అభిప్రాయంతో కెన్యా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (కెఎఎ) దానిని ఆధునీకరించేందుకు యత్నిస్తోంది. తొలుత పలు చైనా సంస్థలు ఈ విమానాశ్రయ మౌలికసదుపాయాల ఆధునీకరణ కోసం టెండర్లను పొందారు, కానీ అవి ఆఫ్రికన్ దేశానికి ఇవి భారీ నష్టాన్ని కలిగించడంతో కెఎఎలో రెండవ టెర్మినల్‌ను అభివృద్ధి చేసే ప్రాజెక్టును పొందే రేసులో అదానీ గ్రూపు ముందుంది. ★

# అన్యమతాల నుంచి సనాతనంలోకి పునరాగమనం



దేశంలో సనాతన ధర్మం పట్ల అవగాహన పెరుగుతోంది. సనాతనంలో ఉన్న సదాచారాలు ఎంతటి మేలు చేస్తాయో జనాలు గ్రహిస్తున్నారు. అందుకే పేదరికం కారణంగానో, మరే ఇతర కారణాల వల్లనో మతాంతరీకరణను అంగీకరించి, అన్యమతంలోకి మారిన హిందువులు ఇప్పుడు తమ స్వగృహానికి వచ్చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ రకంగా మోసపూరితంగా మతాంతరీకరణ చెందిన వారిలో సనాతనం పట్ల చైతన్యాన్ని పెంచేందుకు పలు సంస్థలు పని చేస్తున్నాయి. అందుకే దేశంలోని పలు ప్రాంతాలలో ప్రజలు తిరిగి సనాతనాన్ని స్వీకరిస్తున్నారు.

ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లోని హజారీ బాఘ్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాలోనూ మొత్తం 14 కుటుంబాలకు చెందిన 150 మంది తిరిగి సనాతనాన్ని స్వీకరించారు. వారిని తిరిగి స్వధర్మంలోకి ఆహ్వానించేందుకు యజ్ఞాలను నిర్వహించడమే కాదు, వారి పాదాలను గంగాజలంతో కడిగి మరీ నిర్వాహకులు ఆహ్వానించారు. వీరంతా కూడా గతంలో క్రైస్తవ మెషినరీలు పెట్టిన ప్రలోభాలకు లొంగి క్రైస్తవాన్ని స్వీకరించినవారే. ఈ ప్రాంతాలలో మతాంతరీకరణ తీవ్రంగా జరుగుతోందని, మారుమూల ప్రాంతాలలోకి కూడా మిషనరీలు ప్రవేశించి, చర్చీలను నిర్మించి, చట్టవ్యతిరేకంగా మతాంతరీ కరణలు చేస్తున్నాయని విశ్వహిందూ పరిషద్ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ అభిప్రాయపడ్డారు.

అంతకు ముందు మధ్యప్రదేశ్‌లోని ఇందోర్‌లో ముస్లిం సమాజానికి చెందిన ఎనిమిదిమంది వ్యక్తులు సనాతనాన్ని స్వీకరించారు. ఖజ్రానా గణేశ్ మందిరంలో జరిగిన క్రతువులులో పాల్గొని, సనాతనంలోకి అడుగిడారు. అందుకు అవసరమైన క్రతువును నిర్వహించి, ఈ వ్యక్తులను సనాతన ధర్మంలోకి తిరిగి ఆహ్వానించినట్టు విశ్వహిందూ పరిషద్ పేర్కొంది. ★

ఇదిలా ఉండగా, దంతేవాడ–బీజాపూర్ జిల్లాల సరిహద్దులలో జరిగిన ఎన్‌కౌంటర్లో భద్రతా దళాలు తొమ్మిది మంది మావోయిస్టులను హతం చేశారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లో మావోయిస్టులు తిరుగుతున్నారన్న సమాచారంతో సిఆర్‌పిఎఫ్, జిల్లా రిజర్వ్ గార్డ్ సిబ్బందితో కూడిన ఉమ్మడి దళం ఆ ప్రాంతానికి చేరుకుంది. ఈ క్రమంలో చోటు చేసుకున్న ఎదురుకాల్పులలో తొమ్మిదిమంది మావోయిస్టులు మరణించినట్టు అనంతరం భద్రతా దళాలు గుర్తించాయి.

# కార్గిల్.. పాక్ సైన్యం ఒప్పుకోలు



1999 నాటి కార్గిల్ యుద్ధంలో తమ పాత్ర ఉందని పాకిస్తాన్ ఇంతవరకు ఏనాడూ బాహాటంగా చెప్పలేదు. కార్గిల్ ఘర్షణ మొదలైన తరువాత కూడా పాకిస్తాన్ తమ సైన్యం ఇందులో ఉందని ఏనాడూ అధికారికంగా ప్రకటించలేదు. దానికి బదులు కశ్మీరీ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటంగా లేదా ముజాహిదీన్‌ల పోరుగా అభివర్ణిస్తూ ఉండేది. 1948 నాటి తొలి యుద్ధ సమయంలో వాదించినట్టే గిరిజన నాయకులు పర్వతాలను ఆక్రమిస్తున్నప్పుడు తమ సైనిక నిఘా విభాగం మౌనంగా గమనించిందని చెప్పేది. కానీ 25 సంవత్సరాల తరువాత ఇప్పుడు పాకిస్తాన్ సైన్యం కార్గిల్ యుద్ధంలో తమప్రమేయం ఉందనే అంగీకరించింది. 1948,1965, 1971, కార్గిల్ యుద్ధాలలో తమ సైనికులు త్యాగాలు ఎన్నో ఉన్నాయని ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ సెప్టెంబర్ 6వ తేదీన రక్షణ దినోత్సవంలో ఈ మాట అన్నారు. ఇంతవరకు మాజీ సైనికాధికారులే ఆ యుద్ధాలలో పాకిస్తాన్ సైన్యం ప్రమేయం గురించి అంగీకరిస్తూ ఉండేవారు. ఇంతక్రితం మాజీ సైనికాధిపతి లెఫ్టినెంట్ జనరల్ షాహిద్ అజీజ్ పాక్ సైనిక దళాలు ప్రత్యక్షంగా యుద్ధాలలో పాల్గొన్నాయనే చెప్పారు. ★

కథ

"అమ్మా అమ్మా..." చెలికత్తె కపిల నందినీదేవి మందిరంలోకి వచ్చింది.

నందినీదేవి, కపిలవస్తు మహారాజు శుద్ధోధనులవారి రాజ్యంలో ఉంటుంది.

మహారాజుగారి తనయుడు నందుడికి నందినీదేవి అన్నా, ఆమె అందమన్నా చాలా మోజు. అలాగని ఆమెకి మహారాణీ హోదా ఇవ్వలేదు. ఆ ఒక్కటి తప్ప, సకల సౌకర్యాలు, దాస దాసీజనాలూ, అంతఃపుర భోగాలూ, పట్టు వస్త్రాలు, నగలూ దేనికీ లోటు చేయలేదు.

నిలువునా నందుడి ప్రేమతో తడిసి ముద్దయ్యే నందిని అంతకన్నా ఏదీ, ఏనాడూ కోరలేదు.

నందినీదేవి ప్రధాన మందిరంలోకి అందరికీ అనుమతి లేదు. కపిల ఆమె ఇష్టసఖి. కపిల ఉద్వేగ పూరితమయిన వార్తలు నందినికి చెప్తూ ఉంటుంది.

ద్రాక్ష గుత్తులు అందిస్తూ, కదళీ ఫలాలని వలిచి ఇస్తూ, తేనెని కలిపిన పాలని అందిస్తూ కపిల చెప్పే కబుర్లు ఆ పాలకన్నా తియ్యగా ఉంటాయి. ఆ కదళీఫలం కన్నా కమ్మగా ఉంటాయి. ద్రాక్ష సారాయిలా మత్తుగా కూడా ఉంటాయి.

"అమ్మా, సిద్ధార్థులవారు, చెలికాడు చెన్నుడి సాయంతో, 'కంతక' నెక్కి, రాజభోగాలు వదిలి అడవికి నిష్క్రమించేరుటమ్మా....."


"అదేమిటీ? మళ్లీ ఎప్పుడు వస్తారు?" అయోమయంగా అడిగింది.

కపిల పకపకా నవ్వింది.

"రాదం కాదమ్మా...వారు, రాజమందిరం మీదన, ముందర చిన్న వరండా చాటునించీ, గవాక్షాలు తొలగించి, రహదారిలోంచి నడుస్తున్న కదు వృద్ధుడినీ, ఒక రోగ పీడితుడినీ, ఒక శవాన్నీ చూసేరట"

"అయితే... అవి రోజూ ఉన్నవేగా?

"ఏమోనమ్మా సిద్ధార్థులవారు చలించిపోయేరట. మహారాజుకి కూడా తెలీకుండా, అడవులకి పయనం అయ్యేరట. చెన్నుడు చెప్తేనే కదమ్మా తెలిసింది?"



“కపిలా, ఈ చిన్న విషయాలకే యువరాజుగారు ఇన్ని భోగాలు వదిలి వెళతారంటావా? మరేదయినా కారణం అయి ఉంటుందా? అంది నందిని.

ఏవయినా రోజూ ఉన్నవే. సామాన్య మానవులకి రోజూ చూసే చిన్న విషయాలనిపించే వాటిలోనే, జిజ్ఞాస పరులకి ఏదో కొత్త కనిపిస్తుంది.

ఆ రహస్యం తెలుసుకునే కోరిక ఆపుకోలేక తమ జీవితం అంకితం చేస్తారు. ఆ జ్ఞానమే సమాజాన్ని నడిపించే కరదీపిక అవుతుంది. ఫలం చేతికి రావాలంటే చెట్టు ఎన్ని దెబ్బలు తినాలి? పూజలు అందుకొనే విగ్రహంగా మారాలంటే శిల ఎన్ని ఉలి దెబ్బలు తినాలి?

ఇవేవీ నందినికి తెలీదు. ఆమె ఆలోచించదు కూడా.

“సిద్ధార్థుడు జన్మించిన ఐదవ దినము నాడు, అతని భవిష్యత్తు చెప్పమని, జ్యోతిష్కులని శుద్ధోధనులవారు ఆహ్వానించేరట. వారిలో కౌండిన్యుడనే పండితుడు.. సిద్ధార్థుడు భవిష్యత్తులో బుద్ధుడవుతాడని జోస్యం చెప్పేరట. అసలు సిద్ధార్థుడంటేనే అనుకున్నది సాధించేవారనిట” కపిల చెప్పింది.

నందిని మాత్రం..మహాప్రజాపతి మూగగా విలపిస్తోందేమో, యశోధర రాహులుడిని చూస్తు ఎంత దుఃఖిస్తుందో అని తలచుకొని విలపించింది.

ఒక హంస బాధపడితే చూడలేనివాడు, దాని గాయాన్ని కడిగి లేపనం పూసి, దేవదత్తుడు మోపిన అభియోగానికి దోషిలా మహారాజు దగ్గర నిలబడ్డ గౌతముడు, కట్టుకున్న భార్యని వదిలేయడమా?

# ణం గచ్ఛామి

**మంగు కృష్ణకుమారి**

“పోనీ ఆ కంతక అశ్వం విశ్వాసపాత్రురాలే అనుకుందాం...కానీ ‘ఛన్న’ చేసినది ఏం బాగుందే? యువరాజు ఇలా అంటే మాత్రం... శుద్ధోధన మహారాజు చెవిన వేయవద్దా?” అంది బాధ, కోపం కలగలిపి.

“అయ్యో...ఆ ఛన్నడు మొదట యువరాజుకే ‘కంతక’ అంత విశ్వాస పాత్రుడమ్మా...మహారాజు దండిస్తారన్న భయమే లేకుండా కోటలో తిరుగుతున్నాడుట” కపిల చెప్పింది.

“యశోధరాదేవికి మగపిల్లవాడని విన్నాం”

“అవునమ్మా. రాహులవారి ఆటపాటలు కూడా సిద్ధార్థుల వారి నిర్ణయాన్ని మార్చలేదనే అనుకుంటున్నారట”

“అయ్యో. యశోధర ఏం పాపం చేసిందే... ఇంత ఘోరమేమిటే?

“అమ్మా అదేకాదు.. ప్రజలంతా ఒక విషయం తలచుకుంటున్నారు.

మహారాణీ మాయాదేవి, ఆరు దంతాల ఏనుగు తన గర్భంలోకి కుడివైపునించీ, ప్రవేశించినట్లుగా ఒక స్వప్నంలో దర్శించిందిట. తరువాతే మన సిద్ధార్థులవారు జన్మించేరట”

“అవునట”

నందిని గురుతు కొచ్చినప్పుడల్లా బాధపడుతుంది. అక్క యశోధర అంతపాటి తన భర్తని పట్టి ఉంచలేకపోయిందా?

భార్య అందానికి, మోహానికీ, పురుషులు ‘దాసోహం’ అంటారని కదా లోకం అంటుంది? అందునా సిద్ధార్థుడు కూడా మంచి వయసులో ఉన్న సుందరాంగుడు కూడా. ఇరవైతొమ్మిది ఏండ్ల వయసు.ఎంత నిండు యవ్వనం? మరి యశోధర ఎక్కడ ఓడిపోయింది? గర్భవతిగా ఉన్నపుడు భర్తని ఆకట్టుకోలేకపోయిందా? వంశాంకురాన్ని కానుకగా ఇచ్చిందిగా! అయినా, భార్యని ఈ పరిస్థితిలో భర్త ఎంత అపురూపంగా చూడాలి? హతవిధీ..”

“ఈ సూర్యవంశం మహారాజులకి భార్యలని వదిలేయడం ఒక అలవాటా?” యశోధర కళ్లలో కదులుతూ ఉంటే కోపంగా అంది.

కపిల చెప్పే కబుర్లని మించినవి వినాలని నందినికి ఉబలాటం.

నందుడు పన్నీట జలకాలాడి, పుప్పొడి కలిపిన మంచి గంధంపొడితో తన దుస్తులు సువాసన చేసుకొని, నందినీదేవి మందిరంలో ఆమె ఒడిలో మైమరచి ఉన్నపుడు... అతనిని ఓరగా చూస్తూ, సిద్ధార్థుల వారి విషయ ప్రస్తావన చేసింది.

“మరే.. మహాభినిష్క్రమణం. అందరూ చేయగలిగేది కాదు” క్లుప్తంగా తేల్చేడు నందుడు. విస్తుపోయింది నందిని.

తనేమడిగినా తనని కవ్విస్తూ, నవ్విస్తూ వివరంగా చెప్పేవాడు. మధ్య మధ్యలో తన అందాన్ని తదేకంగా చూస్తూ, చెంపలమెఱుపునో, కళ్ల సొగసునో, నడుము వంపునో, ఒంటిరంగునో పొగుడుతూ, తాకుతూ, మురుస్తూ తన్మయుడవుతూఎన్నో కబుర్లు చెప్పే ప్రియుడు నందుడు. మరి ఈ రోజు ఇలా... ?

బహుశా సోదరుడి నిష్క్రమణ, తండ్రి శుద్ధోధనుడి బాధ నందులవారిని సైతం మనసు కలవర పడేలా చేసిందేమో...

నందిని సాధ్యమైనంతగా నందుడిని భోగాల్లో ముంచెత్తడానికే నిశ్చయిం చుకుంది.

“ఏమే కపిలా.....నందులవారి ఆగమన వార్త ఏమన్నా తెలిసిందా?” మెత్తటి తల్పం మీదనించి లేస్తూ మెత్తగా అడిగింది నందిని.

“ఇంకా తెలీదమ్మా, అమ్మా, మరే...”

కపిల గొంతులో ఏదో చెప్పాలన్న ఉత్సుకత.

“ఏమిటే... చెప్పరాదూ?”

“ఇంకేముందమ్మా... సిద్ధార్థుల వారి సంగతులే.. సిద్ధార్థుల వారు పరివ్రాజక జీవితమే గడుపుతారట”

చెవులు మూసుకుంది నందిని.

“ఎంత బాధాకరమే మహారాజుకీ, యశోధరక్కకీ?” అంది.

మగధలో సిద్ధార్థుడు పరివ్రాజ జీవితం, భిక్షాటన మొదలెట్టేడని విని భయపడింది. సాక్షాత్తు బింబిసారుల వారే తట్టుకోలేక పోయేరట. తన సింహాసనం సిద్ధార్థుల వారికి బహుకరిస్తానన్నారట.

నందినికే నవ్వాగలేదు. కావాలంటే, శుద్ధోధనులవారు సిద్ధార్థునికి సింహాసనం ఇవ్వరనా? అయినా ఈ గౌతముడి అన్వేషణ దేనికి? నందినికి బోధపడటం లేదు. ఇంత పెద్ద సామ్రాజ్యం, అందమయిన భార్య, వంశం నిలిపే కుమారుడిని వదిలి ఇతను దేనిని వెతుకుతున్నాడు? ఏం సాధించాలని?

యశోధర బయటి ప్రపంచం మొహం చూడడం మానేసిందిట. తండ్రి మొహమే తెలీని రాహులుడి, నడకలు, పరుగులే రాజమందిరానికి కళ తెస్తున్నాయిట. మహాప్రజాపతికి మళ్లా బాధ్యత మొదటికి వచ్చింది.

ఆనాడు అక్క మరణంతో రోజుల పిల్లాడు సిద్ధార్థుడిని పెంచింది. ఇప్పుడు... తండ్రి మహాభినిష్క్రమణం.. తల్లి ఉదాసీనతతో మళ్లా రాహులుడి పెంపకం మహా ప్రజాపతిదే అయింది. ఆమె మనసుకి ఆనాటి బలం లేదు.

నందినికి ఇవన్నీ, మనశ్శాంతి తగ్గే విషయాలే అన్న భావన.

బింబిసారులవారికి సిద్ధార్థుడు మాటిచ్చేడట. తనకి జ్ఞాన సముపార్జన అవగానే మగధకే వస్తానని.

నందిని ఆశ్చర్యంతో నోరు తెరిచింది.

ఇంకా జ్ఞాన సముపార్జనా? అయినా ఇల్లూ సంసారం రాజరికపు భోగాలు వద్దని, పరివ్రాజక జీవితం ఎంచుకున్న ఈ శాక్యమునికి ఇంకా జ్ఞానం రాలేదట.

నందిని తనలో తను నవ్వుకుంది.

అలరకలమ అనే సన్యాసి, తన బోధనలతో సిద్ధార్థుని ప్రావీణ్యుడిని చేసి, తన వారసుడిగా ఉండమని కోరాడనీ, కాని అ బోధనలవల్ల సిద్ధార్థుని జ్ఞానతృష్ణ తీరకపోవడంతో అ కోరికను నిరాకరించాడనీ విని నందిని నిర్ఘాంతపోయింది.

కపిల వచ్చి చెప్పిన ప్రకారం...సిద్ధార్థుడు ఉదకరామపుత్త అనే యోగి శిష్యరికంలో యోగశాస్త్రాన్ని క్షుణ్ణంగా అభ్యసించాడు. కాని ఇది కూడా సిద్ధార్థుని జ్ఞానతృష్ణని తీర్చకపోవడంతో వారసత్వం పుచ్చుకోమన్న ఆ యోగి కోరికను కూడా నిరాకరించాడట.

నందిని మనసులో ఇదీ అని చెప్పలేని భయాలు లేస్తున్నాయి.

బయటకి ఏ మాట అనాలన్నా భయం.

రాజ్యంలో సిద్ధార్థుడి పట్ల పెరుగుతున్న జనాకర్షణ ఆమెకి తెలుస్తూనే ఉంది.

"అమ్మా... సిద్ధార్థులవారు, కౌండిన్యుడనే యోగి వద్ద శిష్యరికం చేసేరటమ్మా" కపిల హడావిడిగా చెప్పింది.

"ఇంకా వారికి గురువు అవసరం ఉందిటే?"

"అందరూ ఆహారం త్యజించారటమ్మా, సిద్ధార్థులవారు రోజుకి ఒక గింజగానీ, ఒక ఆకుగానీ ఆహారంగా తీసుకుంటారుట" ఆందోళనగా అంది కపిల.

**పొడుగైన చేతివేళ్లలోకి ఒక పక్షి ఈక తీసుకొని దానితో లత్తుక తీసి నందిని పాదాలమీద సున్నితంగా దిద్దుతున్నాడు నందుడు. అతని గిరజాల జుత్తుమీంచి సంపెంగ నూనె సువాసనలు వస్తున్నాయి. పచ్చటి మేని ఛాయ మెరిసిపోతోంది. వంగి లత్తుక దిద్దుతూ ఉంటే, ముక్కు కోటేరు పోసినట్టుంది. ఆ కళ్లలో ఆ తేజస్సు ఏమిటది? ఆ తేజస్సు వెనక ఉన్న భావం...? ఏదీ అంతుపట్టటం లేదు నందినికి. ఓరగా నందులవారి పక్కచూస్తూ, అసంకల్పితంగా అంది.**



"పోనీలేవే... గాలి భోంచేస్తారు కాబోలు" కసిగా అంది నందిని. ఆ కసి ఎందుకో నందినికి తెలీటం లేదు.

"అమ్మా... విన్నారా?" కపిల ఇలా అన్నదంటే.. ఏదో సిద్ధార్థులవారి కబురే.

"చెప్పవే..."

"మన సిద్ధార్థుల వారి శరీరం అంతా క్షీణించి పోయిందిట. పాపం నదిలో స్నానం ఆచరించేవేళ తెలివితప్పి పడితే, శిష్యులు మోసుకొచ్చేరట"

"ఆఁ... సంసారానికీ, శరీరానికీ కూడా కొన్ని ధర్మాలు ఉంటాయి కదే... సంసార ధర్మం వదిలిస్తే జరిగినట్టు శరీర ధర్మం వదిలిస్తే జరుగు తుందను కోడం ఎంత తెలివిలేని పని?" నందిని గొంతులో తెలీని ఆవేదన.

కపిల వచ్చింది

"అమ్మా... మనం ఇంక భయపడేది ఏమీ లేదు. సిద్ధార్థులవారు, అనాపనసతి ద్వారా ఒక మార్గాన్ని కనిపెట్టేరటమ్మా"

"అంటే ఏమిటే?"

"అదేనమ్మా ఊపిరి బిగపట్టీ, వదిలీ చేస్తారే అలా చేస్తున్నారట. సుజాత అనే పల్లెపడుచు, వారికి అన్నం, పాలు ఆహారంగా తెచ్చి ఇస్తున్నదిట. వారు స్వీకరిస్తున్నారట అమ్మా"

కపిల మాటలకి నందిని బుగ్గన వేలేసుకొని ఉండిపోయింది. "ఇదేమేటి? మా యశోధరక్క అందించే మధుర ఫలాలు, దివ్య రాజభోజనాలు పనికిరాక పోయేయి. ఈ సుజాత ఎవరే? ఈమె కూర్చిన ఆహారం ఎలా పనికొచ్చిందే?" దిగులుగా అంది.

"ఏమోనమ్మా... అందరూ సిద్ధార్థుల వారు చేసినది చాలా గొప్పపని అంటున్నారమ్మా" కపిల అంది.

ఆరేళ్ల తపస్సు ఫలించిన రోజు.

గౌతముడికే కాదు ప్రపంచానికే ఆనందం కలిగిన ఆ రోజు.. బుద్ధగయలో బోధి వృక్షంకింద సిద్ధార్థుల వారికి జ్ఞానోదయం అయింది. అప్పటినించీ వారు గౌతమ బుద్ధులయేరు.


కపిల ఉద్రేకంతో చెప్పిన వార్తకి నందిని ఎలాటి రోమాంచిత భావం పొందక

"అయితే ఏమిటే? నిన్నటికీ ఈ రోజుకీతేడా ఏమిటే?" అంది.

"ఎందుకు లేదమ్మా... బుద్ధులవారు బోధకులు అయ్యేరట. శిష్యులకి నాలుగు పరమసత్యాలు బోధిస్తున్నారట.

శిష్యులు మంత్రముగ్ధులై వింటారట"

"పోనీలెద్దూ... ఆడువారం, మనం విని ఏం చేయగలం?" నిర్వికారంగా అంది నందిని.



నందుడు రాడం మానటం లేదు. నందుడు ఉన్నంతకాలం, నందిని పడకగది వదలదు. అతన్ని రంజింపచేసే ఏ క్రీడా మరువదు. తన వలపు మత్తులోంచి నందుడు పైకి రాకుండా జాగ్రత్త పడుతూనే ఉంటుంది.

కపిల గౌతముడి సమాచారం ఇవ్వడం మాననూ లేదు. గంగాతీర పరీవాహక ప్రాంతాలు పర్యటించేడట. గౌతముడి మతంలో, ధర్మం, సంఘం ముఖ్యమైనవని అందరికీ బోధించి నమ్మించేడట.

ఎవరి పేరువింటే ప్రజలు గడగడ లాడతారో, ఆ గజదొంగ అంగులీమాలుడూ, నరమాంస భక్షకుడు అళవకుడూ... గౌతమబుద్ధుని బోధలకి మనసు మారి, బుద్ధుని కాళ్ల మీదపడి, బౌద్ధ భిక్షకులుగా మారేరట.

గౌతమబుద్ధుడు, తన శిష్యపరివారంతో మగధ వచ్చేడనీ, బింబిసారుడు ఉద్యానవనంలో ఒక ఆశ్రమం కట్టించి, అందరికీ ఇచ్చేడని, గౌతముడు తన శిష్యులతో ప్రస్తుతం అక్కడే ఉన్నాడని తెలిసి... కపిలవస్తు నగరం అంతా ఊగిపోయింది. యశోధర గుండెల్లో ఏం పొంగుతుందో ఎవరికీ తెలీదు.

నందిని మనోవేదన ఏమిటో ఆమెకీ తెలీటం లేదు.

రోజూ కపిలని అడిగి సమాచారం రాబడుతూనే ఉంది. ఇప్పుడు కపిలే కాదు, కపిలా, గౌతమీ అందరూ నందిని చుట్టూ చేరి ఉద్రేకంతో చెప్తున్నారు.

శుద్ధోధనులవారు, గౌతమబుద్ధుని కపిలవస్తు రమ్మని తొమ్మిది మంది భృత్యులని పంపితే, తొమ్మిదిమందీ, బుద్ధుని శిష్యులలో కలిసిపోయేరట.

కానీ గౌతమబుద్ధుని బాల్యమిత్రుడు కులుదాయి మాత్రం శుద్ధోధనుని ఆహ్వానం బుద్ధునికి తెలియజేసాడు. గౌతమబుద్ధుడూ, అతని పరివారం కపిలవస్తు కాలినడకన బయలుదేరేరట. రేపో, మాపో రావచ్చుట. రాజ్యంలో చాలామంది పెదవులమీద

*"బుద్ధం శరణం గచ్ఛామి*
*సంఘం శరణం గచ్ఛామి*
*ధర్మం శరణం గచ్ఛామి"*

అన్న మంత్రం నిలిచిపోయి ఉన్నది.

నందిని గుండె గంగా ప్రవాహం అవుతున్నది. దేహంలో ఉన్న శక్తినంతా కూడగట్టుకుంది. చెలికత్తెలందరినీ పిలిపించింది. గడియలో మందిరం అంతా, అలంకరించాలని ఆదేశించింది.

ఆ రాత్రి తప్పక తన మందిరానికి రావాలని నందుడికి వర్తమానం పంపింది. మనసులో వేయి ఆలోచనలు. ఎలా అయినా నందుని తనింట కొన్నాళ్లు ఉంచాలి.

నందుడు రాత్రికి వస్తున్నాడన్న శుభవార్త వచ్చింది. నందిని పాలసముద్రంలా ఎగసిపడింది. అలంకరించిన ఇల్లంతా స్వయంగా పరీక్షించింది.

మంచి నెయ్యి పోసి హెచ్చుకాంతినిచ్చే దీపాలు



**గౌతమబుద్ధుడు, తన శిష్యపరివారంతో మగధ వచ్చేడనీ, బింబిసారుడు ఉద్యానవనంలో ఒక ఆశ్రమం కట్టించి, అందరికీ ఇచ్చేడని, గౌతముడు తన శిష్యులతో ప్రస్తుతం అక్కడే ఉన్నాడని తెలిసి... కపిలవస్తు నగరం అంతా ఊగిపోయింది. యశోధర గుండెల్లో ఏం పొంగుతుందో ఎవరికీ తెలీదు.**

అంతటా అలంకరించింది.

మధురమయిన పదార్థాలు సిద్ధం చేయించింది. ఒకరిద్దరిని తప్పా మిగిలిన అందరినీ పంపించేసింది.

పన్నీట జలకాలాడి ఒళ్లంతా సర్వాంగ సుందరంగా అలంకరించుకుంది. ఒళ్లంతా కళ్లు చేసుకొని నందులవారి ఆగమనం కోసం చూస్తోంది.

గుర్రపు డెక్కల సవ్వడితో లేచింది. లోపలికి వస్తున్నది తన నందుడు..తన ప్రియుడు. తన దేవుడు.. ఆరడుగల అందగాడు. కళ్ల నిండా తేజస్సు. తనకి అంతుపట్టని లోతయిన భావ వీచికలు ఏవో ఉన్నాయి అతని నయనాల్లో.

నందిని చూపులే ఆహ్వానం పలికేయి

పడకగది నిండా పూలపరిమళం. పూలపుప్పొడి మత్తు సువాసన. నందుడు మంచంమీద కూచొని చేతులు చాపేడు. అమాంతం అతని చేతుల్లో వాలిపోయింది నందిని. "దేవీ ఏమైంది? ఎందుకంత దిగులుగా ఉన్నావు?" అన్నాడు నందుడు. తన అభద్రతా భావాలు పైకిచెప్పే ఉద్దేశం లేదు నందినికి.

"మీ గురించి ఆలోచించి, ఆలోచించి అలిసి పోయేను స్వామీ... నన్ను వీడొద్దు" అంటూ కారే కన్నీరు తుడుచుకుంటూ అతన్ని బిగియారా కౌగిలించుకుంది.

నందుడి చేతులు పట్టుతప్పుతున్నాయి.

ఆపాదమస్తకం పరిశీలనగా చూసేడు.

చందమామలాటి మోము, సోగకళ్లు. బుగ్గమీద సొట్టా. కదు ఇంపయిన చేతులూ, పారిజాత పూలలాటి పాదాలూ... తాకుతూ కిందకి వంగి ఆగేడు నందుడు. "అయ్యో... దేవీ, ఏమిది? లేతమొగ్గలాటి పాదాలకి లత్తుక ఏది? ముక్కున ముక్కెరా, పాదానికి లత్తుకా లేకపోతే సొగసు తగ్గిపోదూ?" అన్నాడు చిలిపిగా.

లేచి, ఎర్రటి లత్తుక భద్రపరిచిన భరిణ తెచ్చింది. నందుడు లాక్కున్నాడు. "దేవీ... నువ్వు ఇలా కూచో..." అని నందినిని శయ్యపై కూచుండబెట్టి తను కింద కూచున్నాడు.

నందిని గాభరాగా "అయ్యో స్వామీ తమరు ఇలా..." అనబోతూ ఉంటే

"శృంగారంలో, పరివ్రాజక జీవితంలో కొన్ని తప్పులు ఉండవు దేవీ! ఉండు" అని ఆమె లేత పాదాలు తనచేతిలోకి తీసుకున్నాడు. సంతోషంతో పులకరించాల్సిన మేను అతని మాటలకి ఉలిక్కిపడింది.

పొడుగైన చేతివేళ్లలోకి ఒక పక్షి ఈక తీసుకొని దానితో లత్తుక తీసి నందిని పాదాలమీద సున్నితంగా దిద్దుతున్నాడు నందుడు. అతని గిరజాల జుత్తుమీంచి సంపెంగ నూనె సువాసనలు వస్తున్నాయి. పచ్చటి మేని ఛాయ మెరిసిపోతోంది. వంగి లత్తుక దిద్దుతూ ఉంటే, ముక్కు కోటేరు పోసినట్టుంది. ఆ కళ్లలో ఆ తేజస్సు ఏమిటది? ఆ తేజస్సు వెనక ఉన్న భావం...? ఏదీ అంతుపట్టటం లేదు నందినికి. ఓరగా నందులవారి పక్కచూస్తూ, అసంకల్పితంగా అంది.

"ఇంత రమణీయమయిన, ఆనందభరితమయిన జీవితం వదులుకొని, సిద్ధార్థులవారు ఆ మహాభి నిష్క్రమణ ఎలా చేసేరో?"

రాత్రి నీడ నందడి మొహం మీద కొద్దిగా పడుతోంది. అతని కళ్లలో తేజస్సు పెరిగిందిగానీ, తగ్గలేదు. రెండో పాదానికి కూడా లత్తుక వేయడం పూర్తిచేసి, పక్షి ఈక పక్కన పెట్టేడు. లేచి నిలుచొని

"దేవీ... ఏమన్నావు? ఈ జీవితం వదిలి సిద్ధార్థుడు ఎలా అడవికి వెళ్లాడనా?

ఇదిగో, ఇలా" అంటూ లేచి చకచకా నడుస్తూ ఆ చీకటిలో కలిసిపోయేడు.


నిశ్చేష్టురాలయి చూస్తోంది నందిని.

కపిల వచ్చి ఏదో చెప్తోంది. ఏవీ చెవిలోకి వెళ్లలేదు. ఒకటే మంత్రం తన భవిష్యత్తుని నిర్ణయించే, తనకి దిశామార్గం చూపించే మంత్రం


*"బుద్ధం శరణం గచ్ఛామి*
*సంఘం శరణం గచ్ఛామి*
*ధర్మం శరణం గచ్ఛామి"*

ఓం శాంతి శాంతి శాంతి.

వచ్చేవారం కథ..
**మానవత్వాన్ని బ్రతికించుకుందాం -**
టి.విజయలక్ష్మీ దత్



# 'జాగృతి' వినాయక చవితి ప్రత్యేక సంచిక వితరణ





**భాగ్యనగర్:** నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ సౌజన్య సహా పత్రికా విలేకరులు, సామాన్య పౌరులకు గణేశ పూజా కిట్‌తో పాటు 'జాగృతి' వినాయక చవితి ప్రత్యేక సంచికను సెప్టెంబర్ 7న అందజేశారు. 50 వినాయక మండపాలు సహా చాలాచోట్ల గణేశ్ పూజా కిట్లను, జాగృతి వినాయకచవితి ప్రత్యేక సంచికను సామాజికవేత్త డా. ఎమ్.ఆర్.ఎస్. రాజు ఆధ్వర్యంలో పంపిణి చేశారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకొరకై మట్టి గణపతి ప్రతిమను పూజించ డాన్ని ప్రోత్సహించే విధంగా 'జాగృతి' పత్రికలో ప్రత్యేక వ్యాసాలను ప్రచురించడం పాఠకులను ఆనందింప జేసింది.

# మాధవ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**కరీంనగర్ :** మాధవ సేవా సమితి నిర్వహిస్తున్న అనేక సేవాకార్యక్రమాలలో భాగంగా గౌతమి నగర్‌లో సేవాబస్తీలో సెప్టెంబర్ 8, 2024న ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సంగీత హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి. సంగీతారెడ్డి,నాగేంద్ర, పెథాలజీ ల్యాబ్ డా.రవి వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరమునకు 42 మంది పిల్లలు, పెద్దలు వైద్యపరీక్ష చేయించుకున్నారు. పిల్లల ఆరోగ్యం, ఆహార నియమాల గురించి తల్లిదండ్రులకు వైద్యులు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, సమితి కార్యదర్శి గుర్రాల మహేశ్వర్‌రెడ్డి, సమితి సభ్యులు కామారపు ప్రసాద్ ఆర్ ఎస్ ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ హాజరయ్యారు.

# ఖమ్మం వరదబాధితుల సేవలో



**ఖమ్మం:** వర్షాల కారణంగా మున్నేరులో తీవ్రమైన వరద రావడంతో ఖమ్మం నగరం లోని చాలా ప్రాంతాలు నీట మునిగాయి. నీట మునిగిన ప్రాంతాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకి మాధవ సేవాసమితి, సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ముంపు ప్రాంతం మంచికంటినగర్‌లో 200 కుటుంబాలకు ఆహారం, మంచినీరు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సమరసత జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి శ్రీనివాసరావు, సమరసత వేదిక జిల్లా మహిళ ప్రముఖ్ శ్రీదేవి, జిల్లా సభ్యులు రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

పారిస్ వేదికగా జరిగిన 2024- పారా ఒలింపిక్స్‌లో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత ఆరు దశాబ్దాల కాలంలో ఎన్నడూ సాధించనన్ని పతకాలను భారత అథ్లెట్లు సాధించారు. క్రీడల్లో రాణించడానికి అంగవైకల్యం ఏ మాత్రం అవరోధం కాదని చాటి చెప్పడం ద్వారా దేశానికే గర్వకారణంగా నిలిచారు.



# పారా ఒలింపిక్స్‌లో భారత్ భళా!



ఫ్రాన్స్ రాజధాని పారిస్ వేదికగా జరిగిన రెండంచెల 2024-ఒలింపిక్స్ క్రీడలు పరిపూర్ణమయ్యాయి. తొలిదశ సాధారణ ఒలింపిక్స్‌లో కనీసం ఒక్క బంగారు పతకం సాధించలేక వెలవెల పోయిన భారత్..రెండో అంచెగా జరిగిన పారా ఒలింపిక్స్ (దివ్యాంగుల)లో ఏకంగా 7 స్వర్ణాలు సహా 29 పతకాలు సాధించడం ద్వారా సరికొత్త చరిత్రకు నాంది పలికింది.

**ఒలింపిక్స్ వెంటే పారా ఒలింపిక్స్...**

నాలుగేళ్లకు ఓసారి జరిగే సాధారణ ఒలింపిక్స్ ముగిసిన కొద్దిరోజుల వ్యవధిలోనే పారా ఒలింపిక్స్ నిర్వహించడం గత కొన్ని దశాబ్దాలుగా ఓ ఆనవాయితీగా వస్తోంది. దివ్యాంగులుగా జన్మించిన వారితో పాటు ప్రమాదాలలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారి కోసం ప్రత్యేకంగా అంతర్జాతీయ ఒలింపిక్స్ సమాఖ్య క్రీడల్ని నిర్వహిస్తోంది.

ఇటీవలి పారిస్ (వేసవి) ఒలింపిక్స్‌లో 204 దేశాలకు చెందిన 10, 500 మంది అథ్లెట్లు 36 రకాల క్రీడాంశాలలో పతకాల కోసం పోటీపడితే.. పారా ఒలింపిక్స్‌లో మాత్రం చెందిన 4,400 మంది క్రీడాకారులు 22 రకాల క్రీడాంశాలలో 549 పతకాల కోసం తలపడ్డారు.

**18వ స్థానంలో భారత్....**

పారిస్ ఒలింపిక్స్ ప్రధాన క్రీడల పతకాల పట్టిక 71వ స్థానంలో మాత్రమే నిలువగలిగిన భారత్ పారా ఒలింపిక్స్‌లో సత్తా చాటుకోగలిగింది. 1960 పారా ఒలింపిక్స్‌లో తొలిసారిగా పాల్గొన్న నాటి నుంచి ప్రస్తుత 2024 పారా ఒలింపిక్స్‌లోనే భారత్ అత్యుత్తమంగా రాణించగలిగింది. 7 స్వర్ణ, 9 రజత, 13 కాంస్యాలతో మొత్తం 29 పతకాలు సాధించడం ద్వారా పతకాల పట్టిక 18వ స్థానంలో నిలిచింది.

మొత్తం 86 దేశాలు పతకాల పట్టికలో నిలువగలిగితే.. చైనా, గ్రేట్ బ్రిటన్ ,అమెరికా, నెదర్లాండ్స్, బ్రెజిల్ మొదటి ఐదుస్థానాలలో చోటు సంపాదించాయి. 94 స్వర్ణాలు సహా మొత్తం 220 పతకాలు సాధించి చైనా పారా ఒలింపిక్స్ సూపర్ పవర్‌గా సత్తా చాటుకోగలిగింది.

**టోక్యో రికార్డును అధిగమించిన భారత్..**

టోక్యో వేదికగా ముగిసిన 2020 పారా ఒలింపిక్స్‌లో అత్యుత్తమంగా సాధించిన 19 పతకాల రికార్డును ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ లో భారత్ 29 పతకాలతో అధిగమించగలిగింది.

కేవలం ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలలోనే భారత అథ్లెట్లు 17 పతకాలు సాధించడం ఓ అరుదైన రికార్డుగా మిగిలిపోతుంది. ఐదురకాల (విలువిద్య, బ్యాడ్మింటన్, షూటింగ్, అథ్లెటిక్స్, జూడో) క్రీడాంశాలలో భారత క్రీడాకారులు తమ ఆధిపత్యాన్ని చాటుకోగలిగారు.

**అవనీ, సుమిత్ అరుదైన రికార్డు...**

మహిళల పిస్టల్ షూటింగ్‌లో అవని లేఖరా, పురుషుల జావలిన్ త్రోలో సుమిత్ యాంటిల్ వరుసగా రెండో ఒలింపిక్స్‌లో బంగారు పతకాలు సాధించడం ద్వారా తమకు తామే సాటిగా నిలిచారు. టోక్యో ఒలింపిక్స్‌లో తొలిసారిగా సాధించిన తమ స్వర్ణ పతకాలను పారిస్ ఒలింపిక్స్‌లో సైతం నిలుపుకోగలిగారు. పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో నితీశ్ కుమార్ బంగారు పతకం సాధించాడు.

పురుషుల విలువిద్య రికర్వ్ విభాగంలో హర్విందర్ సింగ్, పురుషుల క్లబ్ త్రోలో ధరమ్ వీర్, హైజంప్ పురుషుల విభాగంలో ప్రవీణ్ కుమార్, జావలిన్ త్రో పురుషుల (ఎఫ్- 41) విభాగంలో నవదీప్ సింగ్ స్వర్ణవిజేతలుగా నిలిచారు.

**ఇదీ మోడీ ప్రభుత్వం ఘనత....**

ఒలింపిక్స్‌లాంటి అంతర్జాతీయ క్రీడావేదికలపై భారత క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించడానికి కేంద్రప్రభుత్వం పలు విధాలుగా చేయూతనిస్తూ వస్తోంది. క్రీడాకారులకు అత్యాధునిక శిక్షణ, ఆర్థికవనరులు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రధాని నరేంద్రమోదీ వారితో మమేకమవుతున్న తీరు కారణంగానే అంచనాలకు మించి ఫలితాలు వస్తున్నాయి. దానికి పారా ఒలింపిక్స్ ఏ మాత్రం మినహాయింపుకాదు.

పారిస్ పారా ఒలింపిక్స్‌లో పాల్గొనే 80 మందికి పైగా పారా అథ్లెట్ల కోసం భారత ప్రభుత్వం వివిధ రూపాలలో 74 కోట్ల రూపాయల వరకూ ఖర్చు చేసింది. 12 రకాల క్రీడాంశాలలో భారత అథ్లెట్లకు ప్రపంచ ప్రమాణాలతో కూడిన శిక్షణ సదుపాయాలు కల్పిస్తే ఐదురకాల క్రీడాంశాలలో భారత క్రీడాకారులు పతకాల మోత మోగించగలిగారు. జూడో పురుషుల 60 కిలోల విభాగంలో కపిల్ పార్మార్ కాంస్య పతకం సాధించడం ద్వారా చరిత్ర సృష్టించాడు.

బ్లయిండ్ జూడో, సైక్లింగ్, రోయింగ్ క్రీడల పురుషుల, మహిళల విభాగాలలో భారత అథ్లెట్లు ప్రస్తుత పారా ఒలింపిక్స్ ద్వారా అరంగేట్రం చేయగలిగారు. ప్రధాన అథ్లెట్లతో పాటు పారా అథ్లెట్లను సైతం ప్రోత్సహించడం ద్వారా భారత క్రీడామంత్రిత్వశాఖ అత్యుత్తమ ఫలితాలను సాధించగలుగుతోంది.

**పారా పతక విజేతలకూ భారీనజరానా!**

పారా ఒలింపిక్స్ పతక విజేతలకూ కేంద్ర క్రీడామంత్రిత్వశాఖ భారీ ప్రోత్సాహక నగదు బహుమతులు ప్రకటించింది. స్వర్ణపతకాలు సాధించిన ఏడుగురికి రూ.75 లక్షల చొప్పున, 9 రజత పతక విజేతకలు రూ. 50 లక్షల వంతున, 13 మంది కాంస్యపతక విజేతలకు రూ. 30 లక్షల బహుమతులుగా అందిస్తారు. భారత పారాఒలింపిక్స్ చరిత్రలో ఇంత పెద్దమొత్తంలో నజరానాలు ప్రకటించడం ఇదే మొదటిసారి. దివ్యాంగులుగా మారినా క్రీడల్లో అసాధారణ ప్రతిభ చూపేవారిపట్ల భారత ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, అందిస్తున్న ప్రోత్సాహం అపూర్వం, అనిర్వచనీయం. ★



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969



బాధిత మహిళ

# గిరిజన మహిళపై

గిరిజన మహిళలపై ముస్లింమూకల దాడులు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. అభం శుభం తెలియని అమాయక గిరిజనులను లక్ష్యంగా చేసుకొని లైంగిక వేధింపులకు దిగడం... లొంగకపోతే బలవంతంగా దారికి తెచ్చుకోవడం.. లేదంటే బండరాళ్లతో మోది హత్యలు చేయడం పరిపాటిగా మారింది. ఎదురు తిరిగితే మూకుమ్మడిగా ముస్లింలు అంతా గిరిజన యువకులపై.. వారి ఇళ్లపై దాడి చేసి తగలబెట్టడం సహజమైపోయింది. చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులే నిందితులకు కాపుకాస్తున్నారు. రక్షణ కల్పించాల్సిన వారే వివక్ష చూపుతుంటే హిందువులకు భరోసా కరవైంది. బాధితులపైనే కేసులు నమోదు చేయడం, నిందితులను రక్షించే పనిలో పోలీసులు నిమగ్నం కావడం చట్ట వ్యతిరేకం అన్నది నిర్వివాదం.

ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో ఇటీవల చోటు చేసుకున్న ఘటన గిరిజనులను ఆగ్రహంలో ముంచెత్తింది. తమ పిల్లలను హాస్టల్లో వదిలి వెళ్లేందుకు ఆసిఫాబాద్ వెళ్లి జైనూరుకు తిరిగి వస్తుండగా.. మార్గమధ్యంలో ఆటో వ్యక్తి తనూ జైనూర్‌కి వెళ్తున్నాను వస్తే దించుతానంటూ మహిళను ఎక్కించుకున్నాడు. దానితో ఆ గిరిజన మహిళ ఆటో ఎక్కింది. కొంత దూరం వెళ్లగానే మరో ఇద్దరు ముస్లిం యువకులు తోడయ్యి, మూకుమ్మడిగా ఆ మహిళపై దాడి చేసి, లైంగిక అత్యాచారం చేసే ప్రయత్నం చేశారు. ప్రతిఘటించిన మహిళను తీవ్రంగా చితకబాదారు. ఆమె ముఖంపై బండరాయితో మోది చంపేసినంత పని చేశారు. స్పృహ కోల్పోయిన ఆ మహిళ చనిపోయింది అనుకొని, ఆమె ఒంటిపై ఉన్న నగలను తీసుకొని నిందితులు పారిపోయారు. కొనప్రాణంతో ఉన్న మహిళను మరురోజు ఉదయం పొలాలకు వెళ్తున్న రైతులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆగస్టు 31 రాత్రి మహిళపై దాడి జరగ్గా, సెప్టెంబర్ ఒకటో తేదీన విషయం వెలుగులోకి వచ్చింది. గుర్తుపట్టలేని రీతిలో ముఖం ఛిద్రం అవడాన్ని చూసి భర్త, పిల్లలు ఆవేదనకు గురయ్యారు. సంఘటన గురించి వివరించడంతో ఆగ్రహంతో ప్రశ్నించేందుకు వెళ్లిన బాధిత మహిళా బంధువులు, కుటుంబసభ్యులపై ముస్లింలు దాడికి దిగారు. దీంతో గిరిజన సమాజమంతా ఏకమైంది. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆందోళనకు దిగింది. ఆసిఫాబాద్, జైనూర్ పరిసర ప్రాంతాలలో గిరిజనులు ఆందోళన బాట పట్టారు.

ఈ ఘటనలో తమకు న్యాయం చేయాలని పోలీసులను కలిశారు. అయితే పోలీసులు నిందితులకు వంత పాడి, బాధితులపైనే కేసు నమోదు చేయడం ఒక విషాదం. ఘర్షణ మరింత ముదురుతుండటంతో జిల్లా ఎస్పీ స్థానిక డీఎస్పీ సైదులు అనే వ్యక్తిని అక్కడ ప్రత్యేక అధికారిగా నియమించారు. కాగా, అతడు ముస్లింలకు బాసటగా నిలవడంతో, ఆ అండ చూసుకొని ముస్లింలంతా బాధిత గిరిజన మహిళలపై, వారి బంధువులపై, బజరంగ్‌దళ్ కార్యకర్తలపై దాడి చేశారు. విచక్షణ రహితంగా ఇళ్లను తగలబెట్టారు. ఇంత జరుగుతున్నా పోలీసులు స్పందించలేదు. ఈ క్రమంలోనే బాధిత మహిళ వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత, మెరుగైన వైద్యం కోసం భాగ్యనగర్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేర్చి, చికిత్స చేస్తున్నారు. ముక్కుకు సర్జరీ నిర్వహించారు. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడి ఆమె కోలుకుంటోంది. గిరిజన మహిళ కనుక, శారీరకంగా దృఢంగా ఉండటంతో ఆమె బతికి బయటపడింది. అదే వేరే మహిళ అయి ఉంటే ఆమె అప్పుడే మరణించి ఉండేది. కాగా ఆమెపై లైంగిక వేధింపులు జరిగాయనే ఆరోపణల విషయంలో ప్రభుత్వం, వైద్యాధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

కాగా, విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ కార్యకర్తలు బాధితులకు బాసటగా నిలిచి, ఆసిఫాబాద్, జైనూరు ప్రాంతాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బాధితులకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్పందించవలసిన పోలీస్ యంత్రాంగం నిందితులను శిక్షించడం మాని, పట్టణంలో 144 సెక్షన్‌ను విధించింది. ఇంటర్నెట్ కట్ చేసింది. బయట వ్యక్తులను ఆ పరిసర ప్రాంతాల్లోకి రానివ్వకుండా ఆంక్షలు విధించింది.

**బాధితుల పక్షాన వీహెచ్‌పీ**

సభ్య సమాజం విస్తుపోయేలా చోటుచేసుకున్న జైనూరు సంఘటనను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. జైనూరులో గిరిజన మహిళను చంపేందుకు తీవ్రంగా ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన మహిళను వైద్యం అందించేందుకు కార్పొరేట్ హాస్పిటల్‌లో మెరుగైన చికిత్స చేయించాలని డిమాండ్ చేసింది. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచారప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో

గిరిజనులపై దాడులు జరుగుతుంటే రాష్ట్రప్రభుత్వం మైనారిటీ ఓట్ల కోసం పాకులాడటం సిగ్గుచేటని విమర్శించారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతంలో గిరిజనుల ఆస్తులను ముస్లింలు ఎలా కొంటున్నారని. చట్టం దానిని ఏ విధంగా ఆమోదిస్తుందని విశ్వహిందూపరిషత్ నేతలు ప్రశ్నించారు. గిరిజన సంప్రదాయాలను ధ్వంసం చేస్తూ గిరిజన మహిళలపై అత్యాచారాలు చేస్తున్న దుర్మార్గులకు కఠిన శిక్షలు విధించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చొరవతీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. నిందితులను సమర్థిస్తున్న స్థానిక డీఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ అడవుల్లో నిరంతరం హిందువులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నప్పటికీ పోలీసులు ఏమాత్రం స్పందించకపోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణం గిరిజన ప్రాంతం నుంచి ముస్లింలను ఖాళీ చేయించి, గిరిజన హక్కులను కాపాడాలన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జగదీశ్వర్, రాష్ట్ర ప్రచార సహ ప్రముఖ్ రేగు అనిల్ పాల్గొన్నారు.

**గాంధీ ఆసుపత్రి దగ్గర మహిళా మోర్చా, గిరిజన మోర్చా ధర్నా**

బాధిత మహిళను గాంధీ ఆసుపత్రిలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ బృందం పరామర్శించింది. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులను కోరింది. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి, ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నం చేసింది. ఇదే విషయమై భారతీయ జనతా మహిళామోర్చా, భారతీయ జనతా గిరిజన మోర్చా నాయకులు గాంధీ

# జిహాదీల దాడి..

ఆసుపత్రి దగ్గర భారీగా ధర్నా చేపట్టారు. మహిళలను పరామర్శించేందుకు వచ్చిన మంత్రి సీతక్కను అడ్డుకున్నారు. ఈ క్రమంలో తీవ్ర ఆందోళన నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వంకూడా పరిస్థితిని గమనించి జరిగిన పొరపాటుకు చింతిస్తున్నామని, బాధిత మహిళకు అండగా ఉంటామని మంత్రులతో సహ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శాసనసభ్యులు కూడా ప్రకటించడం విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ ఒత్తిడితోనే సాధ్యమైంది. ముఖ్యంగా బాధిత మహిళను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, నాయకులు రామచంద్రరావు తదితరులు పరామర్శించారు.

★




## అవి ఇవి

### నేపాల్‌లో ఘర్‌వాపసీ

తమ స్వధర్మమైన సనాతనంలోకి తిరిగి వచ్చేందుకు తపిస్తున్న 2000మంది హిందువులు ఘర్‌వాపసీ చేసేందుకు విశ్వహిందూ పరిషద్ తోడ్పడింది. నేపాల్‌లో మతాంతరీకరణల కారణంగా అన్యమతస్తుల జనసంఖ్య పెరిగిపోతున్నది. ఈ క్రమంలో తిరిగి సనాతన ధర్మానికి తిరిగి రావాలనుకున్న వారు నిర్భయంగా ఆ పని చేసేందుకు విహెచ్‌పి వంటి హైందవ సంస్థలు తోడ్పడుతున్నాయి. ఈ చొరవలో భాగంగానే హిందుత్వంలోకి తిరిగి వచ్చేందుకు వేలాదిమంది క్రైస్తవులకు ఆహ్వానం పలికారు. స్వధర్మాన్ని తిరిగి స్వీకరిస్తున్న వారికి వైదిక మంత్రోచ్చారణల నడుమ ఆహ్వానం పలికారు. ప్రజలు కూడా ఆనందోల్లాసాలతో ఈ వేడుకలో పాల్గొన్నారు.

★



### నకిలీ కరెన్సీని ముద్రిస్తున్న మదరసాపై దాడి

ఉత్తర్‌ప్రదేశ్‌లో మదరసాల లీలలు ఒకదాని తర్వాత ఒకటిగా బయట పడుతూనే ఉన్నాయి. తాజాగా, ప్రయాగరాజ్ ప్రాంతంలో పోలీసులు నకిలీ నోట్లను ముద్రించే యంత్రాలను కనుగొన్నారు. దీనితో పోలీసులతో యాంటీ –టెర్రరిస్టు స్క్వాడ్ (ఎటిఎస్), ఇంటెలిజెన్స్ బ్యూరో లోతైన దర్యాప్తును ప్రారంభించారు. నకిలీ నోట్లను ముద్రించే రాకెట్ గుట్టురట్టు చేసిన తర్వాత, వారే బోగస్ ఆధార్ కార్డులను కూడా తయారు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్నారు. ఈ మదరసాకు ప్రతి ఏడాదీ రూ. 48 కోట్ల రూపాయల విదేశీ నిధులు అందుతున్నాయిట! మదరసా అధిపతి మౌల్వీ తఫ్సీరుల్ వారిని బ్రెయిన్‌వాష్ చేసినట్టు తెలియడంతో ఈ సంస్థలో చదువు పూర్తి చేసుకున్న 630మంది విద్యార్థులపై కూడా దర్యాప్తు ఏజెన్సీలు నిఘా వేశాయి. ఆ మదరసాలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను కూడా వారు తీవ్రవాద సంస్థగా ముద్రవేసి విద్యార్థుల మనసులను కలుషితం చేస్తున్నారు. ఏడాదికి 105మంది విద్యార్థులు ఇక్కడి నుంచి తమ విద్యను పూర్తి చేసుకొని బయటపడుతున్నారు. వీరి మనస్సులోకి మౌల్వీ తఫ్సీరుల్ మతోన్మాద విషాన్ని నింపాడని ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్నారు. కాగా, ఏజెన్సీలు వారిని వెతుకుతూ ఆరు రాష్ట్రాలకు వెళ్లాయి. దీనితో పాటుగా మదరసాకు పాకిస్తాన్‌తో సంబంధాలున్నాయా అన్న విషయాన్ని కూడా దర్యాప్తు చేస్తున్నాయి. ఈ మదరసాకు తుర్కియే, సౌదీ అరేబియా నుంచి రెండు కోట్ల రూపాయల నిధులు ఇప్పటి వరకూ అందినట్టు ఆధారాలను ఏజెన్సీలు సంపాదించారు. ఈ మదరసాకు కొన్ని రాష్ట్రాలలో శాఖలు ఉన్న నేపథ్యంలో ఏజెన్సీలు తమ దర్యాప్తును తీవ్రతరం చేశాయి.

★



# బాల జాగృతి

## తెలుసుకుందాం

## శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం - పొనుగుపాడు



ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం, పొనుగుపాడు గ్రామంలో ఈ ఆలయం వెలిసింది. ఈ ఆలయానికి 'జంపనోరి గుడి' అనే మరో పేరు వాడుకలో ఉంది. ఇక్కడి సాలగ్రామం (శివలింగం) కాశీ నుండి తీసుకు వచ్చి ప్రతిష్ఠించినట్లు చెబుతారు. 1917 ఫిబ్రవరిలో ఆలయంలో విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆలయానికి అభిముఖంగా ఆదేరోజు ధ్వజస్తంభం కూడా ప్రతిష్ఠించారు. స్వామివారి విగ్రహంతో పాటు శ్రీ మాతా అన్నపూర్ణాదేవి విగ్రహం, విఘ్నేశ్వరుడు, నంది, ఆంజనేయస్వామి విగ్రహాలు కూడా ప్రతిష్ఠించారు.

## కథ | తాబేలు తిక్క కుదిరింది!



ఒక ఊరిలో చెరువు ఉండేది. అందులో రెండు తాబేళ్లు ఉండేవి.

వాటిలో ఒకటి చాలా మంచిది. ఇతరులకు సహాయం చేస్తూ.. అందరినీ మంచిగా పలకరిస్తూ ఉండేది.

రెండో తాబేలుకు చాలా గర్వం. ఎవరితోను మాట్లాడేది కాదు, ఎప్పుడూ మరొకరితో గొడవపడుతూ ఉండేది.

ఒకరోజు చెరువు కట్టమీదకు వెళ్లగా.. అక్కడ కనిపించిన మరో తాబేలుతో కొట్లాటకు దిగింది.

ఆ గొడవలో ఆ తాబేలు వెల్లికిల తిరగబడింది. ఎంత ప్రయత్నించినా సరిగా నిలబడలేకపోయింది.

తాబేలు కష్టాన్ని గమనించిన కాకి.. చెరువులో చేపలకు ఈ విషయాన్ని చెప్పింది.

## పద్యము

**నిండు నదులు పాఱు నిల్చి గంభీరమై**
**వెఱ్ఱివాగు పాఱు వేగబొర్లి**
**అల్పుడాడు రీతి నధికుండు నాడునా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** ఓ వేమనా! గొప్ప నదులు నిదానంగానూ, గంభీరంగానూ ప్రవహిస్తాయి. కానీ చిన్న వాగు, అతి వేగంగా గట్లుదాటి పొర్లి ప్రవహిస్తుంది. అట్లే యోగ్యుడు నిదానంగా, గంభీరంగా మాట్లాడతాడు. నీచుడు వాగుతూ ఉండు.

## శ్లోకము

**శ్లోకార్ధనే ప్రవక్ష్యామి యదుక్తం గ్రన్థ కోటిభిః**
**పరోపకారః పుణ్యాయ పాపాయ పర పీడనమ్**

**భావం :** కోట్ల కొద్దీ ఉండే గ్రంథాలలో చెప్పిన దానిని అర్ధశ్లోకంతో చెప్పవచ్చు. ఏమంటే ఒకరికి ఉపకారం చేస్తే పుణ్యం, అపకారం చేస్తే పాపం సంభవిస్తుంది.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| అంబరం | కాలు |
| ఇష్టం | ఆకాశం |
| ఎద | గోడ |
| కుడ్యం | కోరిక |
| చరణం | హృదయం |

జవాబులు : అంబరం–ఆకాశం, ఇష్టం–కోరిక, ఎద–హృదయం, కుడ్యం–గోడ, చరణం–కాలు


నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### రాఘవయ్య, మల్లికాంబ దంపతులు



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం, లక్ష్మీపురానికి చెందినవారు. గాంధీ ఆదర్శాలకు, సిద్ధాంతాలకు లోనై దంపతులిద్దరూ స్వాతంత్ర్య సమరంలో చేరారు. బ్రిటిష్ పాలనకు నిరసనగా రాష్ట్రంలో జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఫలితంగా ఆరు మాసాల కుమారుడిని కలిగి ఉన్న మల్లికాంబను తమిళనాడులోని వెల్లూరు కారాగారంలో, భర్త రాఘవయ్యను రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తమ ఉద్యమ పంథాను వీడలేదు.



కానీ.. తాబేలు విషయం తెలిసిన మిగతా చేపలు, జీవులు దానికి సహాయం చేయడానికి నిరాకరించాయి.

చాలా సేపటివరకు కష్టపడిన తాబేలు తన జీవితం ముగిసిందని చింతించింది.

రెండో తాబేలు ఎప్పటికీ చెరువులోకి రాకపోవడం గమనించిన మొదటి తాబేలు.. ఏమైందా అని కట్టమీదకు వెళ్లి చూసింది.

తిరగబడి ఉన్న రెండో తాబేలును నిలబెట్టింది. ఏమైందని ప్రశ్నించగా జరిగిన సంగతి చెప్పింది.

ఇంకెప్పుడూ ఎవరితోనూ గొడవపడనని, బుద్ధి వచ్చిందని క్షమాపణ చెప్పింది.

అప్పటి నుంచి అందరితోనూ స్నేహంగా ఉండసాగింది.

★

## జనరల్ నాలెడ్జ్

1. హైడ్రా (Hydra)ను విస్తరించండి?
2. ఏపీ సీఎం చంద్రబాబు ఏ నియోజక వర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు?
3. పశ్చిమ బెంగాల్ రాజధాని ఏది?

సమాధానాలు : 1. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ ; 2. కుప్పం; 3. కోల్‌కతా.

## మెదడుకు మేత

**ఆ కొండకు ఈ కొండకు ఇనుప సంకెళ్లు!**

జవాబు : చీమలబారు

## మంచిమాట

**కృతజ్ఞత అనేది ఒకరి పట్ల చూపవలసిందే కాని ఒకరి నుండి ఆశించవలసింది కాదు!**




# వారఫలాలు

16 - 22 సెప్టెంబర్ 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. చిన్ననాటి విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యార్థులకు పోటీపరీక్షల్లో అనుకూల ఫలితాలు. వ్యాపారులకు చిక్కులు తొలగి ముందడుగు వేస్తారు. ఉద్యోగులకు కోరుకున్న మార్పులు సంభవం. రచయితలు, రాజకీయవేత్తల శ్రమ ఫలిస్తుంది. 21,22 తేదీల్లో వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి సమస్యలు. ఆకస్మిక ప్రయాణాలు. సుబ్రహ్మణ్యస్తుతి మంచిది.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

అనుకున్న కార్యక్రమాలు కొంతవరకూ పుంజుకుంటాయి. నూతన వ్యక్తులు పరిచయం కాగలరు. ఆస్తి వ్యవహారాలలో ఒప్పందాలు చేసుకుంటారు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు అనుకూల పరిస్థితులు. క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలకు మరింత ఉత్సాహం. 16,17 తేదీల్లో కుటుంబంలో చికాకులు. శ్రమ పెరుగుతుంది. కనకదుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొన్ని వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. కుటుంబసభ్యులతో ఆనందదాయకంగా గడుపుతారు. శుభకార్యాల నిర్వహణపై ఒక అంచనాకు వస్తారు. నిరుద్యోగులకు శుభవార్తలు. వ్యాపారులకు తగినంత లాభాలు. ఉద్యోగులు క్లిష్టసమస్యలు తీరి ఉపశమనం పొందుతారు. వైద్యులు, సాంకేతిక నిపుణులకు సరైన గుర్తింపు లభి స్తుంది. 17,18 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ధన వ్యయం. మానసిక అశాంతి. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ప్రముఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. ఆస్తి విషయాలలో అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఆర్థిక పరిస్థితి మరింత ఆశాజనకం. వివాహయత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు వివాదాల నుండి విముక్తి. వ్యవసాయదారులు, క్రీడాకారులకు అన్ని విధాలా అనుకూల పరిస్థితులు. 18,19తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో కలహాలు. శివాష్టకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆస్తి వ్యవహారాలలో సమస్యలు తీరతాయి. గృహ నిర్మాణయత్నాలు అనుకూలిస్తాయి. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పొందుతారు. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపా రులకు సమయానికి పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు ఉత్సాహం పెరుగుతుంది. రచయితలు, కళాకారులకు అవకాశాలు అప్రయత్నంగా లభిస్తాయి. 20,21 తేదీల్లో కుటుంబ సమస్యలు. ఆరోగ్యభంగం. గణేశాష్టకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఉత్సాహంతో అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేస్తారు. స్థిరాస్తిపై వివాదాలు కొలిక్కి వస్తాయి. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారులకు లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రశంసలు లభిస్తాయి. వైద్యులు, పారిశ్రామికవేత్తలకు ఊహించని అవకాశాలు. 17,18 తేదీలలో ప్రయాణాలు, ధనవ్యయం. ఆరోగ్యభంగం. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థిక విషయాలలో పురోగతి ఉంటుంది. దీర్ఘకాలిక రుణబాధల నుంచి విముక్తి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. విద్యార్థులు కోరుకున్న కోర్సులు దక్కించుకుంటారు. ఉద్యోగులకు అనుకూల మార్పులు. క్రీడాకారులు, రాజకీయవేత్తలకు శుభవర్తమానాలు. 18,19 తేదీ లలో బంధువిరోధాలు. అనారోగ్యం. ఆదిత్య హృదయం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆస్తి వ్యవహారాలలో ఒప్పందాలు చేసుకుంటారు. గృహ నిర్మాణయత్నాలు కార్యరూపం దాలుస్తాయి. ఉత్సవాలకు హాజరవుతారు. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు సాంకేతిక నిపుణులు, కళాకారులకు ఆశయాలు నెరవేరతాయి. 19,20 తేదీల్లో వ్యయప్రయాసలు. కుటుంబంలో సమస్యలు. దూరప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ముఖ్యమైన కార్యక్రమాలలో ప్రతిబంధకాలు ఏర్పడతాయి. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆరోగ్యం మందగిస్తుంది. దూరపు బంధువులతో కీలక విషయాలపై చర్చలు. వ్యాపారులకు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులు పని ఒత్తిడులతో ఉక్కిరిబిక్కిరి కాగలరు. రచయితలు, రాజకీయవేత్తలకు ప్రయత్నాలు ముందుకు సాగవు. 17,18 తేదీల్లో శుభ వార్తలు. కనకధారాస్తోత్రం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతాయి. ఆప్తులు మరింత దగ్గరవుతారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారులు తెలివిగా లావాదేవీలు నిర్వ హిస్తారు. ఉద్యోగులకు చిక్కులు తొలగుతాయి. వ్యవసాయదారులు, పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. 21,22 తేదీల్లో కుటుంబంలో సమస్యలు. మిత్రులతో కలహాలు. . శ్రీరామరక్షా స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆర్థికంగా గతం కంటే మెరుగ్గా ఉంటుంది. సన్నిహితులు, పరపతి పెరుగు తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులకు అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. క్రీడాకారులు, వైద్యులకు ఆశయాలు నెరవేరతాయి. 16,17 తేదీల్లో బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

అందరిలోనూ గౌరవం పెరుగుతుంది. విచిత్రమైన సంఘటనలు ఎదురవుతాయి. ఆస్తి వ్యవహారాలలో చికాకులు తొలగుతాయి. బంధువుల నుంచి ఆహ్వానాలు. ఉద్యోగ ప్రయత్నాలు సానుకూలమవుతాయి. వ్యాపారులకు అనుకున్న లాభాలు దక్కుతాయి. రాజకీయవేత్తలు, క్రీడాకారులకు ఒత్తిడులు తగ్గుతాయి. 18,19 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆరోగ్యసమస్యలు, ప్రయాణాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

# పదరసం-481

## ఆధారాలు

**అడ్డం**

1) పగ తీర్చుకోవడం (4)
4) ఒక దేవతావృక్షం ఈ పూలచెట్టు (4)
6) పూచీకత్తు (2)
8) విధం, కుదిరిక సరిగాలేదు (4)
10) పరధ్యానం (3)
11) అదేఅర్థం కల మరోపదం (5)
12) ఆనందకరం (3)
14) కాస్తకే కక్కుర్తితో ఎగబడు (2)
15) కుండలుచేయువాడు (4)
19) పోకిరీ (4)
20) తీపిపూర్ణపు అట్టు (3)
21) వేడి (2)
24) సాధారణంగా శృంగార, భక్తిరసప్రధానమైన సంగీత ప్రక్రియ (3)
26) ఆసమయానికి (కొంతకాలం) మాత్రం ఉపయోగమైనది (4)
27) తిరగబడ్డ వెరవు, చాతుర్యం (3)

**నిలువు**


2) తీరుబడి (3)
3) నష్టబాధితులకు అందించే సాయం తలక్రిందులైంది (4)
5) గ్రామ్యం (4)
7) నిప్పు పుట్టించుటకు రాపాడించే రాయి (6)
8) ఆశ్చర్యం (3)
9) మొన్నీమధ్య కేరళలోని ఈప్రాంతం వరదలకు అతలాకుతలమైంది (4)
13) జ్ఞాతవాసంలో ధర్మరాజు పేరు (4)
16) పైకొచ్చిన కూర్మం (3)
17) అప్రయత్నంగా, అనుకోకుండా ఒకేసారి కొన్నిపనులు జరగడం (5)
18) తలక్రిందులైన పుస్తెలతాడు (4)
22) ఐదునదులు ప్రవహించే రాష్ట్రం (3)
23) బరువు (2)
25) సాధారణంగా పాలు, పెరుగుల పాత్రలు పెట్టుటకు వాడే త్రాటిచిక్కం పైకొచ్చింది (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | | 4 | | 5 | | |
| | | | 6 | | | | | | 7 |
| 8 | | | | | 9 | | 10 | | |
| | | | 11 | | | | | | |
| 12 | | 13 | | | | | | 14 | |
| | | 15 | | 16 | | | 17 | | |
| 18 | | | | | | 19 | | | |
| 20 | | | | 21 | 22 | | | | |
| | | | 23 | | 24 | | | | 25 |
| 26 | | | | | | | 27 | | |


## పదరసం - 480 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| చా[1] | క | చ[2] | క్యం | | పం[3] | డు[4] | ము | స[5] | లి |
| ద | | ర్వి | | అ[6] | | ను | | ద్దు | |
| స్తం | | త[7] | ర్జ | న | భ | ర్జ | న | | క[8] |
| | ట్టం[9] | చ | | కా | | అ | | | మ్మ |
| అం[10] | | ర్వ[11] | తం | ప | | | తి[12] | మ్మి | రి |
| గీ[13] | ర్వా | ణం | | ల్లి[14] | వ | గ[15] | నా | | |
| కా | | | బ[16] | | | ర్జ | | | క్రీ[17] |
| రం[18] | గ[19] | వ | ల్లి | | జ[20] | న | ప[21] | దా | లు |
| | ర | | దు[22] | బా | రా | | ద | | బో |
| అం[23] | గ | దు | డు | | సం | | ఆ[24] | ట్ల | మ్మ |


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు





వెల : ₹.90/-




వెల : ₹.390/-





వెల : ₹.220/-





వెల : ₹.360/-





వెల : ₹.200/-




వెల : ₹.360/-





వెల : ₹.300/-




వెల : ₹.200/-





వెల : ₹.90/-





వెల : ₹.100/-





వెల : ₹.250/-





వెల : ₹.799/-




వెల :₹.495/-




వెల : ₹.549/-




వెల : ₹.399/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

# బ్రాండన్‌లో స్వామి నారాయణుడు

తమ నగరంలో తొలి హిందూ ఆలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని కెనెడాలోని బ్రాండన్ నగరవాసులు, భారతీయ సంతతికి చెందిన వారు ఊరేగింపు నిర్వహించారు.  బిఎపిఎస్ శ్రీ స్వామి నారాయణ మందిరంలో ప్రతిష్టించనున్న విగ్రహాలను వారు నగరంలో ఊరేగించి తీసుకువెళ్లారు. భగవంతుడు నగరాన్ని ఆశీర్వదించాలన్న కోరికతో తాము విగ్రహాలను ఊరంతా ఊరేగించామని నిర్వాహకులు చెప్పారు. ఎంతో ఉత్సాహంగా సాగిన ఊరేగింపులో భారతీయులు తమ సంప్రదాయాన్ని ప్రతిఫలించే దుస్తులను ధరించి పాల్గొని, అందరి దృష్టినీ ఆకర్షించారు.







From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 45

*With best compliments from:*

Estd : 1994-95

# G.PULLA REDDY COLLEGE OF PHARMACY

**Affiliated to Osmania University, Hyderabad**
**Approved by PCI & Accredited by NAAC,**
**G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500 028.**
**Phone : +91 8297511177**
**Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in**

**EAMCET Code : GPRP**

**PGECET Code : GPRP1**



## COURSES OFFERED

**B.Pharm**

**M.Pharm**

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

**Pharm D**

Founder Chairman
**Late G. Pulla Reddy**

Chairman
**Sri P. Subba Reddy**

Managing Trustee
**Sri G. Raghava Reddy**